17065—

అభ్యుదయ భావాలమీద గౌరవంతో బాటు
వాటిని జీవితంలో అమలుజరపగల
సంస్కారం కూడా
యువలోకం పెంపొందించుకోవాలని
ప్రబోధించే
మహోత్తరచిత్రం

అన్నపూర్ణా వారి

క్టర్ చక్రవర్తి


నుసూదనరావు B.A. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

రరావు

స్టుడియోస్

ల




మీరా! ఈ ఏడుపు?! మన బుజ్జిగాడు లేచాడనుకుని గాబరాపడి వచ్చాను...
ఈ వేళ మా క్లబ్ వార్షికోత్సవ సభలో 'మిమిక్రీ' చేస్తున్నా. అందులో చంటిపిల్లాడిలా కూడ ఏడవాలి
సరే.. గట్టిగా ఏడవకండి బుజ్జిగాడు లేస్తాడు.
ఇదిగో బుజ్జిగాడు లేచాడు ఎత్తుకో
!!!
మీ ఏడుపుకే వీడు లేచి పోయాడు.
వీణ్ణెత్తుకూర్చోండి.
గురూ మీటింగ్ మొదలైంది... నువ్వింకా ఇంట్లోనే ఉన్నావే...
అరెరె మా పాపాయి అలా ఏడుస్తున్నాడేమిటి? కడుపులో అజీర్ణము అస్వస్థత వలన ఏడుస్తుంటే, వెంటనే ఇన్ఫెంటోన్ గ్రైప్ వాటర్ పట్టండి
ఇన్ఫెంటోన్
గ్రైప్‌వాటర్
ఆకలిని వృద్ధిచేసి కడుపులో ఆహారము ఉండలు కట్టుటను మాన్పును. విరేచనకారిగా పనిచేసి వాంతులు రాకుండా చేస్తుంది. జీర్ణశక్తిని వృద్ధిపరచి పిల్లలు బరువు ఎక్కుటకు ఎంతో సహాకరిస్తుంది. పళ్ళు వచ్చు రోజులలో కలిగే బాధలనుండి ఉపశమనం కల్గించును
సత్యమూర్తి

ఉత్తరాలు

అ మ ర జీ వి

18—6—64 తేది సచిత్ర వారపత్రికలో అమరజీవి నెహ్రూను గురించి శ్రీ జగ్గయ్యగారు వ్రాసిన గేయం బాగుగా ఉన్నది.

కాని "కన్నీటికి గండి పడి" అని రెండవ పాదములో వ్రాశారు. నీటికి గండి పడడ మేమిటి?

కె. రంగనాథం (రాపూరు)

*　　*　　*

మన హృదయాలలో స్థిరస్థాన మేర్పరచుకున్న మన ప్రియతమ నాయకుని గూర్చి జగ్గయ్య గారు వ్రాసిన 'అమ్మా ! భారతి' అనే కవిత నిజంగా మా హృదయాలను కలచివేసింది. అందు ముఖ్యంగా భౌతిక వసతి చాలలేదని "శాంతి ఘాటు" కేబస యార్చాడా ?' అని చదువుతుంటే దుఃఖంతో హృదయం బరువెక్కి ముందుకుసాగలేక కొంతసేపు అట్లే ఉండిపోయాను. రచయితకు మీ పత్రిక ద్వారా నా అభివందన లందచేయ గోర్తాను.

ఎన్. రవిశంకర్ (ఏలూరు)

*　　*　　*

అమ్మ భారతికి శ్రీ జగ్గయ్య వినతి !
అమృత ఝరియల స్వరలహరి !
తడి యారని మా కన్నీటి స్రవంతి !
కొడిగట్టిన తల్లి భారతి ఆశల హారతి !

అడూరి సూర్యనారాయణరాజు (హైదరాబాదు)

*　　*　　*

మందహాసంతో ఉన్న మన అమరజీవి పండిట్ జవహర్‌లాల్ ముఖచిత్రం మమ్ములను చాల ఆనంద పరచినది.

తుమ్మల రఘునాథ్, కాకరపర్తి వేంకటేశ్వర్లు,
(అప్పికట్ల)

సన్మానం గురించి

19—6—64 వార పత్రికలో భోపాల్ సోదరుడు వ్రాసిన లేఖను చూచి కొద్దిగా నవ్వుకొన్నాం. మేమేదో 'ఈర్ష్య' తో వ్రాసినట్టుగా అందులో ఆరోపించ బడింది. దానికి మేం సంజాయిషీ చెప్పుకునే ఉద్దేశ్యంతో ఇది వ్రాయడం లేదు గాని — మేం వ్రాసిన 'లేఖ'లోని ముఖ్యాంశాన్ని సహృదయంతో — కేవలం ఒక ఆంధ్ర ప్రేక్షకునిగా — ఆంధ్రపాఠకునిగా — అర్థం చేసికోమని మరొక్కసారి మనవి చేస్తున్నాం. మా ఈర్ష్య, అసూయ, అసహ్యం, అయిష్టతల మూలంగా ఆయా వ్యక్తులకు 'పోయేదీ' మాకు 'వచ్చేదీ' ఏమీ ఉండబోదు. కాకపోతే, ఉత్తరాది నటులకూ, దక్షిణాది నటులకూ గల వ్యత్యాసాన్ని నిశితంగా పరీక్షిస్తే — మా లేఖలోని అభిప్రాయాలతో ఏకీభవించే వారే ఎక్కువగా ఉన్నట్టు — మా పరిసరాలమేరకు — ప్రాక్టికల్‌గా మేం తెలుసుకో గలిగాం. ఓ నటుని సన్మానాన్ని చూసి జన్మ ధన్యత గావించుకోవడమనేది ఎంతటి హాస్యాస్పద మైన విషయమో వేరే చెప్పనవసరం లేదు. అభిమానం, ఆత్మ గౌరవమూ ఉన్న ఏ వ్యక్తీ ఇందుకు ఒప్పుకోడనే మా భావన. ఇకపోతే — తెలుగు నటుడు అమెరికా వెళ్లడం తెలుగు చిత్రసీమకు గర్వకారణమే కావచ్చు. అయితే — ఫిలిం నిర్మాణార్థం చీటికీ మాటికీ విదేశాలకు పరుగిడుతున్న రాజ్ కపూర్, దేవానంద్ వగైరాల్లాంటి ఉత్తరాది నటుల విషయం — ఉత్తరాది వాళ్లకు ఇంకెంత గర్వకారణమో ! ..... అయినా వాళ్లు ఆ విషయా నికంతగా ప్రాధాన్యమీయడం లేదు— మనలాగా ! కేవలం దక్షిణాది ప్రేక్షకులు మాత్రం వ్యర్థమైన హంగూ, హడావుడీ, ఆర్భాటం చేయడం; పత్రికా విమర్శకులు (మరెందుకో?......) నటులను తీసికొచ్చి రవీంద్రనాథ్ ఠాగూర్ వగైరాల్లాంటి మహనీయులతో పోల్చడం, ప్రపంచమంతా ఒప్పుకొని, సన్మానిస్తున్న 'వాలెంటినా తెరిష్కోవా'ని సన్మానించడంకన్న ఒక నటుణ్ణి ప్రభుత్వం — కమిటీల నేర్పర్చి — అంచెలంచెలుగా చందాలు పోగుచేసి — సన్మానించడం హర్షించదగ్గ విషయమని ప్రముఖ పత్రికలలో సూచనలు చేయడం — ఇవన్నీ హర్షించదగ్గ విషయాలేనని — నిర్మల హృదయంతో ఒప్పుకొనే ఆంధ్రుణ్ణి — లేదా — భారతీయుణ్ణి — మాకు పరిచయమున్న మేరకు — ఇప్పటివరకూ ఒక్కరినైనా చూడటం తటస్థించ లేదు—

ఇట్లు
గోపాలకృష్ణమూర్తి, ఏ. సూర్యప్రసాద్,
(రాజమండ్రి)

రామారావు వ్యాసం

" నటుడే పరిశ్రమ కాదు. పరిశ్రమలో నటుడొకడు మాత్రమే " అన్న రామారావుగారు ఇప్పుడు తాను మద్రాసు నుండి వస్తే అచ్చట పరిశ్రమ స్తంభించి పోతుందని — ఎంతోమంది నిర్మాతల పెట్టుబడులు మునిగిపోతాయని ఇంకా ఎంతో మంది జీవితాలు తనపై ఆధారపడి వున్నాయని ' చెప్పడం చాలా ఆశ్చర్యంగా వుంది.


వై. మురళీనాథ్ (అనంతపురం) ★

ఇం టిం టి ప ద్యా లు

ఆ రు ద్ర

కరణంగారి నామకరణం

రాజరికాలూ జమీందారీలు మొదలైనవాటి రద్దు
ప్రజాస్వామిక యుగంలో జరగడం కద్దు
అయినా అశేష గ్రామీణ ప్రజానీకం
అంతం కానీయదు లే కరణీకం
కరణంగారి అబ్బాయి కూడా కరణం
కావడానికి కొస్తుందో తరుణం
పొంగిపోయింది పురిటి వార్తవిని మా గ్రామం
పుట్టాడు కరణంగారికి పుత్రుడు తల్లీ బిడ్డా క్షేమం
అందరం ఆలోచిస్తున్నాం ఎన్నో విధాల
ఎందుకంటే ఎల్లుండే బారసాల
కుర్రాడికి పెడతారా తాతగారి పేరు
లేకుంటే పెడతారా మంత్రిగారి పేరు
చేశారు పూర్వం సత్యనారాయణ వ్రతం
ఆ పేరు పెట్టాలని కొంతమంది అభిమతం
పురుడొచ్చిన రోజున కనబడిందట ఒక నాగు
పొరుగింటి సలహావిని ఆ పేరు పెడితే మహాబాగు
కేంపు చేస్తున్నారప్పుడే ఆ ఊళ్ళో ఆర్డీవో
ఆ పేరు పెట్టకూడదా అంటాడు బీ.డీ.వో.
నామకరణ మహోత్సవంలో ఎన్ని పేర్లకైనా ఉంటుంది తావు
చివరకు పెట్టిన పేరు ఆర్. బీ. వి. వి. యస్. యస్. ఆర్. రావు
ఏ పేరు పెట్టినా అది కాలేదు చిరస్మరణం
ఏనాటికైనా ఆ కుర్రాడి పేరవుతుంది కరణం.


PANAMA
RAZOR BLADE
millions have
changed over to
PANAMA
BLADES
because they are GOOD
why not try out
for yourself !

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 3—7—'64
క్రోధినామ సం॥ జ్యేష్ఠ మాసం॥ బ॥ అష్టమి
సంపుటము : 56 సంచిక : 44
స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*


ఒక సంవత్సరం
చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడిప్రతి 30 న.పై.
సంవత్సర చందా 15.60 న.పై.
6 మాసాల చందా 7.80 న.పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



"పొట్టివాడినయితే యేమండీ! ఈరోజుల్లో పెద్దపనులకి పొట్టివారినే వేస్తున్నారటగా?"

మనలోమాట

ఈ వారంతో 'రామచరితమానస్' అయిపోతుంది. పాఠకుల అభిమానం చూరగొన్న ఈ గ్రంథ రచయిత ముంగర శంకరరాజుగారి లేఖ 42 వ పేజీలో చూడవచ్చు.

పైవారం 'కార్యసిద్ధి' కొత్త సీరియల్ ప్రారంభం అవుతుంది. వివరాలు 43 వ పేజీలో చూడవచ్చు.

* * *

34 వ పేజీలో వేసిన 'చిన్నారి చిలిపితునకలు' కథా రచయిత్రి శ్రీమతి కోమలాదేవిగారు ఇదివరకు మేము వేసిన బహుమతి నవల 'బంగారు పంజరం' ద్వారా పాఠకులకు పరిచితులే!

* * *

సకాలంలో న్యూఢిల్లీ లేఖ మాకు అందనందున ఆ శీర్షిక ఈ వారం వెయ్యలేకపోతున్నాము.

స్థలాభావంవల్ల యీ వారం 'రాజధాని కబుర్లు' కూడా పడలేదు.

* * *

విజయవాడలో జరిగిన అగ్ని ప్రమాదాల మీద వ్యాసం, చిత్రాలు, 7 వ పేజీనుంచీ చూడవచ్చు. ఈ వ్యాసకర్త సొంత వూరు విజయవాడే! 'చూసివచ్చిన ఒకరి కథనం' యిచ్చిన "ఒక మద్రాసు పౌరుడు" అక్కడ 'ఘోరా'లు జరుగుతూ వుండగా బెజవాడలోనే ఉన్నారు.

* * *

మద్రాసులో జూన్ 13, 14 తేదీలలో జరిగిన 'అడ్వర్ టయిజింగ్ సెమినార్' విశేషాలు 50, 51 పేజీలలో వేశాము. అందులోని వార్తా చిత్రాలు అడ్వర్‌టయిజ్‌మెంట్ క్లబ్ వారు యిచ్చారు.

* * *

ఈవారం సంచికలో 23 వ పేజీలోని విచిత్ర యదార్థగాథ పాఠకులను ఆకర్షించగలదనుకుంటున్నాము. త్వరలో మరొక యదార్థ విచిత్రగాథ "నరకానికి ప్రయాణం" అనే శీర్షికగలది వేద్దామనుకుంటున్నాము.

విషయానుక్రమణిక

ముఖచిత్రం: అక్కినేని నాగేశ్వరరావు.


పంజాబ్ లో...
అమ్మయ్యా! బరువుదిగింది!
బాబ్బాబూ నన్ను మొయ్యి
ఒకరి నొకరు అర్థం చేసికోటానికొ ప్రయత్నం:
అయూబ్
శాస్త్రి
నెహ్రూ కాలంలో...
మంత్రివర్గానికే ఆయనొక మహావ్యక్తిగా కనుపించేవారు
శాస్త్రి మంత్రివర్గం....
సాటివారిలో ఆయన ప్రథముడు
BOMMAN

విజయవాడ విషాదాగ్ని గాథ!



విజయవాడ బాప్టిస్టుపాలెంలో జూన్ 12వ తేది శుక్రవారం ఉదయం సంభవించిన
అకృత్య దహనాల ఫలితం..

విద్వేషాగ్నికి బలియైన మానవతా!
విద్రోహాగ్ని బలిగొన్న నాగరికతా!!

"నేటితో విజయవాడ సరా?"

పాత బెజవాడలో క్రిక్కిరిసిన వించిపేటలో జూన్ 14 వ తేదీన ప్రపంచంలోకెల్లా పెద్ద ప్రజాస్వామ్యాన్నిగా మన దేశాన్ని చేసే అమాయక బీద ప్రతినిధుల ఇల్లు విద్రోహాగ్నికి, ద్వేషాగ్నికి—అహంకారపూరిత అకృత్యాగ్నికి బలియై పోతూఉంటే వాలుగైదు నిలువుల ఎత్తు మంటలు, పిల్లల, స్త్రీల, పశువుల ఆర్తనాదాలతో ఎగిసి ఎగిసి—కొత్త నగరంలో గల గవర్నర్‌పేట వరకూ అగుపించినప్పుడు— గొంతుక పెగిలి ఒకరు వేసిన ఆర్తనాదమే పై మాటలు. కృష్ణలంకలో—"నిప్పులు కురిసిన ఎండలు పోయి వాన లొస్తాయా?" అని ఎదురుచూసే పేద ప్రజల ఇళ్లు వేల సంఖ్యలో కాలిపోయిన జూన్ పదోతేదీనాడే, ఈ ఘోర సంఘటన ప్రమాదం కాదనీ, గృహదహనమని— ఆధునిక యుగంలో వూహించలేనంత అనాగరక అకృత్యమనీ అధికార అనధికార సంజాషీయులు వచ్చాయి. కాని "పహరా సాగిస్తున్న ఉద్యోగులు" 'దిగ్భ్రమ' పొందడం కన్నా మరొకరకమైన అదుపు, రక్షణ రాలే దనడానికి అటు తర్వాత ఆ రోజుల్లో అంతకు రెట్టింపు ఘోర దహనాలు పట్టపగలు జరిగిపోడంకన్నా వేరే ఋజువు అక్కర్లేదేమో?

అటూ ఇటూ అంతా
నిప్పుల చెలగాటం!

సీతన్నపేటలో పేదల ఆశలు ఆసరాలూ విద్రోహాగ్నికి బలి అయిపోతున్నప్పుడు — బాప్టిస్టుపాలెం ప్రజలకి యీ ద్వేషాగ్ని తమ కొంపలు కాలుస్తుందనీ, ఇస్లాంపేట ఇంచిపేటల ఇరుకు వాడలలో ఉండే ఆబాలగోపాలానికి ఈ కార్చిచ్చు తమ 'నీడకు నీళ్లు పోస్తుందని' తెలుసునని అక్కడి వించి వచ్చినవాళ్లు — అక్కడక్కడ, వార్తాపత్రికల లోని వార్తలు అంటూనే ఉన్నా— వించిపేటలో ఈ కిరాతక చర్యకు బుగ్గి అయిపోయిన కొంపల గోడలు, గుండెలు బాదుకుని రోదించే ఆర్తనాదాలు తప్ప మరేమీ మిగల్చడానికి 'రక్షణ దళాలకు' అవకాశం లేకపోయిందిట! మాయాబజార్ విచిపేట ప్రాంతంలోని అగ్ని ప్రమాదం హెచ్చరికలతో, గుండెలు తీసే కిరాతకమైన తెగువతో నవీన మానవ ధర్మానికి గొడ్డలి పెట్టయిన కటిక హృదయంతో జరిగినా "సమీప ప్రాంతాలలో నీరు లేనందున అగ్నిమాపక దళాలు మంటల నార్పుటకు ప్రారంభించుటకు కొంత వ్యవధి పట్టింది!" (వార్త)

కారకా లందరికీ తెలుసు కాని కా!



విజయవాడ వించిపేట ప్రాంతంలో కొంపలు కాలిపోయిన కుటుంబాల దీనావస్థలు!

"రక్షించమ"ని ఎక్కడికి వెళ్తున్నారు ప్రజ?

ఆకాశంకేసి ఆశగా చూస్తూ దేవాలయంలో దేవుడి విగ్రహాలపై అభిషేకాలు అత్యవసరంగా చేస్తూ వరుణదేవుణ్ణి ప్రజలు ప్రార్థిస్తున్నారు. ఇళ్ళూ వాకిళ్ళూ కాలిపోకుండా కాపాడమని, ఈ ప్రముఖ పౌరులు ఇంట్లో దేవుడి పటానికి దండంపెట్టి ఆరుబయట రాత్రుళ్ళు ళ్ళకు నిద్రమాని కాపలా కాస్తున్నారు!

ఒక ప్రమాదం— మరో దహనం— ఇంకో ఘోరం— క్రిక్కిరిసి, జనసమ్మర్దంగా ఉండే నగరంలో పేటలన్నీ మరుభూమిలా దీనంగా, విషాదంగా, భయంగా, జాలిగొలుపుతూ నిరుత్సాహ నిలయంగా మారుతూనే ఉన్న వేళలో 'యిందుకు కారణం రెండు రాజకీయ పక్షాల కాదనీ, అవి, ఈ దారుణాలు "విద్రోహక చర్యలని" ముఖ్యమంత్రి మొదలు పుర ప్రముఖుని వరకూ పత్రికల సందుగా ప్రకటనలు చేయడం దూరంగా ఉన్న వాళ్ళందరికీ మనోవైకల్యాన్ని, మానవ ప్రగతిపట్ల నిరాశావాదాన్ని ప్రసాదించాయి.

"మానవతకే సిగ్గుచేటు" అన్నదొక విద్యార్థిని— "పేదల కిక రక్షణ ఎక్కడ"? అన్నా డొక అటెండర్, బెజవాడ ప్రజలలో ఆబాలగోపాలమూ అనుకునే ఈ విద్రోహక చర్యలను, ఎవరూ ఆప లేకపోవడం శోచనీయం!

ఆక్రోశాల తర్వాత పదహారో తారీఖున ప్రజల మొరాలకించిన వానదేవుడు కొంచెం కనికరించి కురిసి అరికట్టగలిగాడే తప్ప ఇతరత్రా ఆదుపు కాలేదని, అయిదారు రోజుల పత్రిక పతాక శీర్షికలను విషాదంగా, ఆందోళనకరంగా నింపిన వార్తలే చెబుతున్నాయి.

వాన కురిసిన తర్వాత కూడా ఇళ్ళు కాలిపోవడం విరివిగా అధికార అనధికార బందోబస్తుల పోలీసు ప్రకటనలు వెల్లడవుతూండగానే — "శ్రీరామనవమి ఉత్సవాలలో అలంకారప్రాయంగా చెబుతూ హెచ్చరిస్తూ సవాల్ చేస్తూ విద్రోహకులు కొంపలు బుగ్గి చేయడం"— ప్రజల కన్నీళ్ళకు, రక్షణ లోపాలనే గాక అకృత్యకారుల (వాళ్ళెవరైనా సరే) అమానుష నైజాన్ని కూడా, తెలుపుతున్నది.

నగరంలో నిప్పులు తాండవ మాడుతున్నాయి. సిటీ సెగలు పొగలు దేశమంతటా ప్రజలు "సిగ్గు పడేలా" ప్రజలు దిగులుపడేలా ప్రాకుతున్నాయి! ఇది ఇవాళ ఈ వర్తమాన భారతదేశంలో జరగడం —మానవ ప్రతిష్ఠకే తీరని కళంకం!


"చెప్పి చెప్పి కాలుస్తున్నారు"

అక్కడ్నుంచి వచ్చిన ఒక ప్రముఖ వర్తకు డొకాయన అన్నాడు. "ఫలానా దగ్గర ఇళ్ళు ఫలానా వేళకి తగలెడతాం" మంటూ ప్రకటించి కాలుస్తున్నారు. "హోటళ్ళా కాలిపోయిన శిథిలాల్లో సహాయ యిస్తూ దళాలు అగుపిస్తున్నా" అని మరొకాయన చెప్పారు. నగరంలో పలు పేటలలో, రాత్రిపూట యువక బృందాలు మేలుకొలుపులు హెచ్చరికలు చేస్తూ తిరగడమే గాక, లౌడ్ స్పీకరు ద్వారా పాటలు వేసి కూడా తస్మాత్ జాగ్రత్తలు పలుకుతున్నారని — ఒక మెడికల్ రిప్రెజెంటేటివ్ కథనం. "ఈ పనేదో ప్రభుత్వం చేయాలి" మరో వర్తకుని ఉద్దేశం.

ఒక రచయిత అక్కడ్నించి రాగానే 'నగర మంతా హృదయవిదారకంగా ఉన్నదని విద్రోహక చర్యలో స్త్రీలకు సైతం భాగస్వామ్యం ఉన్న'దని చెప్పారు. చెంబులలో పెట్రోలు పోసుకుని అలాగైనా బయటకు వెళ్తున్నట్లు వెళ్ళిన స్త్రీలు కొందరు యిళ్ళను తడుపుతున్నారని కూడా వార్త విన్నాము. "ఇది ఈ యుగంలో ఈ దేశంలో జరగడం ఆడవాళ్ళు కూడా ఇంతటి క్రూరులైపోవడం అన్యగ్రహ కాలుష్య ఫలితం" అంటున్నాడో జ్యోతిష్కుడు. [మై గాడ్]

"మా యిళ్ళు కాల్చేస్తారు అని తెలుసు. మా సామాను మేం బయటకి తీసుకున్నాం" అన్నాడు ఒక యిరవై ఏళ్ల యువకుడు. "పోలీసులకు చెప్పలేదా?" అంటే "అసలు ఇళ్ళు ఇదివరకు లాగ (అంటే 10, 11 తేదీలలో లాగ) కిరసనాయిలు, పెట్రోలు పోసి తగలెట్టడంలేదు. బెంగుళూరు టపాకాంటి సిసింద్రీలను విసరడం ద్వారా తగలెడుతున్నారు" అన్నాడా యువకుడు

కాలుతున్న కొంపలార్పలేకపోయారు! ఎంచేత?



విజయవాడ పలుపేటలలో తమ సమస్తం కోలుపోయి విలపిస్తున్న కొన్ని కుటుంబాల దృశ్యాలివి!

పైగా అగ్నిమాపక దళాలవారు ఇళ్ళు ఆర్పడానికే భయపడుతున్నారని మరో తిరుపతి యాత్రికురాలు చెబుతూ విచారించింది—అగ్నిమాపక దళాల రక్షణ కార్యక్రమానికి దుండగులు అడ్డుపడుతున్నారన్న వార్తలు మరీ శోచనీయమైనవి. "ఒకచోట అగ్నిమాపక దళానికి పెట్రోలు లేకపోయిందిట!" (నిజమా ?)

మనుషులను మనుష్యులు—కాల్చుకునే యుగమా ఇది ? విద్వేషాగ్ని రగిలిపోతున్న ఈ తరుణంలో ఇళ్ళు కాలిపోవడం—ప్రజలు, పార్కుల పాలవడమే కాక—ఇతరత్రా ఎన్నో విష పరిణామాలు కలుగుతున్నాయి అన్న మరో ప్రత్యక్ష కథనంలో అబద్ధం ఉందనుకోలేము కదా !

జూన్ 15 వ తేదీన శ్రీ నంబియార్ (ఐ. జీ) విలేఖర్లు వెళ్లకూడని రాజకీయ నాయకుల సమావేశ మొకటి జరిపారు. సమావేశం అయ్యాక జి. ఎస్. రాజు, ఖుద్దూస్‌గారలు చేసిన ప్రకటనలో "ఇట్టి దుష్ట చర్యలకు పాల్పడిన వారి చర్యలను ఖండిస్తున్నాము" అని పేర్కొన్నారు. విద్రోహాలి ఖండనను గుర్తించగల నైతిక ప్రవృత్తి గలవారా ? అని ప్రజల అనుమానం.

"అశోకుడి పేరు—గాంధీగారి పేరు, నెహ్రూజీ పేరు దుండగీండ్రకు చెప్పలేకపోయారా ?" అని

చూసివచ్చిన ఒకరి కథనం

కృష్ణలంకలో వేలకొద్దీ యిళ్ళు కాలిపోతున్నప్పుడు అక్కడే ఉండి చూశాను. పిల్లలతోటి ముసలివారితోటి హృదయవిదారకమైన కష్ట, నష్టాలనుభవిస్తూ, బీద ప్రజల ఆర్తనాదాల కన్నా ఈ దహనాలు కావాలని చేశారని అబాల గోపాలం చెప్పుకుంటున్నప్పుడు ఏ మానవహృదయమైన చలించిపోతుంది. ఇట్టి ఘోరకృత్యాలు జరుగకుండా కాపాడుతామని అధికారులు, పెద్దలు ప్రకటనలు చేశారు కాని, చూస్తుండగానే కళ్లముందు యిళ్ళు కాలి బూడిద అయిపొయ్యాయి. నా కళ్లతో పశువులు, పచ్చని తోరణాలతో కళకళలాడే వాళ్ళ తగిలబడటం చూసి దుఃఖపడ్డాను. ఎక్కడ, ఏ పేటకి ఎప్పుడు యిళ్ళు తగలబడిపోతాయో ఇంచుమించు అక్కడ ప్రజలకు తెలుస్తూనే ఉంది.


అరికట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనుకుంటున్నామే కాని ఏదో ఒకమూల మంటలు రగలడం, నిండు గృహాలు పూర్తిగా కాలిపోయిన తర్వాత రక్షణ ఏర్పాట్లు రాకపోవడం చాల శోచనీయం.

పోలీసులు—అధికారులు వస్తున్నారు కాని ప్రజలకు ధైర్యం చిక్కడంలేదు. ఫైర్ ఇంజన్లు ఎక్కువగా విఫల ప్రయత్నమవడమే కనిపించింది. కొన్నిచోట్ల ఇళ్ళు కాల్చేస్తామని ముందుగానే తెలిసి సామాన్లు తీసుకొన్నట్లు చెప్పుకుంటుండగా విన్నాము. కాని వించిపేట ఇళ్ళు కాలిపోతున్నాయి అని తెలిసినప్పుడు అక్కడ మంటలు గవర్నరుపేట వరకు కనిపించాయి. వించిపేట వరకు వెళ్ళ వవసరంలేకుండా పోయింది. కాని వెళ్ళి చూసేసరికి చాలవరకు ఆస్తి—పాస్తులు కూలిపోయి కూలిన గోడలు కాలి బూడిద అయిన వస్తువులు ఏడుస్తున్న ప్రజలు కనిపించారు.

పత్రికలలో రక్షణ ఏర్పాట్లని చదువుతూనే ఉన్నాం. కాని యిక్కడ ప్రజలకు మాత్రం భయం పోగల అవకాశాలు కనిపించలేదు. తిరిగి నేను ఎప్పుడైనా విజయవాడ వెడితే ఇన్నివేల ఇళ్ళు కట్టబడినవి చూడగలనా అనే అనుమానం మాత్రం పోలేదు.

"ఒక మద్రాసు పౌరుడు."

సూర్యుడు కురిపించిన నిప్పుల బాధలు కావు
విద్రోహులు రగిల్చిన జ్వాలల బాధితుల కడగండ్లు



వించిపేటలో భస్మీపటలమైన ఇళ్ళగోడలమధ్య చేరిన బూడిదను
ఎత్తి పోసుకుంటున్న ఏడుస్తున్న, కుటుంబాలు.



విజయవాడ బాప్టిస్టుపాళెంలో విద్వేషాగ్నికి ఆహుతిఅయిన ఇళ్ళ దృశ్యం.

ఒక పత్రిక పాఠకుడు ఈ విషాద గాథను చదువుతూ అన్న మాటల వెనుక హృదయ మున్నది అని మా ఉద్దేశం— 'చర్యల ఖండన' కన్నా 'చర్యకారుల ఖండన' అవసరమన్న సామాన్య ప్రజ ఆక్రందనలో కూడా పట్టు వున్నది—కాని దహనాలను అరికట్టగలగడం మొదట దహనకారుల నదుపాయించడం పిదప జరగడం చాలా ముఖ్యమన్నది అవసరమన్నది అందరికీ తెల్సిందే.

"కాలిన ఇండ్లకు నిప్పు ఎలా అంటుకున్నదో చెప్పగలగడం కాదు. ఇళ్ళు కాలిపోకుండా కాపాడటం—అవసరం" అని జూన్ పదో తేదీ నుంచి అందరూ రోదిస్తున్న ప్రార్థనే! అయినా జూన్ 19 వ తేదీన ముఖ్యమంత్రితో సంప్రదింపులకు శ్రీ నంబియార్ హైదరాబాద్ వెళ్లారన్న వార్త చదవడమే గాక "ప్రజలింకా నగరంలో నిద్ర పోడంలేదు" అని కూడా తెల్సుకున్న ఎవరికేనా "మానవతా! నీ మనుగడ ఎక్కడ?" అనే దుఃఖం రాకమానదు—

ప్రభుత్వం విరివిగా ఇన్ని రకాల బదిలీలు ఏర్పాట్లు చేస్తున్నా తొమ్మిది రోజుల తర్వాత

కూడా— పైరిరంజన్ల పోహానాలకు? కూడా దొరకని పెట్రోలు విద్రోహులకు దొరకడం—అన్ని అరెస్టుల తర్వాత కూడా (వందల సంఖ్యలో రాజకీయ పక్ష ప్రముఖులతో సహా) ఈ దుశ్చర్యల విజృంభణ తలఎత్తుతూన్నదంటే ఇది ఎంతో గట్టి పథకంమీద, పంతంమీద జరిగిందని చెప్పాలి.


"రోగాన్ని కనిపెట్టి చికిత్స చేయలేని తీరుగా రక్షణ కార్యక్రమా" లున్నాయని బెజవాడ నుంచి వచ్చిన ఒక కళాశాల విద్యార్థి అంటూఉంటే ప్రపంచంలోకెల్లా పెద్ద ప్రజాస్వామ్యంగా పదిహేడేళ్ల ప్రాయానికి ఎదిగిన భారతదేశ ప్రతిష్ఠకూ కూడా యిది దెబ్బ అనిపిస్తున్నది.

విద్రోహు లెవరవనీ దీన్ని ప్రోత్సహిస్తున్న వాళ్ళు అమానుష ప్రవృత్తి గలవారు—నవీన యుగ ప్రగతిలతకి పట్టిన చీడపురుగులు — ప్రజా క్షేమమే కాదు. ఆత్మాభిమానం, మనోధైర్యం కూడా లేనివాళ్ళు.

"ఈ రాజకీయ విద్వేషాగ్ని" పదిసరాలకు ప్రాకుతున్నది — ప్రజల సుఖశాంతులనే కాదు — నిలువ నీడను కూడా లాక్కుంటున్న ఉద్రిక్త వాతావరణం విజయవాడ నగరానికే కాదు, దేశానికే ఒక హెచ్చరిక—ఏ దుండగపు పని సరే ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాలరికట్టాలి. "ఇల్లు కాలిపోయిన తర్వాత కట్టడమనేది" ఎంత కష్టమైన పనో" ప్రజల అపాయుక హృదయాల గాయాన్ని చూస్తుంటే కూడా అంతకంటే కష్టం! ఇవి దుశ్చర్యలకు పూనుకున్న అమానుష ప్రవృత్తి గ్రహించాలి. ఎక్కడో ఉంటూ ఉన్నా ఇళ్ళు తగలబడుతున్నాయనే వార్తలు పైనించి వినేవాళ్ళల' కలిగిస్తున్న సానుభూతి ఆందోళన అధైర్యం లాంటి మనోభావాలు ఉభయ తారకమైనవి ఎంతమాత్రము కావు -అని అన్ని రాజకీయపక్షాలూ గ్రహించాలి! ★



విజయవాడ విషాదవదనమా ఇది? మంటలబారి నుంచి తప్పించుకున్న వృద్ధమాత.



వనితాలోకం 'ప్రత్యేక వ్యాసావళి'లో ఏడవ వ్యాసం



రానున్న పాతిక సంవత్సరాలలో స్త్రీ పరిస్థితులలో ఆశించదగ్గ మార్పులేమిటి?

ముప్పాళ రంగనాయకమ్మ

"ఈ కాలంలో ఆడవాళ్ళతో మాట్లాడలేం బాబూ! బొత్తిగా తెలివి మీరి పోయారు. మాటకి మాటా - చేతకి చేతా''

"అప్పుడే ఏం చూశారండీ ? మరో పాతికేళ్ళు పోనివ్వండి. మనం ముత్తాతలం అయ్యేసరికి కాలం ఎలా మారిపోతుందో చూద్దురు గాని. ఆడవాళ్ళ అసలు రూపం కళ్ళారా చూసి విస్తుపోదురు గాని.''

మూడు నెలల పసివాణ్ణెత్తుకు అత్తవారింటి కొస్తూ రైల్లో విన్న ఆ సంభాషణ ఎప్పటికప్పుడు గుర్తు వస్తూనే ఉంటుంది రుక్మిణికి— ఆ మాటలు విన్నప్పుడు నవ్వుకున్నా— తర్వాత వాటిని నవ్వుతాలుగానే తీసుకు మర్చిపోలేక పోయింది: —"అప్పుడే ఏం చూశారు ? మరో పాతికేళ్ళు పోనివ్వండి.'' అంటున్నాడా రెండో వ్యక్తి. అతనికి ఆడవాళ్ళంటే చాలా ఇష్టంలా ఉంది. స్త్రీ గురించి అతని ఉద్దేశ్యాలేమిటో ? భవిష్యత్తులో స్త్రీ జీవితం మారిపోతుందని ఎందుకన్నాడో ? —మరో పాతికేళ్ళు గడిస్తే ఆడదాని జీవిత పరిస్థితులు నిజంగా మారిపోతాయా ? ఎందుకు మారిపోతాయి ? ఎలా మారిపోతాయి ? రానున్న పాతికేళ్ళకీ ప్రస్తుతానికీ భేదం ఏమిటి ? మనస్సంతా అవే ఆలోచనలు చిక్కుదారాల్లా పెనవేసుకున్నాయి. ఆ పెద్ద మనిషి ఒక్కసారి కన్పిస్తే సాదరంగా ఆహ్వానించి వేడివేడి కాఫీ ఇచ్చి "ఫలానా రోజు మీరెందుకలా అన్నారు ?'' అంటూ అతనితో వాదం వేసుకోవాలన్నంత ఉత్కంఠ కల్గింది. కాని. . . . నిట్టూర్చింది రుక్మిణి.

ఈ "స్త్రీ" అనే మాటను సృష్టి నుంచి ఎవరు విడదీశారో గాని అది చాలా అన్యాయం అన్పిస్తోంది రుక్మిణికి. స్త్రీ పురోభివృద్ధి నుంచి విడిపోయి వెనకబడ్డ జాతి వారసురాలెందుకైంది? సృష్టి ఆదిలో శారీరకంగా మానసికంగా బలంలో— ధైర్యంలో— సాహసంలో— పురుషుడితో సమానమైన స్త్రీ రానురాను తన శక్తి సామర్థ్యాల నుంచి ఎందుకు దిగజారిపోయింది ? పురుషుడికి ఏర్పడిన అవకాశా లేవీ స్త్రీ కెందుకు లేకుండా పోయాయి ? స్త్రీ దుఃఖం— స్త్రీ సుఖం— స్త్రీ సమస్య—స్త్రీ జీవితం— ఎందుకిలా పురుషుడి నుంచీ ప్రపంచాన్నుంచీ వేరైపోయాయి ? స్త్రీ అంటే పురుషుడికీ లోకానికీ ఎందుకింత పగ ? హేళన.. ? చులకన.. ?

స్త్రీ అంటే పురుషుడికి మరెవరో కాదే ! కన్నతల్లి— తోబుట్టువు— కట్టుకున్న భార్య— కడుపున పుట్టిన బిడ్డ— అయినా స్త్రీ పురుషుడికి ఎందుకింత దూర దూరంగా ఉండిపోతోంది ?

స్త్రీని సజీవంగా కాల్చిచంపిన చరిత్ర ఉంది. స్త్రీని ఆ జన్మాంతం సుఖశాంతుల నుంచి వంచించిన ఘట్టాలున్నాయి. స్త్రీని చదువు సంస్కారాలకీ స్వేచ్ఛా వ్యక్తిత్వాలకీ దూరం చేసిన కాలం గడిచింది.

చూస్తుండగానే చరిత్ర పుటలు వెనక్కి మళ్ళాయి. ఆ పరిస్థితులన్నింటికీ తలదించి— ఆ బాధలన్నీ భరించి— ఆ సమస్య లన్నిటా నలిగిపోయి— ఆ యుగాన్నే కొంతవరకూ ఎదిరించ గలిగిన ఈ నాటి స్త్రీ తలఎత్తి తెలతెలవారుతోన్న తూర్పు దిసె కేసి విస్మయంగా ఆనందంగా చూస్తోంది. గడిచిపోయిన కన్నిటి గాథల్ని మననం చేసుకోటానికైనా ఇష్టపడకుండా ముందడుగులు వేసుకుంటూ జీవితంలోకి చొచ్చుకు పోతోంది.

స్త్రీ ఎన్ని అడుగులు వేసినా తప్పటడుగు పడదు కదా ? బ్రతుకు పరిపూర్ణమై భవిష్యత్తు మరింత ఆనందమయం అవుతుంది కదా ?

పసివాణ్ణి పక్కలో పెట్టుకొని— తళుకు తళుకుమంటూ నక్షత్రాలతో మెరిసే ఆకాశంలోకి చూస్తూ పడుకొంది రుక్మిణి.

* * *

కొత్త కేలండర్ గోడమీద రెపరెపా కొట్టుకుంటోంది.

"1989"— నల్లటి అంకెలు తెల్లటి కాంతం మీద నిగనిగా మెరుస్తున్నాయి.— రుక్మిణమ్మ ఆ అంకెలకేసే తదేకంగా చూస్తూ నిలబడింది. క్రమంగా ఆమె కన్నుల్లో— కాంతి ప్రకాశించింది పెదవుల మీద చిరునవ్వు తొణికిసలాడింది— మొహమంతా సంతృప్తి సంతోషాలు తాండవమాడాయి—

"అప్పుడే ఏం చూశారు ? మరో పాతిక సంవత

ఈ శీర్షికలో తక్కిన రచయిత్రులవలె శ్రీమతి రంగనాయకమ్మ తమ జీవితచరిత్రకి సంబంధించిన వివరాలు పంపలేదు. కాని, ఆమె పేరు తెలుగు పాఠక లోకానికి సుపరిచితమయినదే !

గాలి పోనివ్వండి స్త్రీ జీవితం ఎలా మారుతుందో చూసి విస్తుపోదురు గాని" అన్నాడో పెద్దమనిషి— ఓ నాడు. ఆ మాటలు ఇంత చిత్రంగా రూపు ధరిస్తాయనీ— అతని వూహల్లో ఇంత నిజం దాగి ఉందనీ— అనుకోలేదు తను.

కాలం ఎంత వేగంగా మారిపోయిందీ ! స్త్రీ జీవితం ఎన్ని విధాల సుఖపూరితం అయిందీ ! లేదు. నాటికీ నేటికీ పోలికేలేదు. అంతా అభ్యుదయమే— అంతా ఆశ్చర్యమే— అంతా ఆనందమే.

ఈ నాటి స్త్రీ పురుషులలో ఎవరు ఎక్కువ ఎవరు తక్కువ ? అన్న మూర్ఖపు ప్రశ్నలేదు. ఎవరు ముందు ? ఎవరు వెనుక ? అన్న పిచ్చి ఆలోచన లేదు— అన్ని విధాలా ఇద్దరూ ఒక్కటే. పురుషుడికి ఉన్న విద్యాజ్ఞానం— సంపాదనా శక్తి— ఆర్థిక స్వాతంత్ర్యం— సంఘ స్వేచ్ఛ— స్త్రీకీ ఉన్నాయి—

ఆర్థికంగా— సాంఘికంగా— రాజకీయంగా— మానసికంగా—నైతికంగా స్త్రీ పురుషుల్లో వ్యత్యాసం లేదు— ఇన్ని అవకాశాలు తన కాలంలో ఎక్కడివి ?

కాలం ఎప్పుడూ మారుతూ ఉంటుంది. నిముష నిముషానికీ కొత్తదనం సంతరించుకుంటూనే ఉంటుంది. కాని. . . . గడిచిన పాతికేళ్లలో జరిగిన ఈ మార్పు ప్రత్యేకించి స్త్రీ జీవితాన్ని సుఖ వంతం చేసింది. పురుషుడిలో ఏ మూలనో దాగిదాగి ఉన్న మూర్ఖత్వాన్నీ అధికార దాహాన్నీ మూల మట్టం చేసింది. స్త్రీని ఓ వ్యక్తిగా— మనిషిగా లోకం చేత గుర్తింప జేసింది. స్త్రీని తోటి ప్రాణిగా అంగీకరింప గలిగి స్త్రీ జీవితాన్ని స్వర్గధామం చేస్తోన్న ఈ నాటి పురుషుడు పురుషోత్తముడు.

రుక్మిణి కాలం నాటి సంఘం నడక నేర్చు కుంటోన్న పాపాయిలా పడుతూ లేస్తూ తప్పటడుగులు వేస్తోంది. ఆ అవక తవక నడకలో— ఆ బలీయమైన సంఘర్షణలో స్త్రీ కొత్త పాతల మధ్య నలిగి నలిగి పోయింది— పర పురుషుడి దృష్టిలో పడకుండా పరదాలు కప్పుకునే స్త్రీ పసివాడి అనారోగ్యానికి మంత్రపు తాయెత్తులు కట్టించే స్త్రీ—అత్యవసర పరిస్థితులలో కూడా వీధి వాకిట అడుగు పెట్టలేని స్త్రీ— అజ్ఞానంతో మూర్ఖత్వంతో కూపస్థ మండూకమై బ్రతికిన స్త్రీ— తన శక్తినీ— తన ఉనికినీ— తన మనుగడనే అర్థం చేసుకోలేని ఆ నాటి స్త్రీ ఎంత దౌర్భాగ్యురాలు ! కోట్లాది దౌర్భాగ్యురాళ్లను తయారు చేసిన ఆ నాటి సంఘం ఎంత అవివేకమైనది ! మానవ జాతిలో సగం మంది వ్యక్తుల విజ్ఞాన సంపదను పొందలేక పోయిన ఆ నాటి దేశం ఎంత నికృష్టమైనది !

పెద్ద చదువులు చదువుకోవాలని రుక్మిణి కన్న కలలు కల్లలే అయ్యాయి. ఒక్క రెక్కమీద పది మంది బ్రతకాల్సిన ఆర్థిక పరిస్థితులూ — స్త్రీని నాలుగు గోడల మధ్య బంధించి కాపాడిన సంఘ నియమాలూ — ఏ విధంగానూ స్త్రీ అభివృద్ధికి అవకాశాలు కల్పించలేక పోయినా బీద దేశపు నిస్సహాయతలూ ఆనాటి స్త్రీ కోరికల్ని సంకుచిత పరచాయి. బ్రతుకుదెరువు కోసం మగ బిడ్డల్ని చదివించటమే అత్యవసరంగా భావించిన తల్లిదండ్రులు ఆడపిల్లల ఆశలకు కనీసపు సానుభూతి కూడా చూపించలేక పోయారు. సంఘంలో పాతుకు పోయిన దురాచారాలు ఆడపిల్లల ఆనందాన్ని హరించి వేశాయి. ప్రజలందరకూ సంతృప్తిగా తిండీ, గుడ్డా అయినా ప్రసాదించలేని బీద దేశం — స్త్రీ అభివృద్ధికి ఏ విధంగానూ కృషి చేయలేక పోయింది.

అదృష్టవశాత్తూ ఆడపిల్ల డిగ్రీ సంపాదించ గలిగినా వ్యక్తిగా విలువ లేదు. వివాహానికి దారి లేదు. ఆమె సరసన పేర్చగల రూపాయ నోట్ల ఎత్తుతో కొలవ బడేది. హృదయ విహీనురాలైన వరకట్న పిశాచి సంఘాన్ని గుప్పెట్లో చిక్కించుకొని నలిపి నాశనం చేసింది. ఇటు చదువులు చెప్పించి అటు కట్నాలు దిమ్మరించి, ఆడపిల్లని సాగనంప గలిగే శక్తి సామాన్య సంసారికి లేని కాలంలో రుక్మిణి కోరిక తీరక పోవటంలో విడ్డూరమేముందీ?

ఆ కాలంలోనే వరకట్న నిషేధ చట్టాన్ని — స్త్రీ ఆస్థి హక్కుల చట్టాన్నీ ప్రవేశపెట్టి చేతులు దులుపుకొంది ప్రభుత్వం. — చట్టాల దారి చట్టాలదీ ప్రజల దారి ప్రజలదీ అయింది. అదీ ప్రజల తప్పే కాదనుకోవాలి — పరిపాలకులలో అవినీతి — అధికారులలో అఖండంగా పెరిగి పోయిన లంచ గొండి తనం — మోసం — దుర్మార్గం — ప్రజలు ప్రభుత్వ చట్టాలను పాటించటంలో నిర్లక్ష్యం చేయ సాహసించారు. — ఐదువేల రూపాయల వరకట్నం రహస్యంగా యివ్వటానికి ఒప్పందం కుదిరిన మీదటే రుక్మిణి కల్యాణం స్థిర పడింది. అన్నమాట నిలబెట్టుకోలేని నిస్సహాయ స్థితిలో వధువు మెడలో తాళి మాత్రం పడింది. వరుడి రూపురేఖలు కూడా ఆమె చూడలేక పోయింది. వరుసగా నాలుగైదు సంవత్సరాలు పుట్టింటే తల దాచుకోవలసి వచ్చింది. రుక్మిణి భర్త బి. ఏ. బి. ఎల్. పరీక్షలలో వుత్తీర్ణుడై — పట్టం కట్టుకున్న వకీలు. ఎక్కడే సమావేశం జరిగినా గద్దె ఎక్కి గొంతు చించుకొని వుపన్యాసం ఇచ్చేంత వరకూ పెరిగింది, అతగాడి అభ్యుదయం. ఆనాటి యువకులలో ఆత్మ విశ్వాసం లోపించింది. మానవత్వం మరుగున పడింది. సంఘ సంస్కార దీక్షే కొరత పడింది.

భార్యను ఏలుకోవాలన్న ఆలోచన భర్తకు లేక పోయినా ఏదో విధంగా భర్త సన్నిధి చేరుకోవాలన్న కోరిక ఒక్కటే రుక్మిణిని బాధ పెట్టింది. — భర్త చరణదాసీత్వమే తన ధ్యేయంగా భావించింది.

ఆనాటి స్త్రీలో స్వతంత్ర భావాలూ — ఆత్మాభిమానం — తగిన స్థాయికి చేరుకోలేదు. మానసికంగా ఆమె ఏమంత పెరగలేదు. సంఘనియమాలకు తలదించక తప్పని బలహీనత స్త్రీనిలొంగ దీసుకొంటూనేవుంది.

కాని .... ఈనాడు రుక్మిణి కోడలు నిర్మల సుఖమయ స్త్రీ జీవితానికో ప్రతినిధి — అత్యంత వేగంతో వలయాలు తిరిగిన కాలచక్ర పరిభ్రమణలో ధైర్యంగా నిలబడిన పాతకాలపు స్త్రీ కొత్త రూపు ధరించింది. కొత్త జీవం పోసుకొంది—కొత్త బ్రతుకు ఏర్పర్చుకొంది—కొత్త జీవితం సాగిస్తూవుంది.

సంఘం మారింది. దురాచారాలు నశించాయి.

పురుషుడు మారాడు. మానవత్వం నింపుకున్నాడు. దేశం మారింది. ఆర్థికాభివృది సాధించింది.

ఈనాడు దేశ దౌర్భాగ్యానికి తావే లేదు. దాదాపు అన్ని నదుల మీదా ప్రాజెక్టులు వెలిశాయి. నీటి సరఫరా అధికమై బంజరు భూములు బంగారాన్ని పండిస్తున్నాయి. ప్రతి పట్టణంలోనూ పరిశ్రమలు వెలసి నిరుద్యోగ సమస్య నశించి పోయింది. ఉచిత విద్యా — ఉద్యోగ అవకాశాలూ — అధికమై స్త్రీ వృద్ధికి పునాది ఏర్పడింది.



అన్నిటి ఫలితంగా స్త్రీ మారింది. — స్త్రీ జీవితమే మారిపోయింది. పరదాలు తొలగించుకొంది. పురుషుడి చేయూత అందుకొంది. దేశం కల్పించిన అవకాశాలు వినియోగించుకొంది — ఈనాడు ప్రతి స్త్రీ ఒక నిర్మలే.

విద్యా జ్ఞానం సంపాదించింది. — తెలివితేటలతో సంసారాన్ని చక్కదిద్దుకుంటోంది. ఉద్యోగాలు చేస్తోంది. — ఆర్థికంగా తను స్వతంత్రురాలై కుటుంబానికి సహాయపడుతోంది. ఈనాడు స్త్రీ లేని విద్యాలయం లేదు. స్త్రీ లేని పరిశ్రమ లేదు. స్త్రీ లేని వ్యవస్థ లేదు. స్త్రీ లేని రంగం లేదు. స్త్రీ తోడులేని పురుషుడే లేడు — "వుద్యోగం పురుష లక్షణం." "ఆడది తిరిగి చెడ్డది. మగవాడు తిరక్క చెడ్డాడు." "స్త్రీలకు ప్రత్యేకం." "మగవాడు మహారాజే." ఇత్యాది సూక్తులన్నీ అర్థరహిత మయ్యాయి. — గత సాహిత్యాన్నే కొంతవరకూ విస్మరించ వలసి వచ్చింది. ఉద్యోగం ఒక్క పురుష లక్షణమే కాదు. ఆడది తిరిగినంత మాత్రానే చెడదు. స్త్రీలకి ప్రత్యేక అవకాశాల దౌర్భాగ్యం లేదు. స్త్రీని విసర్జించిన మగవాడు మహారాజు కానేలేడు.

నిర్మల ప్రసాద్‌లు పరస్పర వ్యక్తిత్వాలను అర్థం చేసుకుని మనసారా మోహించుకుని వివాహం చేసుకున్నారు. — ఈనాటికీ సాంఘికమైన వివాహ వ్యవస్థ మారలేదు. స్త్రీ పురుషులకు ఒక రక్షణతో సుఖశాంతులు ప్రసాదించ గలిగే పవిత్రమైన వివాహ వ్యవస్థ మారిపోవాలని ఈనాటి వ్యక్తులు ఏంత మాత్రం కోరుకోవటం లేదు. కాని .. ఈ వ్యవస్థలో కూడా సుఖపూరితమైన పరివర్తన జరిగింది. వధూవరుల యిష్టాయిష్టాలకే ప్రాముఖ్యత ఏర్పడింది. జీవిత భాగస్వాములను నిర్ణయించుకో గలశక్తి వారికి వయసూ — మనసూ కలిగిస్తాయి. కష్ట భూయిష్టమై సరిపడని దాంపత్యాలను స్నేహ పూర్వకంగానే విసర్జించ గలిగే హక్కు దంపతులకు వుంటుంది. బిడ్డల రక్షణ అవసరాలనుబట్టి ఆధార పడి వుంటుంది.

మనిషికి మనిషి భయపడటం అంటే ఏమిటో తన కాలంలో అత్తింటి కాపురం చేసిన రుక్మిణికి బాగా తెలుసు. ఆ విద్యతోపాటు ఏర్పడే అజ్ఞానం — మూర్ఖత్వం ఆనాటి స్త్రీని రాక్షసిని చేశాయి. తన యింట్లో కాలుపెట్టి తన బిడ్డను వశం చేస్కున్న కోడలి పట్ల అంతరంగంలో కక్ష పెట్టుకుంది అత్త. అత్తాకోడళ్ల పరస్పరం అభిమానించుకోలేని దుస్సంఘటనల ప్రభావం అధికమైంది. — పురిటి పురిటికీ పునర్జన్మ ఎత్తాల్సి వస్తోన్న రుక్మిణి కుటుంబ నియంత్రణకు తలపడితే అత్తగారి ఆమోద ముద్ర పడనే లేదు. — ఆ వ్యవస్థ వల్ల భర్తగారి అనుమానాలు తీరనే లేదు. — ఆ మూర్ఖత్వాల మధ్య చిక్కిశల్యమైంది రుక్మిణి.

కాని ఈనాడు కోడలు నిర్మల మీద రుక్మిణమ్మకు వంచ ప్రేమాలు. తన కన్నుల ముందే పురోభివృద్ధి సాధించి సుఖిస్తోన్న స్త్రీ జాతి ప్రతినిధిగా గౌరభావాలు ! ఈనాడు దాంపత్య విషయాలలో దంపతు లిరువురికీ వుండవలసినంత పరిజ్ఞానం వుంది. పురుష్ల బాధ నుంచి స్త్రీకి అవసరమైనంత విశ్రాంతి లభిస్తుంది. — కుటుంబాన్ని పరిమితం చేసుకొంటూ సంతానాన్ని ఆరోగ్య పూరితంగా పెంచుకునే విజ్ఞానం ఏర్పడింది.

అమానుషంగా బలవంతపు చావులకు గురి అయ్యే దురదృష్టం స్త్రీ జాతకం నుంచే తుడిచి పెట్టుకపోయింది.

ఈనాటి కన్య మగవాడి మోసాన్ని గుర్తించలేక శీలాన్ని ధారపోసుకునే అమాయకురాలు కాదు. ఈనాటి నవ వధువు సంఘ దురాచారాలకు గురై కుళ్లి కృశించే దౌర్భాగ్యురాలు. కాదు ఈనాటి ఇల్లాలు సంసార జీవితంలో సుఖశాంతులు పొందలేని అజ్ఞానురాలూ కాదు. ఇక ఈ స్త్రీకి ఆత్మహత్యకి తలపడే అగత్యమేముంది ?

పురుషుడూ ఒక్కడే విజ్ఞానవంతుడై దేశానికి ఉపయోగ పడాల్సిన స్థితిలో — స్త్రీ కూడా అంత విజ్ఞానాన్ని అందించ గలిగితే దేశం ఎన్నివిధాల బాగు పడదు ?

స్త్రీ మేధ పెరిగింది — స్త్రీ శక్తి దేశానికి ఉపయోగపడింది. మొత్తంగా మానవజాతి అభివృద్ధి ముందుతరాలను సుఖపూరితం చేస్తుంది. గతంలో సగం సృష్టినుంచి అనుభవించలేక పోయిన విజ్ఞానాన్ని — అవకాశాన్నీ — ఈనాటి ప్రపంచం అందుకో గలుగుతోంది.

కాని .... ఈ పురోగమనం స్త్రీ జీవితాన్ని పూర్తిగా సుఖపూరితం — సమస్యారహితం — చేస్తోందా ? ఎంత వరకూ నిజం ....?

ఈ నిజం ఒప్పుకోక తప్పదు. స్త్రీ నైతికంగా దిగజారుతోన్న సంఘటనల్ని — ప్రకృతి విరుద్ధంగా ప్రవర్తిస్తోన్న ఘట్టాల్ని కాదనుకోటానికి వీల్లేదు. స్త్రీలో పెరిగిన వాదనాతత్వం — పురుషుడితో పెంచుకున్న సన్నిహితత్వం స్త్రీని గత పవిత్రతను నిర్లక్ష్యం చెయ్యనిస్తున్నాయి. ఈనాటి స్త్రీలో శాంతి సహనాలు కూడా అంతంత మాత్రంగానే మిగిలి వుంటున్నాయి.

సుఖించటానికి ఏర్పడిన అవకాశాలను సద్వినియోగపర్చుకోలేకపోతే ఆ దౌర్భాగ్యం జన్మజన్మాలకూ స్త్రీదే !

స్త్రీ స్వతంత్రం పురుషుణ్ణి బానిసని చెయ్యటానికి కాదు.

స్త్రీ సంపాదన పురుషుణ్ణి ధిక్కరించి బ్రతకటానికి కాదు.

స్త్రీ సంఘ స్వేచ్ఛ తన శీల సంపదను తృణీకరించటానికి కాదు.

స్త్రీ పురోగమనం — పురుషుడి తిరోగమనానికి నాంది కారాదు.

స్త్రీకి పురుషుడు శత్రువు కాదు.

పవిత్ర సృష్టిలో రెండు అమూల్య శక్తులే స్త్రీ పురుషులు ! ఈ ప్రకృతి ధర్మాన్ని మీరిననాడు స్త్రీ సాధించిన ప్రగతి నిష్ప్రయోజనం !

తిరిగి స్త్రీ కథ కన్నీటితోనే మొదలౌతుంది.

* * *

తెరిచి పోయింది. కమ్మని కల. — తెలిగ్గానే నిట్టూర్చింది రుక్మిణి — ఆ రోజు కోసం — నిర్మలవంటి కోడల్ని పొందే రోజు కోసం .... ఎదురు చూస్తూ .... ★

వనితా వాణి

'వంటసామగ్రి' వ్యాసంలో ప్రతి ఇంటిలోను వాడే పొయ్యిలను బాగుగా వివరించారు' రచయిత్రిగారు. వ్యాసం చదివిన తర్వాత మేము కూడా కుక్కర్ కొందామని అనుకుంటున్నాము కూడా. (మేమిద్దరము ఉద్యోగులమే) ముఖ్యంగా ఇటువంటి వ్యాసం వ్రాసిన రచయిత్రిని అభినందించకుండా ఉండలేక పోతున్నాను.

బి. లక్ష్మి గోపినాన్ (నూతిమడుగు)

* * *

ఎం. సుగుణగారు వ్రాసిన వ్యాసం చాలా బాగుంది. వ్యాసంలో సుగుణగారు వివిధ ప్రాంతాల వారి కట్టు బొట్టు చక్కగా వివరించారు. అప్పటి దాకా తమ ముందు ఆడుతూ పాడుతూ ఉన్న ఆడపిల్ల (పరికిణీ, వోణీలు) కూడా తొలిసారి అత్తవారింటి నుంచి పుట్టింటికి వచ్చినపుడు చీరకట్టుతో ఎంతో అందంగా హుందాగా ఉంటుంది. చీర కట్టడముతో ప్రతి స్త్రీకి మాటలు కూడా పెద్ద తరహాగా వస్తాయి. మునుపటి చిలిపితనము పిసరంత కూడా కనపడదు.

పేరి జయరామకృష్ణ (ఖరగపూరు)

* * *

వనితాలోకం 'ప్రత్యేక వ్యాసావళి' లో ఐదవ వ్యాసంలో రచయిత్రిగారు క్రొత్తగా చెప్పినది ఏమి లేకపోయినా అతిశయోక్తులు లేవు. మనము తినే కొన్ని ఆహారము పుష్టికరమైనదిగా నుండుటయే గాక, రుచిగా నుండి, ఆహార పద్ధతులలో మార్పు ఉండుట మంచిదన్న విషయములో రచయిత్రి గారితో ఏకీభవించుచున్నాను.

శ్రీమతి జి. వసంత (కర్నూలు)

* * *

"స్వాతంత్ర్యము, గురించి నాయని కృష్ణకుమారిగారు వ్రాసిన వ్యాసం చదివాను, ఆమె కేవలం తన సంసారాన్నే దృష్టిలో పెట్టుకొని వ్రాసిన ఈ వ్యాసం అంత సమంజసంగా లేదనుకుంటాను. స్త్రీ స్వాతంత్ర్యం పొందాలంటే అందుకు నాలుగు ముఖ్యాంశాలను దృష్టిలో పెట్టుకోమని వ్రాశారు. నేటి ఈ యుగంలో కొందరు స్త్రీలు ఆమె వ్రాసిన మొదటి అంశాన్ని పాటిస్తే పురుషుడుగా స్త్రీ మారాల్సిందే! ఇక రెండో అంశం పాటిస్తే ఆమెకు కలిగే బిడ్డ తండ్రిపేరు చెప్పడం చాలా కష్టము. పోతే 3, 4 అంశాలు అంటే ఒక విధంగా పాటించ తగ్గవేమో ? పునుపునడు పిల్లల్ని కని, పొయ్యి రాజేసుకో వలసిందిగా వ్రాయక పోవడం హర్షించతగ్గ విషయం.

పి. వరలక్ష్మీబాయి (అక్కుపల్లి)

* * *

శ్రీమతి నాయని కృష్ణకుమారిగారి వ్యాసం చదివాను.

"కులంలో వాళ్ళు దొరకరనే భయంవల్ల ఏ వర్ణాంతర వివాహానికైనా పాలు పడాల్సిన అవసరం నాకు రాలేదు."

ఇది ఆవిడ జీవిత విశేషాల్లోని మాట. ఈ వాక్యం, ఆవిడకున్న సంస్కారాన్ని తేటపరుస్తుంది !

కాంతం (మద్రాసు) ★



రూప యొక్క రూపము... నేడు కూడా మనోహరముగా వుంది !

ఇరవై సంవత్సరాల క్రితము, రాజు మొదటి సారి రూపని కలుసుకున్నప్పటి మాట. రూప యొక్క రూపము లావణ్యము అతని కండ్లలో వెన్నెలవలె ప్రకాశించి మెలసినవి. కొన్ని దినముల తర్వాత అతడు, ఆమె వివాహము చేసుకొన్నారు. ఆ పతి పత్ని ప్రేమ నేటికి కూడ తగ్గలేదు. నేటికి కూడ రూప అంత అందముగానూ వున్నది. ఎందు కంటే ఆమె ఎల్లప్పుడు హేజలైన్ స్నోనే వాడుచున్నది. హేజలైన్ స్నో తమ ముఖము యొక్క చర్మమును మృదువుగాను కాంతివంతముగాను చేయును. దీని మీద పౌడరు చాల సేపటివరకు అద్ది వుండును.



'హేజలైన్' స్నో సౌందర్యమును నిలబెట్టును.

హేజలైన్ కోల్డ్ క్రీమ్ మరియు హేజలైన్ టాల్కమ్ పౌడర్ కూడ దొరుకును.

బర్రోస్ వెల్కం & కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
పి. ఓ. బాక్స్ 290, బొంబాయి-1.

51-BW-18



జ రి గి న క థ

అదృష్టం వున్నా, ఆనందానికి నోచుకోని వృద్ధమూర్తి సుబ్బయ్య. బదిలీ అయిన వ్యవసాయ డెమాన్‌స్ట్రేటర్ రామారావుకు వాళ్లింటిలో గది అద్దెకు దొరుకుతుంది. విపరీత పరిస్థితుల్లో తారసపడిన ప్రసాద్‌ను దుర్గయ్య ఆదరిస్తాడు. అనుకోకుండా అతనికి విమల, కమలలతో పరిచయ మౌతుంది. రామారావు గీసిన చిత్రాలను విమల మెచ్చుకొంటుంది. కమలను చూచిన ప్రసాద్, ఆమెమీదనే తనదృష్టిని లగ్నం చేస్తాడు. రామా రావుకు హిందీ నేర్పటానికి సుబ్బయ్యగారు, విమ లను నియోగిస్తారు. కమల, ప్రసాద్‌లు సన్నిహితు లవుతారు.

5

రాత్రి ఎనిమిది గంటల కల్లా, దుర్గయ్య గదిలో పేకాట కోసం మిత్రులంతా చేరారు. బుచ్చిశాస్త్రి, వామనమూర్తి బీడీలు కాలుస్తూ లోకాభిరామా యణం చర్చిస్తున్నారు. నాగలింగం, గిరిబాబుగారితో ఆయన కౌశల్యం తెగ మెచ్చుకుంటూ, తనకు కూడా స్టేజీ మీద చిన్నచిన్న పాత్రలు ఇప్పించమని కోరు తున్నాడు. గిరిబాబు మాత్రం దేని గురించో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. అతను ప్రసాద్ కోసం ఎదురు చూస్తున్నాడు.


సుమారు నెల రోజుల నుంచి ప్రసాద్ సాయం కాలం నాలుగున్నరకల్లా టిప్ టాప్‌గా తయారై, స్టేషను వద్దకు వెళ్లి కమల కోసం ఎదురు చూడడం, ఆమె వచ్చాక ఒక అరగంట సేపు ఎవరి కంటా పడ కుండా స్టేషనంతా పచారు చేస్తూ ఇద్దరూ మాట్లాడు కోవడం, ఆమె తరువాత టైపు ఇన్‌స్టి ట్యూట్‌కి వెళ్లి పోవడం, మళ్లీ ఆరుగంటల కల్లా ఆమె టైపు ఇన్‌స్టిట్యూట్ నుంచి బయటకు వచ్చేసి, స్టేషనుకు దూరంగా వున్న కొండల దగ్గరికి షికారు వెళ్లినట్లు వెళ్లడం, అక్కడ ఆమె కోసం ఎదురు చూస్తున్న ప్రసాద్ ఆమెను కలుసు కోవటం, ఇద్దరూ వీలైనంతసేపు కూర్చుని మాట్లాడుకున్న తరువాత, చీకటి పడ్డాక మెల్లిగా తిరిగి రావడం జరుగుతోంది. సుబ్బయ్యగారు ఊళ్లో లేకపోతే కమల మరికొంత ఆలస్యంగా ఇంటికి వచ్చేది. ఆమె వెళ్లిన చాలా సేపటి వరకూ గాలిలో తేలిపోతూ, భావ కవిత్వం చెప్పుకుంటూ, పాటలు పాడుకుంటూ ప్రసాద్ స్టేషనంతా తిరిగేసి, మెల్లిగా భోంచేసి దుర్గయ్య గదిలోకి వచ్చి పడేవాడు. అతను ప్రేమ

యొక్క ప్రభావంతో పూర్తిగా ఈ ప్రపంచాన్నే మర్చి పోయాడు. 'ఎలాగైనా కమలను వివాహం చేసుకోలి' అన్న ఆలోచన తప్పిస్తే, మరొక ఆలోచన అతని బుర్రలో లేదు. ఇన్నాళ్ళూ కమల, ప్రసాద్ మాటలకు వూకొట్టూ౦డడమే గాని తన అభిప్రాయం స్పష్టంగా చెప్పలేదు. ప్రసాద్, అప్పటికే ఇరవై ప్రేమ లేఖలు రాసి ఆమె చేతి కిచ్చాడు. ఇంటి వద్ద తీరికగా చదువు కోమని. అవి చదువు తున్నంతసేపూ, కమల తన నెవరో అత్యున్నత శిఖరాలపై కెక్కించి, దేవతా మూర్తిలా భావిస్తున్నారనిపించేది. కాని ప్రసాద్‌ను తను వివాహం చేసుకో గలుగుతానని ఆమెకు అంతగా నమ్మకం లేదు. అతనిలో ఆకర్షణ వున్నమాట వాస్తవమే ! తను అతనిని ప్రేమించ వచ్చును కూడా. కాని తన తండ్రి తనకు వేరే సంబంధం నిశ్చయిస్తున్నారనీ, అందువలననే తనను పై చదువుకు పంపలేదని ఆమెకు తెలుసు. అందువల్ల, ప్రసాద్ ప్రేమను తను ఎప్పటికైనా తిరస్కరించ వలసి వస్తుందేమో నని భయపడి, అతనికి వీలైనంత దూరంగా వుండా లనుకుంది. చివరకు ఆ రోజు ప్రసాద్‌తో, తను అతనిని చాలా గాఢంగా ప్రేమిస్తున్నానని చెప్పకుండా వుండలేక పోయింది. తలిదండ్రులు ఎదురించైనా అతనిని వివాహం చేసుకుంటానని మాట యిచ్చింది. ప్రసాద్ ఆమె సాహసాన్ని మెచ్చుకున్నాడు. తను చాలా అదృష్టవంతుడినన్నాడు. తను ఆమె కోసం ఏ త్యాగమైనా చేసి, ఆమెను సుఖపెడతానన్నాడు. ఇద్దరూ పరస్పరం, 'మీ హృదయం గొప్పది ! ' అంటే ' మీ హృదయం గొప్పది! ' అనుకున్నారు. త్వరలోనే ప్రసాద్ సుబ్బయ్య గారిని కలుసుకొని మాట్లాడుతానంటే, కమల వద్దంది. ముందు తను ఆయనతో ఈ విషయం కదుపుతానంది. ఆయన ఏమంటారో చూశాక ప్రసాద్ ఆయునను కలియ వచ్చునంది. ప్రసాద్ సరేనన్నాడు. తరువాత ఇద్దరూ గృహోన్ముఖు లయ్యారు. ఆమె వెళ్ళిపోయిన చాలా సేపటి వరకూ ప్రసాద్ స్టేషనులోనే నిలబడి, వెళ్ళి పోతున్న ఆమె వైపు చూడ సాగాడు.


గిరిబాబు తరుచూ దుర్గయ్య గదికి వస్తూండడం వల్ల ప్రసాద్ యొక్క ప్రణయం ఎలా రూపొందు తోందో గమనిస్తూనే వున్నాడు. అందులోనూ ప్రసాద్ హృదయం నిష్కల్మషమైంది కావడం వల్ల అతను ఏ విషయమూ ఎవరి వద్దా దాచలేడు. ముఖ్యంగా దుర్గయ్య గదిలో చేరే మిత్ర బృందం నలుగురూ ప్రసాద్ యందు స్నేహ భావంతో మెలుగు తూండడం వలన వారి వద్ద అసలు దాచడు. ఇంచుమించు ఏ రోజు విషయాలు ఆరోజు, వీరికి తెలిసిపోతున్నాయి. తక్కిన ముగ్గురూ, ప్రసాద్‌పై ఎంత అభిమానం కలిగి వున్నారో, గిరి బాబు ప్రసాద్‌ని అంత ద్వేషిస్తున్నాడు రహస్యంగా. కాని పైకి మాత్రం ప్రసాద్ యందు అభిమానం ఉన్నట్లే నటిస్తూ, జరుగుతున్న వ్యవహారమంతా గమనిస్తున్నాడు.

మానవులలో, కొందరు సహజంగా అసూయా, ఈర్ష్యా, ద్వేషాల పాళ్ళు ఎక్కువగా వుండి పుడ్తారు. ఎవరైనా బాగా వుంటే చూసి, వారు ఓర్వలేరు. తమకు శక్తి సామర్థ్యాలు లేకపోయి, ఉన్నవారు బాగు పడుతూంటే, వారు సహించలేరు. మానవజాతి చరిత్రలో ఈ అసూయ అనేది అనేక మహత్తర సంఘటలకు ఆధార భూతమైంది. రామాయణ మహా కావ్యంలో, సరిగ్గా రామ పట్టాభిషేకం జరుగ బోయే ముందు రోజున, మందర అనే ఒక స్త్రీకి ఈ అసూయ అనే గుణమే లేకపోతే, రామాయణ కథే ఆ విధంగా జరిగి వుండేది కాదు. ఆమె, శ్రీరామ చంద్రమూర్తి యొక్క గొప్పతనం చూడలేక, కైక వద్దకు వెళ్ళి ఆమె మనస్సును పాడు చెయ్యడం వలననే, రామ కథ ఆవిధంగా రూపొంది రావణ వధకు కారణభూతమైంది. మన పురాణాలలో ఇటు వంటి ఉపమానాలు కోకొల్లలు. షేక్సపియరు వ్రాసిన ఒథెల్లో నాటకంలో 'ఇయాగో' అనే దుర్మార్గుడు ఒథెల్లోకి డెస్డిమోనా మీద అనుమానం కలిగేటట్లు పన్నాగం పన్ని చివరకు వారిరువురి మరణానికీ, కారణభూతు డవుతాడు. ఈ అసూయనే ఆంగ్ల కవులు ' పచ్చ కళ్ళ భూతం ' అని, ఒక బల వంతమైన దుష్టశక్తి క్రింద వర్ణించారు. దీని శక్తికి ఏ మానవుడు లొంగి పోతాడో, అతను బంగారం లాంటి సామ్రాజ్యాలను భస్మీ భూతం చెయ్యడానికి వెనుకంజ వెయ్యడు; అత్యంత మధురమైన యువతీ యువకుల ప్రేమ పాశాల్ని త్రెంపి వెయ్యడంలో సిద్ధ హస్తుడవుతాడు; సంతోష సాగరంలో మునిగి తేలు తున్న వ్యక్తుల జీవితాల్లో బడబాలనం పుట్టిస్తాడు; ఒకటేమిటి! ఆ వ్యక్తి ఎక్కడ నడుస్తే అక్కడ వినాశం పుడుతుంది ; ఎవరి మీద కన్నేస్తే వాళ్ళు నిలువునా మాడి పోతారు; దేన్ని ముట్టుకుంటే అది మసి అయిపోతుంది. అది క్రమంగా చివరికి అసలు వ్యక్తినే సర్వనాశనం చేస్తుంది. పాండవుల మంచి తనాన్ని తిరిదిరూ [illegible] మెచ్చుకోవడం [illegible] దుర్యోధనుడు వారి మీద పగ బట్టి, వైరం పూని, అడవుల పాల్జేసి, యుద్ధం చేసి, చివరకు తను సర్వ నాశనమయ్యాడు. సహనమే గనుక దుర్యోధనుడ్ని వరించి వుంటే అతనంతటి మహారాజు 'నభూతో నభవిష్యతి' అనిపించుకొని వుండేవాడు. కాని అసూయకు లొంగి పోయి పరమ దుర్మార్గునిలా ప్రవర్తించాడు.

ఎక్కడ సంతోషం, సుఖం, మంచితనం, ఉత్సాహం మొదలైనవి తాండవిస్తూ ఉంటాయో అక్కడ మెల్లిగా ఒక ప్రక్క ఈ 'పచ్చ కళ్ళ భూతం' ప్రవేశిస్తుంది. ప్రసాద్ ఎవరో అక్కడి వాళ్ళెవరికీ తెలియదు. అతనొక అందమైన, ఉత్సాహవంతుడైన, చదువుకున్న యువకుడని, దుర్గయ్య అతనిని ఆదరించాడు. దుర్గయ్యతో బాటు అతని స్నేహితులు కూడా అతనిని తమలో కలుపుకున్నారు. బుచ్చి శాస్త్రికీ, వామన మూర్తికీ అతనంటే మంచి అభిమానం ఏర్పడింది, నాగలింగం కూడా ప్రసాద్ యందు స్నేహభావంతోనే ఉన్నాడు. కాని గిరిబాబుకు మాత్రం ప్రసాద్ అంటే మొదటి నుంచీ అంత ఇష్టం లేదు. దానికి తోడు తన ఫ్లాస్కు తీసికెళ్ళి ఎవరికో ఇచ్చెయ్యడం, తన ప్రోగ్రాములో ప్రాంప్టరుగా ఉంటానని ఆఖరి క్షణంలో, అదృశ్యం కావడం అతనిలోని క్రోధ జ్వాలలను రెచ్చగొట్టాయి. దుర్గయ్య తనకనేక విధాల సహాయం చేస్తూండడం, ప్రసాద్‌ను దుర్గయ్య తన స్వంత సోదరుడిలా చూస్తుండడం వల్ల, ప్రసాద్‌ని ఏమైనా అంటె దుర్గయ్యకి తన



మీ చర్మానికి తగినది



నివియా

ఇదే మీ చర్మానికి కావలసినది

నివియా క్రీమ్‌లో "యుసిరైట్" — అద్వితీయమైన, సహజ ప్రకృతి పదార్థము వంటిది ఉన్నది. రోజూ స్నానం వల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుచుండుట వల్లను కోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులను అది సమకూర్చుతుంది. నివియా మీ చర్మాన్ని మృదువుగాను, యౌవనయుతమైన ఆరోగ్య వంతంగాను వుంచుతుంది. మీ చర్మానికి వాడదగినది. నివియా. ఇప్పుడే!

నివియా — వివిధోపయుక్తమైన క్రీమ్.

S&N



Myars C-248 -TEL

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ & జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
పోస్టు బాక్సు నెం. 1746, బొంబాయి-1

మీద కోపం రావచ్చునని, పైకేమీ అనకుండా ఊరుకున్నాడు గాని, (లేకపోతే తన కోపం వెళ్ళగక్కేవాడు) లోపలలోపల మాత్రం ప్రసాద్ మీద మండి పడిపోతున్నాడు.

తన ప్రణయం ఎలా దినదినాభివృద్ధి చెందుతోందో ప్రసాద్ చెప్తూంటే విన్నప్పుడు గిరిబాబుకి తల తిరిగి పోతున్నట్టుండేది. అతని ఉత్సాహం చూసినప్పుడు, ఇతనికి ఏది తిన్నా సహించేది కాదు. ప్రసాద్‌కీ కమలకీ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని తెలిసాక గిరిబాబుకు నిద్ర పట్టడం మానేసింది. ప్రసాద్‌ని చూస్తూంటే, అతనికి కండ చీమలు కుట్టుతున్నట్టుండేది, ప్రసాద్ నవ్వుతూంటే అతనికి గుండెల్లో పోటు వస్తూండేది.

కమలను సాగనంపాక ప్రసాద్ దుర్గయ్యగారి హోటల్లో దూరి, ఒక కప్పు స్పెషల్ కాఫీ తాగి, దుర్గయ్యగారు సరుకులు కొనడానికి ఊళ్ళోకి వెళ్ళారని తెలుసుకుని, రామానికి ప్రేమగురించి చిన్న లెక్చరిచ్చాడు. "రామం !" అని ఒక కాఫీ గుటక వేశాడు. "ప్రేమ అనేది అనంతం, అద్భుతం, అఖండం, అది ఎంత గొప్పదో ఎవరికీ తెలియదు. నువ్వొక అమ్మాయిని ప్రేమిస్తున్నావంటే ఒక గొప్ప కార్యం సాధిస్తున్నావన్న మాట, ఆ అమ్మాయి నిన్ను ప్రేమించిందంటే నువ్వు చాలా అదృష్టవంతుడి వన్నమాట. నీ ప్రేమ, ఈ సృష్టిని కాంతితో నింపుతుంది, ఈ ప్రపంచం అంతా నీకు జోహారర్పిస్తుంది. ప్రేమకోసం ఒక్కొక్కప్పుడు, త్యాగం చెయ్యవలసి వస్తుంది. అంటే, తలిదండ్రుల నెదురించవలసి వస్తుంది. ఎంత మాత్రం వెనకాడకుండా ఎదురించవలసిందే. అసలు, ప్రేమకోసం తన జీవితాన్ని కూడా అర్పించవలసినా అర్పించాలసిందే. నీకు ప్రేమ గురించి తెలియడానికి, నువ్వో అమ్మాయిని ప్రేమించాలి."

"ప్రేమించాను, సార్" అన్నాడు దిగులుగా రామం.

"ఎవరిని ప్రేమించావు ?"

"నళినిని సార్."

"నీ ప్రేమ సఫలం కాలేదా ?"

"కాలేదు సార్."

"ఎందువల్ల ?"

"నళిని ఎక్కడికో వెళ్ళిపోయింది సార్."

"అధైర్య పడకు. నీ నళినిని నీకు అప్పగించే భారం నాది. త్వరలోనే, నళిని యజమానురాలు నన్ను వివాహం చేసుకోబోతోంది. అప్పుడు మా ఇద్దరికీ నువ్వు కాఫీ తీసుకువచ్చి ఇస్తావు. నా ప్రేయసి 'పాపం అతనలా దిగులుగా ఉన్నాడేమండీ ?' అని అడుగుతుంది. అప్పుడు నేను 'అతనొక గొప్ప ప్రేమికుడు ! నళిని అనే అమ్మాయిని ప్రేమించాడు. ఆమె కోసం అలా దిగులుగా పడిపోతున్నాడు.' అంటాను. అప్పుడు కమల. 'అరె ! మా ఇంట్లో పని చేసిన నళినినా ! అయితే ఇప్పుడే వాళ్ళ వాళ్ళకు కబురు పంపించి పిలిపిస్తాను' అని నళినిని పిలిపించి నీకూ ఆమెకూ వివాహం అయ్యే ఏర్పాట్లు చేయిస్తుంది. మీ ఇద్దరూ వివాహమాడి సుఖంగా ఉంటారు."

"నిజంగానా సార్ ?" అన్నాడు సంతోషంతో రామం.

"ఓ ! తప్పకుండా, నళినిని నీకు అప్పజెప్పే పూచీ నాది." అని రామం వీపు తట్టాడు ప్రసాద్. కాఫీ తాగేసి, చిన్న ఈలపాట పాడుకుంటూ, దుర్గయ్య గదిలోకి ప్రవేశించాడు ప్రసాద్. అతనిని చూసి స్నేహితులంతా పేక ముక్కలు కలపడానికి సిద్ధమయ్యారు.

"వచ్చాడయ్యా, మన కథానాయకుడు." అన్నాడు వామనమూర్తి. ఈయన పేరు వామనమూర్తి అయినా, విగ్రహం పొడుగ్గా, సన్నగా ఉంటుంది. సుమారు ముప్ఫై ఏళ్ళ వయసుంటుంది. మనిషి తెల్లగా ఉంటాడు, ఇద్దరు బొట్టు పెడ్తాడు. ఎలిమెంటరీ స్కూలు మాష్టరుగా పని చేస్తున్నాడు. కవిత్వం రాస్తాడు. భావకవిత్వం అంటే చాలా ఇష్టం. ఈయన రాసిన, 'తెలుగు దేశం నాదేనోయ్ తెనుగు వాడను నేనేనోయ్'.... అన్న పాట, రష్యాలో కూడా కొంత మంది (తెలుగు వచ్చిన వాళ్ళు) మెచ్చుకున్నారట. నన్నయ, తిక్కనాదుల కాలంలో వాళ్ళను ఆ దేశంలోనే మెచ్చుకునే వారనీ, ఈ కాలంలో కవుల్ని మన దేశంలో మెచ్చుకున్నా మెచ్చుకోక పోయినా, విదేశాల్లో మెచ్చుకుంటున్నారనీ, భవభూతి మాటలు ఈ నాటికి నిజం అయ్యాయనీ, వామనమూర్తిగారి సన్మాన సభలో, ఆయనే

పిల్ల తండ్రి : పిల్లనిచ్చి పైగా మీ గడిగినంత కట్నం ఎందుకు ఇవ్వాలి ?

కాబోయే వియ్యంకుడు : మా అబ్బాయికి వంటా-వార్పూ వచ్చు. సంగీతంలో ప్రవేశం ఉంది. కాబట్టి...

ఎ. కృష్ణయ్య (తిరుపతి)

చెప్పారు. ఆయన కవిత్వం గురించి ఆయనకు గొప్ప అభిప్రాయం ఉంది. దుర్గయ్యగారు ఆయన్ని కూడా అభిమానించి, అప్పుడప్పుడు సాయం చేస్తూంటారు.

"అయ్యా కవిగారూ ! మీరు పద్యరత్నాల్ని తయారుగా ఉంచుకోవాలి. ఇక అట్టే కాలం లేదు." అన్నాడు ప్రసాద్ బిళ్ళలు మార్చుకుంటూ.

"ఏమిటీ ? అంతవరకూ వచ్చిందీ ! అయితే నేను ఆశువుగా పద్యాలు చెప్పేస్తాను. ఈ సారి పద్యాల బదులు గేయాలు చెప్పేస్తాను"

"అయం ముహూర్తస్సుముహూర్తః" అని బుచ్చిశాస్త్రి అంటుంటే, గిరిబాబు "అదేమిటండోయ్, పెళ్ళి కూతురు లేకుండా మంత్రాలు ప్రారంభిస్తున్నారు." అన్నాడు నాగలింగం. "అదెంత సేపండీ, ప్రసాద్‌గారు తల్చుకుంటే, పెళ్ళి కూతుర్ని రేపీపాటికి ఇక్కడికి పిల్చుకు రాగలరు. ఏమంటారు ?" అన్నాడు ప్రసాద్ వైపు చూస్తూ. అతనికి నలభై ఏళ్ళుంటాయి. పంచె, లాల్చీ వేస్తాడు. కాస్త స్థితి పరుడు. మొహంలో చిరునవ్వు ఎప్పుడూ ఉంటుంది.

"అదీ నిజమేనండీ. వాళ్ళ తలిదండ్రులు ఒప్పుకోని పక్షంలో, ఇక్కడే ఒకసారి అన్ని ఏర్పాటులూ చేసి, ఆ తతంగం పూర్తి చేస్తే సరి. పురోహితుడి కోసం వెదుక్కోనక్కర లేదుకదా" అన్నాడు ప్రసాద్.

"అసలింతకీ ఆ అమ్మాయి ఒప్పుకుందా ?" అని సందేహం వెలిబుచ్చాడు గిరిబాబు. ప్రసాద్ లాంటి ఊరూ, పేరూ లేని వ్యక్తిని ఏం చూసి కమల ప్రేమిస్తోందో ఆయనకు బోధ పడలేదు.

"ఆ ! ఇవాళ ఆ విషయం పూర్తిగా తేల్చేసింది. తలిదండ్రులకు ఇష్టం లేకపోయినా సరే తను మాత్రం నన్ను వివాహం చేసుకుని తీరుతానంది. తనే వాళ్ళనాన్నగారితో మాట్లాడి వివాహం నిశ్చయమయ్యేటట్లు చేస్తానంది" అని ప్రసాద్ చెప్తూంటే, గిరిబాబుకి ఎవరో కాలిన ఇనుప చువ్వతో గుండెల మీద వాతలు పెడుతున్నట్టుంది.

"భేష్ ! అయితే మరి అడ్డు లేదు. అదుగో దుర్గయ్యగారు కూడా వచ్చారు. రండి రండి. ఇంక ఆలస్యం చెయ్యకుండా ముక్కలు పంచండి. అన్నట్టు, దుర్గయ్యగారూ, మనం త్వరలోనే పెళ్ళి వారం కాబోతున్నాం." అన్నాడు బుచ్చిశాస్త్రి. దుర్గయ్య "ఏమిటి విశేషం ?" అనగానే, ప్రసాద్, కమల తన తలిదండ్రులతో మాట్లాడి, వారిని వివాహానికి ఒప్పిస్తానందని చెప్పాక, దుర్గయ్య తను పెళ్ళి ఏర్పాట్లన్నీ జరిపిస్తానని చెప్పాడు.

తరువాత అంతా పేకాటకు కూర్చున్నారు. ఆ ఆట పేరు 'బేస్తు'ఆట అనీ, విస్తు రుక్ అనీ కూడా అంటారు. తురుఫ్ చెప్పినవాడు, తను చెయ్యవలసిన పట్లు కన్నా ఒకటి తక్కువచేస్తే బేస్తవుతుంది, ఇంకా తక్కువ పట్లు చేస్తే కుదేలవుతాడు. బేస్తయితే ఆ డబ్బు ఆకట్టే ఉంచి, తరువాత ఆటలో గెల్చిన వాడికిస్తారు, కుదేలయితే, ఆడినవాడు అందరికీ డబ్బు తిప్పిగోవాలి. దుర్గయ్య సాధారణంగా తురుఫ్ చెప్పడు, ఎప్పుడైనా చెప్తాడో, గెల్చితీరాడన్న మాటే. గిరిబాబు సాధారణంగా ఎక్కువ కుదేళ్ళు పెడ్తాడు. పైగా అందరికీ అరువులు పెడ్తాడు. బుచ్చిశాస్త్రికి అరువంటే గిట్టదు. ఆవాళ మొదటి ఆట బుచ్చిశాస్త్రి గెల్చాడు. అందరూ డబ్బులిచ్చేశారు, గిరిబాబు అరువు పెడ్తానని చూశాడు గాని, శాస్త్రి ఒప్పుకోలేదు.

"మా స్కూలు మాష్టర్ల దగ్గరే అంత ఖచ్చితంగా ఉండాలా ? ఇంకా ఆటకు కూర్చున్నామో లేదో, అప్పుడే డబ్బు తియ్యమంటే ఎలాగోయ్ ?"

"నే నిమ్మన్నది నీ డబ్బు కాదయ్యా, నా డబ్బు. ఆటలో నేను గెల్చింది."

"నీతో మాట్లాడలేమయ్యా. మొన్న నువ్వు నాకే మాత్రమో ఇవ్వాలిలా ఉంది. మర్చిపోయావా, ఏమిటి ?"

"నేనేమీ ఇవ్వక్కర లేదు. ఆ మాట కొస్తే, నువ్వే అందరికీ ఇవ్వాలి. ఆఖరికి ఒక పెద్ద కుదేలు పెట్టి లేచిపోయావు గుర్తుందా ?"

"దాని మాట ఇప్పుడెందుకులే. ఇదిగో నేను ముక్కలు కలుపుతున్నాను" అని ముక్కలు కలిపి తురుఫ్ చెప్పాడు గిరిబాబు. ఆ ఆట కుదేలయింది. అతి కష్టం మీద అందరికీ డబ్బులు పంచాడు.

తరువాతి ఆట ప్రసాద్ పిల్చాడు. "అసలు

41 వ పేజీ చూడండి

3-7-1964 శుక్రవారము మొదలు
9-7-1964 గురువారము వరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా వారాంతానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. వ్యాపారంలో మీరు అనుకొన్న పనులు చురుకుగా సాగడంవలన ఆదాయం పెరుగుతుంది. వృత్తి ఉద్యోగాల్లో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. మీరు చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలు వారాంతంలో చేయడం మంచిది. మీకు రావలసిన డబ్బు సకాలానికి అందుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు మొత్తంమీద సంతృప్తికరంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో పెద్ద మార్పులు రావు. వారం మధ్యలో ప్రయాణ సూచనలు ఉన్నాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు. విలువైన వస్తువులు కొంటారు.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.)

ఈ వారం గత వారం కంటె బాగా ఉన్నా ఏ వ్యవహారమూ పూర్తిగా నెరవేరే వరకూ నమ్మడానికి వీలులేదు. వ్యాపారంలో పెద్ద మార్పులు రావు. అధికారులవలన జరుగవలసిన పనులు కొంచెం శ్రమమీద నెరవేరతాయి. వృత్తి ఉద్యోగాలు సామాన్యంగా ఉంటాయి. వృత్తిలో అనవసరమైన వ్యయం జరిగే సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు ఇంకా ఒక దారికి రావు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించుటకు కావలసిన అవకాశం లభిస్తుంది. వారం ప్రారంభంలో మీ తాలూకు విలువైన వస్తువులు పోయే ప్రమాదం ఉంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉన్నా బలహీనత కన్పించవచ్చును. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

మిథునం :

(మృగశిర 3, 4 పా ఆర్ద్ర, పునర్వసు, 1, 2, 3 పా.)

ఆర్థికంగా బాగానే ఉంటుంది గాని మొత్తంమీద యీ వారం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చును. వ్యాపారంలో శ్రమకు తగిన ప్రతిఫలం ఉంటుంది గాని పోటీవారితో పోటీ పెరుగుతుంది. వృత్తిలో కొన్ని మార్పులు రాగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో అకారణంగా అపోహలకు గురి కాగల ప్రమాదం ఉంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. ఉష్ణ సంబంధమైన అనారోగ్యం చేయవచ్చును. వారాంతానికి కుటుంబ వ్యవహారాలు చక్కబడతాయి. బంధువుల కార్యాల్లో విజయాన్ని సాధిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు—వారం మధ్య మంచి ఆరోగ్యం బాగా ఉంటుంది. అనవసర వ్యయం జరుగుతుంది. **పుణ్యకార్యాలు చేస్తారు.**

మీ	మే	వృ	మి
చం	గు	కు శు	ర బు
శ	**వారఫలం**	**మహేష్**	
కే			

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ఈ వారం గత వారం కంటే కొంచెం బాగా ఉంటుంది. వ్యాపారంలో ఇదివరకు ఏర్పడిన చిక్కులు క్రమంగా తొలగిపోతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు మొదట అంత బాగా లేకపోయినా మొత్తంమీద ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తి ఉద్యోగాల్లో చెప్పతగిన మార్పులు రావు. స్థిరాస్తి వ్యవహారాల్లో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో, పలుకుబడి కొత్తవారితో పరిచయం లభిస్తాయి. దైవకార్యాలు నిరాటంకంగా నెరవేరతాయి.

స్త్రీలకు—ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగ ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అన్నివిధాలా అనుకూలమైన సమయం. వ్యాపారంలో అన్ని కార్యక్రమాలు మీరు అనుకొన్నట్లుగా నెరవేరి లాభం కలుగుతుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాల విషయంలో పట్టుదల చూపడానికి తగిన సమయం. వృత్తి ఉద్యోగాల్లో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. డబ్బు యిచ్చి పుచ్చుకోవడాల్లో కొన్ని తగాదాలు రాగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా శరీర శ్రమతో కూడిన వ్యవహారాలు మంచివి కావు. సాంఘిక వ్యవహారాల్లో మీ స్థానాన్ని నిలబెట్టుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో ఉన్న చిక్కులు క్రమంగా తొలగిపోతాయి.

కన్య :

(ఉత్తర 2, 3 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఈ వారం సామాన్యంగా ఉంటుంది. వ్యాపారంలో యింతవరకూ మీకు తోడ్పాటుగా ఉన్న వ్యక్తులు కొంతమంది తటస్థంగా ఉండిపోవడం వలన మీకు వూహించని చిక్కులు రావచ్చును. ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది. వృత్తి ఉద్యోగాల్లో **మెప్పుకురాని శ్రమ పొందవలసి వస్తుంది. మీకు** సంబంధించిన విషయాల్లో మీరు చిక్కుకోవడం తటస్థించవచ్చును. వృత్తి రీత్యా చేయవలసిన ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. కోర్టు వ్యవహారాల్లో వ్యతిరేకత కన్పించగల సూచనలు ఉన్నాయి. వార ప్రారంభంలో అనారోగ్యం చేయవచ్చును. రాజకీయాల్లో శ్రమమీద విజయాన్ని సాధిస్తారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు నిరాటంకంగా నెరవేరతాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

—ఈ వారము ధరలు—

ధాన్యం ధర నిలకడగా ఉంటుంది. అపరాల ధరల్లో పెద్ద మార్పులు రావు గాని కొంచెం తగ్గే సూచనలు ఉన్నాయి. బెల్లం ధర స్వల్పంగా పెరుగుతుంది. నువ్వులు, మానె ధరల్లో ఒడుదుడుకులు రావచ్చును. వస్త్రాల ధరలు కొంచెం తగ్గుతాయి.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

విశేషమైన ప్రయోజనాన్ని మీరు సాధించలేక పోయినా, మొత్తం మీద ఈ వారం బాగా ఉంటుంది. వ్యాపారంలో మీరు ఇంతవరకు చేస్తున్న కృషి వారాంతంలో ఫలించవచ్చును. నూతన వ్యాపారాల్లో స్వల్ప ధనలాభం కలుగుతుంది. వృత్తి ఉద్యోగాల్లో అనిశ్చిత పరిస్థితి తొలగిపోయి భవిష్యదభివృద్ధికి మార్గం దొరుకుతుంది. ఆరోగ్య విషయంలో శ్రద్ధ చాలా అవసరం. వారాంతంలో మానసిక ఆందోళన కలగవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చినా అన్ని కార్యక్రమాలు నిరాటంకంగా సాగిపోతాయి. ప్రేమ వ్యవహారాల్లో కొన్ని చిక్కులు రావచ్చును.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. బంధుమిత్రుల సమావేశాల్లో పాల్గొంటారు.

వృశ్చికం :

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారం సామాన్యంగా ఉంటుంది. వ్యాపారం గత వారంలో కంటే బాగా ఉంటుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల కంటే స్వంతంగా చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మీరు ఇదివరకు ప్రయత్నం చేసిన ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వృత్తి ఉద్యోగాల్లో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఇదివరకు మీ యెడల ముభావంగా ఉన్న వారు కూడా మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. స్థిరాస్తి వ్యవహారాల్లో అంత ప్రోత్సాహం ఉండదు. ఆరోగ్యం అంత బాగా ఉండక పోవచ్చును. కుటుంబ వ్యవహారాలు ఇంకా ఒక దారికి రావు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు కొంచెం శ్రమ**మీద నెరవేరతాయి.**

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం మొత్తం మీద అంత బాగా ఉండదు. మీరు ప్రయత్నం చేసిన ప్రతి వ్యవహారంలోను యేవో చికాకులు యేర్పడి, నిరాశ చెందిన తర్వాత గాని, కార్యసిద్ధిని పొందలేరు. మీ ఆలోచనలు మీ వ్యవహారాల్లో కంటే ఇతరులకు బాగా ఉపకరిస్తాయి. వ్యాపారం సామాన్యంగా ఉంటుంది. స్వల్ప వ్యవహారాలకు కూడా ప్రయాస పొందవలసి వస్తుంది. వృత్తి ఉద్యోగాల్లో మీకు ఇంతవరకు అనుకూలంగా ఉన్న వారు కూడా వ్యతిరేకులతో చేరడం వలన కొంత ఆందోళన కలగవచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు. సంతానానికి సౌఖ్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాలు చక్క దిద్దగల్గుతారు. అలంకార వస్తువులు కొంటారు.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

గడచిన కొద్ది వారాలకంటే ఈ వారం బాగా ఉంటుంది. వ్యాపారంలో కొత్తవారి పరిచయం వల్ల లాభం కలుగుతుంది. ఇంతవరకు మీరు నిర్లక్ష్యం చేసిన వ్యవహారాలకు ప్రాముఖ్యత వస్తుంది. రావలసిన డబ్బు కాలానికి అందడం వలన అన్ని వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తి ఉద్యోగాలు అనుకూలంగా ఉంటాయి. ఇంత వరకు మీ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కావచ్చును. సిరాస్తి వ్యవహారాల్లో ఉన్న అనిశ్చిత పరిస్థితి తొలగి పోతుంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో కొన్ని మార్పులు రావచ్చును. కుటుంబంలో సంతోషం, వినోద కార్యక్రమాలు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1,2,3 పా.)

ఈ వారం కూడా గత వారం వలెనే ఉంటుంది. వ్యాపారంలో క్రమాభివృద్ధిని సాధిస్తారు. అధికారుల వలన జరుగవలసిన పనులు అనాయాసంగా జరిగి లాభం వస్తుంది. భారీ ఎత్తున చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తి ఉద్యోగాలు కూడా బాగా ఉంటాయి. మీరు అనుకోకుండా వృత్తి ఉద్యోగాల్లో కొన్ని మార్పులు రాగల సూచనలు ఉన్నాయి. వాటివల్ల ప్రస్తుతం ప్రయోజనం లేక పోయినా మున్ముందు బాగా ఉంటుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. వారం ప్రారంభంలో కుటుంబ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. సంతానానికి అనారోగ్య సూచనలు ఉన్నాయి.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

సాహసించి యే వ్యవహారమూ చేయడానికి వీలులేని సమయం. వృత్తి వ్యాపారాలు పైకి ప్రశాంతంగా కన్పించినా యే మాత్రం యేమరు పాటు చూపినా నష్టం తప్పదు. వ్యాపారంలో భారీ ప్రయత్నాలు అంతగా రాణించవు. భాగస్వాములతో భేదాభిప్రాయాలు రావడం వలన కొన్ని వ్యవహారాలు నిలిచి పోవచ్చును. ఉద్యోగం సామాన్యంగా ఉంటుంది. వారం మధ్య నుంచి యేదో ఒక డబ్బు అందుతుండడం వలన ఇబ్బంది లేకుండా గడచి పోతుంది. బంధు వ్యవహారాల్లో మీరు యెంత శ్రమపడినా నిష్ఫలమే రావచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో పెద్ద మార్పులు రావు.

స్త్రీలకు— ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. అధిక వ్యయం చేస్తారు. దూరపు బంధువులను కల్సుకొంటారు. ★

జన్మదినఫలం

జూలై-3

ఈ సంవత్సరం మొత్తం మీద బాగానే ఉంటుంది. గత సంవత్సరంనుంచి ప్రయత్నంచేస్తున్న వ్యవహారాలు ఈ సంవత్సరం ఫలోన్ముఖం అవుతాయి. వ్యాపారంలో యేర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోయి భవిష్యత్తు మీద విశ్వాసం యేర్పడుతుంది. వృత్తి ఉద్యోగాలు అనుకూలంగా ఉంటాయి. పలుకుబడి, ఉన్నత స్థానము లభించ గల సూచనలు ఉన్నాయి. ఆర్థికంగా గత సంవత్సరం కంటే బాగా ఉన్నా ముందు వెనుకలు చూడకుండా యే వ్యవహారమూ ప్రారంభించడం మంచిది కాదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో కొత్త చిక్కులు రావచ్చును. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంతానానికి స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కాగలరు.

జూలై -4

ఈ సంవత్సరం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వ్యాపారస్థులకు సంవత్సరం మధ్యలో ఆకస్మిక ధనలాభం కలిగే సూచనలు ఉన్నాయి. వృత్తి ఉద్యోగాల్లో ఆదాయం పెరుగుతుంది. కొంత మంది మిత్రుల తోడ్పాటు వలన ఇంతవరకు మీరు వూహించని వ్యవహారాల్లో విజయాన్ని సాధిస్తారు. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కావచ్చును. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు కొంచెం శ్రమమీదనే నెరవేరతాయి. రాజకీయాల్లో వెంటనే అనుకూలత కన్పించక పోయినా మున్ముందు యోచించుటకు కావలసిన పరిస్థితి యేర్పడవచ్చును. దూర ప్రయాణాలు చేస్తారు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగల సూచనలు ఉన్నాయి.

జూలై -5

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బాగా ఉంటుంది. వ్యాపారంలో శ్రమ పెరిగినా ఆదాయం కూడా పెరుగుతుంది. అధికారుల వలన జరుగవలసిన పనులు నెరవేరగల సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు క్రమంగా అనుకూల పడతాయి. ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రావడం వలన ఇబ్బంది లేకుండా గడచి పోతుంది. వృత్తి ఉద్యోగాల్లో అనుకూలమైన మార్పులు రావచ్చును కాని విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి సమయం కాదు. ఆరోగ్యం అంత బాగా ఉండదు. కాని మానసిక బలం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు రావచ్చును. అనవసరమైన ఖర్చు చేయవలసిన పరిస్థితి యేర్పడుతుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది. సాహిత్య వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

జూలై -6

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనిపించిన అనుకూలత ఆఖరు వరకు నిలవదు. వ్యాపారంలో ఆకస్మికంగా కొన్ని చిక్కులు రావడం వలన వ్యయప్రయాసలకు గురి కావలసి వస్తుంది. భారీ ఎత్తున చేసే వ్యాపారాలు కొంత కాలం పాటు వాయిదా వేయడం మంచిది. మీకు రావలసిన డబ్బు కూడా చేతికి వచ్చేవరకూ నమ్మడానికి అవకాశం లేదు. వృత్తి ఉద్యోగాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగంలో పై అధికారులతో భేదాభిప్రాయాలు రావచ్చును. పట్టుదలలకు దిగడం వలన ప్రయాస తప్ప ప్రయోజనం ఉండదు. సంవత్సరం అంతటా యేదో ఒక స్వల్ప అనారోగ్యం చేస్తూ ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అనవసరమైన హడావుడి తప్ప అభివృద్ధి అంతగా కన్పించదు. రాజకీయాలు అనుకూలంగా ఉంటాయి కాని యేమాత్రం యేమరుపాటు చూపినా పరాజయ ప్రమాదం ఉంది. విద్యార్థులు శ్రద్ధగా చదవడం మంచిది.

జన్మదినఫలం

జూలై-7

అప్పుడప్పుడు కొన్ని చికాకులు కలిగినా మొత్తం మీద ఈ సంవత్సరం బాగానే ఉండవచ్చును. వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధిస్తారు. ఆర్థికంగా వచ్చే ఒడుదుడుకుల వలన లాభం వచ్చే వ్యవహారాల్ని కూడా నెరవేర్చలేని పరిస్థితి యేర్పడవచ్చును. ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది. వృత్తి రీత్యా ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగస్థులు అనుకూలమైన స్థానమునకు మార్చబడవచ్చును. కొంత మంది సన్నిహితులతో భేదాభిప్రాయాలు కలగడం వలన మానసిక శాంతికి భంగం యేర్పడుతుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్యం లభిస్తుంది. విలువైన వస్తువులు కొంటారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు వర్తక వ్యాపారస్థులకు అనుకూలమైన కాలం.

జూలై-8

ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా సంవత్సరాంతానికి సంతృప్తికరమైన పరిస్థితి యేర్పడుతుంది. మీ ప్రయత్నం విశేషంగా లేకుండానే వృత్తి వ్యాపారాల్లో అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల కంటే స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యాపారాలు అంత ప్రోత్సాహకరంగా ఉండవు. సంవత్సరం మధ్యలో కొన్ని చికాకులు యేర్పడి క్రమంగా తగ్గుతాయి. వృత్తికి సంబంధించిన విద్యలో ఉత్తీర్ణులు కాగలరు. ఉద్యోగంలో అధికారుల ఆదరణ లభిస్తుంది. ఆదాయం కూడా పెరుగుతుంది. మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది గాని సంతానానికి అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో పెద్ద మార్పులురావు. సాంఘిక వ్యవహారాల్లో పలుకుబడి పెరుగుతుంది. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

జూలై-9

ఈ సంవత్సరం చిత్రంగా ఉంటుంది. ఎప్పుడూ పది మందితో కలిసి తిరగడం అందరిచేతా ఓహో అనిపించుకోవడం జరుగుతుంది కాని ఆర్థికంగా అంత ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సంవత్సరాంతంలో బాగా ఉంటాయి. వృత్తి ఉద్యోగాల్లో మీ అభిప్రాయాలను అమలు జరపడానికి అవకాశం లభిస్తుంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు రావచ్చును. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కొంత మంది బంధువుల మూలంగా కుటుంబంలో భేదాభిప్రాయాలు రావచ్చును. రాజకీయాల్లో పలుకుబడి బాధ్యతా పెరిగే సూచనలు ఉన్నాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేస్తారు. ప్రేమ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యార్థులకు ఏప్రిల్ పరీక్షలు అనుకూలంగా ఉంటాయి. ★

17 ఏళ్ళ కుర్రాడికి కాన్పు: డాక్టర్ల వివరణ ఆశ్చర్యం!



బిడ్డను తీసిన భాగం కుట్టినట్లు ఫొటోలో మచ్చ ద్వారా తెలుస్తోంది. శస్త్ర చికిత్స ప్రమాద భరితమే అయినా అబ్బాయి కోలుకొంటున్నాడు.

ఒక 17 సంవత్సరాల కుర్రాడికి పాపాయి పుట్టాడు. 3 పవున్ల, 15 అవున్సులు బరువు కల పాపాయి, ప్రాణం మాత్రం దక్కలేదు. అసలు శిశువును ఆపరేషన్ చేసి బయటికి తీయవలసి వచ్చింది.

పురుడు పోసుకున్న అబ్బాయి పేరు జీన్—జాక్వెస్ లారెంట్. పారిస్‌లోని 'రూ గుటెన్‌బర్గ్' (వీధి) లో ఉంటాడు. అతని ఆరోగ్యం (ఈ సంఘటన జరిగినప్పటికి) సంతృప్తికరంగానే ఉందిట.

పుట్టిన పాప జీన్ జాక్వెస్‌కి (కవల) తమ్ముడు అయి ఉండాలని డాక్టర్ల అభిప్రాయం. శిశువు 9 అంగుళాల పొడవు ఉన్నాడు. ఎముకలు, పేగులు, జుట్టు—చివరికి ఒక పన్ను !—కూడా ఉన్నాయి.

కవల పిల్లవాడుగా పుట్టవలసిన శిశువు జీన్ జాక్వెస్ ఊపిరితిత్తిలో ఎదిగాడని అంటారు.

కొంతకాలం ఎదిగి అలాగే 17 సంవత్సరాలు అన్న శరీరంలో ఉండి పోయాడన్నమాట తమ్ముడు! కొంతకాలం కింద జీన్ జాక్వెస్ రొమ్ములో నొప్పిగా ఉందని చెప్పటంతో పరీక్షలు జరిపారు—నిజం బయటపడింది.

ఒక గొప్ప బ్రిటిష్ వైద్యుడు అన్నాడు : "పిండం ఇలా అభివృద్ధి అవటం ఆశ్చర్యంగానే ఉంది. నిజానికి ఇదొక రకం 'సయామీస్ జంట'—సాధారణంగా సయామీస్ కవలలు కలిసి పుడతారు కాని, వారి చర్మాలు మాత్రం కొన్ని చోట్ల కలిసి ఉంటాయి."

జీన్ జాక్వెస్ బాధగా ఉందనగానే డాక్టర్లు గుండెజబ్బు అయిఉంటుందని అనుమానించారు. ఎక్స్‌రేలు తీశారు. క్షయ అన్నారు కొందరు. ఆపరేషన్ చెయ్యటానికి నిశ్చయించారు.

'బూసికో' ఆస్పత్రిలో చేర్పించారు. 1 గంట, 45 నిముషాలు పట్టింది ఆపరేషన్ చెయ్యటానికి.

పేషంటు కుడివైపు కోసి తెరిచారు. కుడి ఊపిరితిత్తిలో చిన్న శిశువు దొరికాడు. శిశువు పూర్తిగా ఎదగలేదు కాని పెరుగుతూనే ఉన్నాడని నిపుణుల అభిప్రాయం.

అది అతి సున్నితమైన ఆపరేషన్, కాని విజయవంతంగా జరిగింది. జీన్ జాక్వెస్ నిజంగా పురుడు పోసుకున్నాడు !

తల్లి మాడం లారెంట్‌కి పారిస్ రేడియో స్టేషన్‌లో ఉద్యోగం ఆమెతో డాక్టర్లు అన్నారు : "పదిహేడు సంవత్సరాల క్రితం మీకు కుమారుడు కలిగాడు. అసలు మీకు కవలపిల్లలు పుట్టవలసినది.

"కాని రెండవ శిశువు జీన్ జాక్వెస్ ఊపిరితిత్తిలో ఎదిగాడు. అందుకనే ఇన్ని రోజులు బ్రతికాడు. మరొక భాగంలో అయితే ఇంత అవకాశం ఉండేది కాదు.

"పిండం ఇలగా అభివృద్ధి అయి ఉండటం ఆశ్చర్యమే ! అసలు, 3 పవున్లు, 15 అవున్సుల శిశువు మామూలుగా పుట్టినట్లయితే జీవించవచ్చు"

శస్త్రచికిత్స చేసిన వ్యక్తి పేరు ప్రొఫెసర్ ఆంద్రెమేయర్. ఆయన అన్నాడు : "ఇటువంటివి చాలా అరుదు. మగవారిలో మరొక పిండం ఉండటం మరీ అరుదు.

"స్త్రీల విషయంలో జరగవచ్చు కాని అదీ అరుదే.

"మాకు చాలా ఆశ్చర్యం కలిగించిన విషయం శిశువు పరిమాణాలు. పెద్దబ్బాయితోబాటే ఎదిగి ఉండాలి.

"అదీ కాక, జుట్టూ, పన్ను ఉండటం కూడా ఆశ్చర్యమే ...." అన్నారు ఆయన.

ఈ వైద్యుల వ్యాఖ్యానాలని పట్టించుకొనలేదు జీన్ జాక్వెస్.

"నా దేహంలోనుంచి తీసిన ఆ ప్రాణిని చూడగానే అనుకున్నాను—'ఈ శిశువుకీ నా వయస్సేనా, అని నా కవల కదా !' ...."

జీన్ జాక్వెస్ ఒక పారిశ్రామిక విద్యాసంస్థలో విద్యాభ్యాసం చేస్తున్నాడు. త్వరలో మళ్లీ పాఠాలలో మునిగిపోతాడు.

అతని తలిదండ్రులు విడాకులు పుచ్చుకున్నారు కాని జీన్ జాక్వెస్ కాన్పుతో ఇద్దరూ తిరిగి సంతోషంగా కలుసుకున్నారు. ★



అందం వెనుక

అరిగే రామారావు



"అయితే ఇవాళ కూడా ఆమె నిన్ను చూచి నవ్వేసి కిటికీ తలుపులుమూసుకుందన్న మాట!" అని పతి సిగరెట్టు పొగను విలాసంగా ఊదుతూ కుర్చీలోకి వెనక్కి జారగిల పడి నా వంక చూచి నవ్వాడు.

పతి నవ్వు చూడగానే నాకు ఒళ్ళు మండుకు వచ్చింది. నేనింత సీరియస్‌గా చెప్పుతున్న విషయాన్ని ఇంత తేలిగ్గా తీసికుంటాడేం? నన్నర్థం చేసుకోడేమిటి? అసలే పరాభవాగ్నిలో కాలిపోతున్న నన్ను పతి నవ్వులోని హేళన మరింతగా బాధ పెట్టింది.

నేను మొగం ముడ్చుకుని మాటాడకుండా కూర్చున్నాను. పతి సిగరెట్టు దమ్ము గట్టిగా పీలుస్తూ నావంక సూటిగా చూచి ఇలా అడిగాడు:

"అయితే రాము నిన్నొక విషయం సూటిగా అడుగుతాను సమాధానం చెప్పుతావా?"

ఏమిటన్నట్టు తల ఎత్తి అతని వంక చూశాను.

"నీవు ఆమెను ప్రేమిస్తున్నావా?"

ఈ ప్రశ్న నాకెంతో అసందర్భంగా తోచింది. నేనామెను ప్రేమించటమేమిటి? అందునా ఆమె లాటి అనాకారినా నేను ప్రేమించటం? నేను ఈ ఊరొచ్చిన ఈ పదిహేను రోజుల్లోను నేను కనిపించి

నప్పుడల్లా ఆమె కంగ్రాండించి వున్నేసి పోతున్నది. నన్ను చూడగానే అంతవరకు కిటికీ దగ్గర కూర్చుని ఉండేదల్లా వున్నేసి తలుపులు మూసుకుంటుంది. నేను ఏమీ చేయకుండానే అసలు ఆమె వంక చూడకుండానే నన్ను చూడగానే వున్నేసి తలుపులు బాదుకునే ఆమెను నీవు ప్రేమిస్తున్నావా అని పతి అడగటం నాకు నవ్వును కూడా కలిగించింది.

నేను నవ్వుతూ పతి అడిగిన ప్రశ్నకు, 'లేదు' అని సమాధానం చెప్పాను.

'నవ్వటం కాదు రాము. సీరియస్‌గా అడుగుతున్నాను. నిజం చెప్పు.' పతి గట్టిగా అడిగాడు.

నేనంతకంటె గట్టిగా సమాధానమిచ్చాను.

'నేనూ సీరియస్‌గానే చెప్పుతున్నాను. ఆమెను ప్రేమించటం లేదు. ప్రేమించక ప్రేమించక ఆమె లాంటిదాన్నే ప్రేమించాలా. అసలామెను నేను ప్రేమిస్తానని ఎందుకనుగుతున్నావు? ఆమెలాంటి అనాకారిని ప్రేమించేటంత స్థాయికి నేను దిగిపోలేదు, దిగి పోను కూడాను.'

పతి గట్టిగా వళ్ళు విరచుకుని ఆవులిస్తూ ఇలా అన్నాడు: 'అయితే ఆమె సంగతి పట్టించుకోనాకు. అసలామెను కేర్ చెయ్యనాకు.'

''అదేమిటి? పట్టించుకోకుండా ఎలా ఊరుకోమంటావు. ఆమె నన్ను చూసి వున్నేసి తలుపులు మూసుకుంటుంటే అసలామెను నేనేం చేశానని అలా చీదరించుకోవటం? నన్నేక వుల్చాగాడి క్రింద జమ కట్టిందేమో... దవుడి పెధవననుకుంటుందేమో. ఒక ఆడది నన్నిలా అన్యాయంగా అసహ్యించుకుంటే నేను సహించ లేను—''

'ఏం చేస్తావ్?'

'ఏం చేస్తానా? బుద్ధి చెప్పుతాను, అవసరమయితే నలుగురి చేతా చెప్పిస్తాను.'

పతి పకపక నవ్వాడు. అతని వంక నేను కోపంగా చూశాను.

'నీవు ఈ బిల్డింగ్‌కు వచ్చి పదిహేను రోజులు కూడా దాటలేదు. అవునా? ఈ బిల్డింగ్‌లో నీవూ నేనే కాకుండా చాలా మంది చాలా కాలంగా ఉంటున్న వాళ్ళున్నారు—నీవు అర్థం లేని ఆవేశంలో ఒక విషయాన్ని మర్చి పోతున్నావు. ఆమె నిన్నే కాదు ఎవరిని చూసినా ఇలాగే చీదరించుకుంటుంది. అసహ్యించుకుంటుంది. ఇక్కడున్న వాళ్ళంతా ఆఖరికి నాతో కూడ మొదట్లో నీలాగె ఆవేశపడ్డవాళ్ళమే! ఏమేమో చేద్దామనుకున్నాం. తర్వాత ఆమెనొక పిచ్చి దానిలాగ జమకట్టివూరుకున్నాం. ఆమె ఏమన్నా పట్టించుకోవటం మానివేశాం. అసలు ఈ బిల్డింగ్‌కు ఎదురు మేడలో ఆమె అనే ఆమె ఒకత్తె వున్నదనే విషయాన్ని కూడ మర్చి పోయాం. నీవు ఈ బిల్డింగ్‌కు క్రొత్త వాడివి కాబట్టి కాస్త మొదట్లో కంగారు పడుతున్నావు.... అంతే—'

''మీ అందరి సంగతి ఏమో నాకు తెలియదు గాని నేను మాత్రం ఒక ఆడది అందునా ఆమె లాంటిది నన్నిలా అసహ్యించుకోవటాన్ని సహించలేను, నాకు సెన్సిటివ్‌నెస్ ఎక్కువ—'' అన్నాను.

పతి నవ్వి వూరుకున్నాడు. ఇందాక ఆపిన నవలను తాపీగా చదువుకుంటూ కూర్చున్నాడు. నా మాటలన్నీ, నన్ను లెక్క చెయ్యకుండా అలా నవల చదువుకుంటూ కూర్చున్న పతిని చూడగానే నాకెక్కడిలేని కోపం వచ్చింది. నా కోపాన్ని అణచుకోవటానికి అటూ ఇటూ పచార్లు చెయ్యటం మొదలు పెట్టాను.

....సాయింకాలపు ఆకాశంలో నీలిపు నాగులు కట్టి పారుతుంది. కనక దుర్గ గుడి గట్టు మీద ఒక తెల్లటి మేఘం బరువుగా కదులుతుంది. ఆ వీధిలో ఉన్న శివాలయంలో గంట మ్రోగింది. ఏదో పేరు తెలియని పిట్టల గుంపొకటి కిచకిచ మంటూ మా డాబా మీదుగా ఎగురుతూ పోయింది. ప్రకృతి అంతా ఆహ్లాదకరంగా ఉంది. కాని నాలో మాత్రం అలజడి, అవమానాగ్ని సెగలు... ఈ అమ్మాయి తన అందానికి తోడు నన్ను అసహ్యించుకునే పాటిదా? తన అందం ముందు నా అందం పట్టకుండా ఉందా! నా ఈ పాతికేళ్ళల్లో, నాచేత ఆకర్షితమైన అమ్మాయిలున్నారు కాని, నన్నిలా అసహ్యించుకునే వాళ్ళు ఎవరూ లేరు. అకస్మాత్ ఈమె నన్ను చూసి ఛీదరించుకునేదా?

...ఇలా ఆలోచిస్తూ ఎదురు డాబా వంక చూశాను. ఎవరో గబగబా మెట్లు దిగి పోతున్నారు. ఎవరో ఏమిటి? ఆమే! పొట్టిగా, నల్లగా, ఈకలు పడేసిన పిట్టలాగా చిటుకు చిటుకు మంటూ మెట్లు దిగుతుంది. డాబా పయికి రాబోయి నన్ను చూసి వెళ్ళి పోతుందన్న మాట. మళ్ళీ నాలో కోపం పురులు విప్పుకుంది, నాలోని సెన్సిటివ్‌నెస్ గజగజ వణికింది. నా మొగం నల్లగా మాడిపోయింది.

పతి నావంక చూసి నవ్వుతున్నాడు. ఆమెరావటం వెళ్ళటం, నా మొగం మాడటం ఇదంతా చూశా డన్న మాట!

క్రాస్‌వర్డ్ పజిల్ లాగా ఉన్న ఈ సమస్యను ఎక్కడికక్కడ తెగగొట్టాలి. నా సందేహ నివృత్తి చేసుకున్న తర్వాత గాని ఆమె కెలా బుద్ధి చెప్పాలో ఆలోచించాలి. కుర్చీని పతికి దగ్గరగా లాక్కుని కూర్చున్నాను.

'అయితే పతి నా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పు? ఆమె ఇలా మొగవాణ్ని చూడగానే పారిపోవటానికి అసహ్యించుకోవటానికి, కారణ మేమిటంటావు? పిచ్చిదా? గతంలో ప్రేమలో దగా పడిందా? లేకపోతే, అవతలి వాళ్ళను ఆకర్షించటానికి ఇదొక మార్గమా?' అని అడిగాను.

పతి నవ్వాడు. సిగరెట్టు ముట్టించాడు.

'ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్స్' అంటారే—ఆ బాపతన్న మాట! తను అందకత్తెను కాదనే విషయం ఆమెకు తెలుసు. నిజానికి ఆమె పెద్ద అందకత్తె కాకపోయినా మరీ కురూపి కాదు. అవునా ... నేను అందకత్తెను కాను. కురూపిని. నాలో మొగవారిని ఆకర్షించే హంగులేమీ లేవు. నేను ఎవరికీ పనికిరాను. అందరూ నన్ను అసహ్యించుకుంటారు. అందరూ తననొక శత్రువును చూసినట్లు చూస్తారు....ఇలాంటి ఇన్‌ఫీరియారిటీ భావాలు ఎలాగో ఆమెలో మొదట్నుంచి తావు చేసుకున్నాయి. ఎవరయినా తనను చూసి అసహ్యించుకునే ముందు తానే ముందుగా వాళ్ళను అసహ్యించుకుంటే, ఎదుటి వాళ్ళను తన విరోధులుగా చూస్తే—తనలోని అశక్తతను, లోపాలను, అందవిహీనతను బయటకు పడ నీయకుండా దాచుకోవచ్చును. అప్పుడు ఎదుటి వాళ్ళదే పరాజయం. తనదే విజయం! ఇలా ఆమె మొదట్నుంచి మొగవారంటే విపరీతమైన ద్వేషాన్ని పెంచుకుంది. అందర్నీ అసహ్యించుకోవటం నేర్చుకుంది......'

ఆ రాత్రి హోటల్లో భోజనం చేసి వస్తూ పతి చెప్పిన మాటలను గురించి ఆలోచించాను. ఆ రాత్రే కాదు ఎన్నో రాత్రుళ్ళు ఆలోచించాను. ఆలోచించగా ఆలోచించగా పతి చెప్పిన విషయమే నిజమనిపించింది. ఇది ఆమెలో తావు చేసుకున్న ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్స్—అంతేగాని, నేనంతకు ముందు అనుకున్నట్లుగా ప్రేమించి మోసపోవటం కాదనిపించింది.... ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్స్‌ను నేనెంతగా ద్వేషించానో చెప్పలేను. ఇది మనుష్యుల్లో ఉండే ఒకానొక బలహీనత. ఈ బలహీనతలో బాధపడే వాళ్ళను చూస్తే నాకెంతో జాలి, సానుభూతి, ఒక విధంగా కోపం కూడాను. యాంత్రికంగా మారిపోయిన నేటి లోకంలో, ఒకరిని గురించి అందులో మరల్లాగా మారి పోయిన మనుష్య సమాజంలో ఆలోచించటానికి మరొకరికి తీరికలేదని ఈ స్పీడ్ నాగరికతలో ఎవరి బ్రతుకులు వారు బ్రతుకుతున్న ఈ సంఘంలో ఒక వ్యక్తి తనను గురించి ఇతరులు ఏమేమో అనుకుంటారని ఊహించుకుంటూ ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్స్‌లో జీవితాన్ని నరకప్రాయం చేసుకోవటం చాలా జాలి గొల్పే విషయం... ఆమె విషయంలో ఒక జాలి నరం నాలో ఎక్కడో సన్నగా కదిలింది.

ఒక రోజు మధ్యాహ్నం. ఆ రోజు ఆదివారం అనుకుంటాను. నేనేదో నవల చదువుకుంటూ రూంలో పడుకున్నాను. ఎదురు మేడలోంచి పెద్దగా కేకలు వినిపిస్తున్నాయి. బయటకి వచ్చి చూశాను. ఇంటి యజమాని గట్టిగా అరుస్తున్నాడు. కారణమేమిటో నాకు బోధపడలేదు. ఆ సాయంత్రం మా పనిమనిషిని అడిగితే ఈ విషయం చెప్పింది. ఆమెకు అన్నయ్య ఒకడున్నాడు. అతడొక తలతిక్క రాయుడు. అతడు తన ఆఫీసులో పని చేస్తున్న అమ్మాయినొకామెను ప్రేమించాడు. ఇద్దరూ పెళ్ళి చేసుకుందామనుకున్నారు. అందరూ ఇష్టపడ్డారు. కాని తండ్రి మాత్రం చెల్లెలు పెళ్ళి కానిదే నీవు ఎలా చేసుకుంటావు, చెల్లి పెళ్ళి అయిన తరువాత నీవు ప్రేమించిన అమ్మాయినే చేసుకోమంటాడు. ఈ చెల్లెలకు పెళ్ళి కాలేదు. అవదు. ఈ కోతి మొగం దాన్ని ఎవడు చేసుకుంటాడు. ఈ జన్మలో దీనికి పెళ్ళి కాదు. ఇక తన ఖర్మ ఇంతేనా. తన పెళ్ళికి అడ్డుగా ఉన్న చెల్లెలంటే ద్వేషం. ఎప్పుడూ ఏదో ఒక మిష పెట్టుకుని ఆమెను సాధిస్తుంటాడు. ఈ ఇంటికి నీవొక శనివి అంటాడు. ఎక్కడికన్నా పొమ్మంటాడు. దేనిలోనైనా దూకి చావమంటాడు. పాపం ఆ అమ్మాయి ఎన్ని మాటలన్నా నిశ్శబ్దంగా భరిస్తుంది. పల్లెత్తి ఒక మాట కూడా అనదు... మధ్యాహ్నం గొడవ అదే!

.... ఈ సంగతి విన్న తర్వాత నాకామె మీద విపరీతమైన జాలి కలిగింది. ఆ రోజునుండి ఆమె ఎడల నాకంతకు ముందున్న ద్వేషం కొస్త కొస్త విరిగి పోవటం మొదలు పెట్టింది. చెల్లెలకు సంబంధాలు చూసి పెళ్ళి చెయ్యలేక తన పెళ్ళి వెనక్కు పోతుందని ఏడ్చే ఆ స్వార్థపరుని మీద నాకెక్కడి లేని కోపం వచ్చింది. పాపం ఆమె తన అందవిహీనతకు తనేం చేస్తుంది? భగవంతుడిచ్చిన అందానికి ఆమె ఏ విధంగా బాధ్యురాలు? ఇంట్లో కూడా అనాదరణే ఎదురవుతే ఇకామె జీవితం మరీ చీకటి కాదా! అసలామెలో ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్స్‌కు

లావు జేసింది ఆయింటి వాతావరణమే. ఆమెకు అక్కలు అన్నలు, చెల్లెండ్లు, తమ్ముళ్లు ఉన్నారు. అందరిలోకీ ఆమె దురదృష్టవంతురాలు. చిన్నప్పట్నుంచి ఇక తండ్రి మినహా ఆ యింటితో అఖరికి కన్న తల్లి దగ్గర్నుంచి అందరూ ఆమెను ఈసడించుకునే వాళ్లే! ప్రతి నిముషం ఆమె అంద విహీ

అందం వెనుక

నతను గుర్తు చేస్తారు. హేళన చేస్తారు. దెప్పి పొడుస్తారు. ఏడిపిస్తారు. చిన్నప్పట్నుంచి భయం బయటికి వెళ్ళదు. చదువు అబ్బలేదు. ఎప్పుడూ ఇంట్లో ఏ మూలో కూర్చుంటుంది. ఆమె కనిపిస్తే చాలు ఇంట్లో వాళ్లు కస్సుమంటారు. అందుకని ఆమె ఎవరికీ కనిపించదు. అలా ఆ ఇంట్లో వాళ్లంతా ఆమె బ్రతుకును చీకటిమయం చేశారు. ఆమె మీద వెలుగు పడే ద్వారాలన్నింటినీ తలా ఒకటి మూసివేశారు.

ఆమె విషాదగాథ నా గుండెను లోతుగా కోయటం మొదలుపెట్టింది. ఆమె తలపు చేతనే మనస్సంతా ఆర్ద్రమై పోతుంది. జాలి పెల్లుబుకుతుంది. అయ్యో పాపం అనిపిస్తుంది. ఆమె కేదన్నా సహాయం చెయ్యాలి ? ఎలా చెయ్యాలి ? .... కొన్ని రాత్రుళ్ల దీర్ఘాలోచన తర్వాత ఒక తీర్మానానికి వచ్చాను. ఆమెలోని ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్స్‌ను పూర్తిగా తీసివేయాలి. ఆమెను మామూలు మనిషిగా తయారు చెయ్యాలి. ఆమెకు జీవితంలో అభిరుచి కల్పించాలి. జీవితం మీద, భవిష్యత్తు మీద ఆశలు పెంచుకునేటట్లు, వెలుగులను పంచుకునేటట్లు, ఆసక్తి కలిగించుకునేటట్లు చెయ్యాలి. తనూ ఒక ఆడదనే విషయాన్ని ఆమెకు గుర్తు చెయ్యాలి. తనకూ అందరి ఆడవాళ్లలాగే అందం ఉంది. తన అందంలోనూ ఆకర్షణ ఉంది. మగవాళ్లు తన అందానికి ఆకర్షితులవుతారు. ప్రేమిస్తారు. తనది చీకటి బ్రతుకు కాదు. తన బ్రతుకులోనూ వెన్నెలలు కాస్తాయి, గులాబీలు పూస్తాయి .... ఇంట్లో వాళ్లను, అవసరమయితే బయటివాళ్లను ఎదిరించగల్గే బలాన్ని ఆమె కియ్యాలి. ఆమె బ్రతుకును చీకటిచేస్తూ మూసివేయబడ్డ ద్వారాలన్నింటిని మరల తెరవాలి .... ఇదీ, ఆమెమీద నేను చెయ్యాలనుకుంటున్న ప్రయోగం.

మర్నాటినుంచే ఆమెమీద నా ప్రయోగం మొదలుపెట్టాను.

ఆరోజామె తల చిక్కు తీసుకుంటూ వాళ్ల కిటికీ దగ్గర నిలబడి ఉంది. నేను మా మేడపయిన నిలబడి ఉన్నాను. నన్ను చూసి ఉమ్మేసి కిటికీ తలుపులు బాదుకుని వెళ్లిపోయింది. నేను అలాగే అక్కడే నిలబడి ఉన్నాను. అరగంట గడిచింది. ఆమె ఎందుకనో బాల్కనీలోకి వచ్చింది. నన్ను చూచింది. ఆమె విరబోసుకున్న జుట్టులో ఏవో అందాల్ని చూస్తున్నట్లుగా చూశాను. గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్లిపోయింది. మరో పది నిముషాలకు కిటికీలోంచి తొంగిచూచింది. నేను ఆశగా ఆమెవంక చూశాను. మొగం చిట్లించి ఉమ్మేసి వెళ్లిపోయింది. ఆమె ప్రతి పది నిముషాల కొకసారి కిటికీలోంచో, బాల్కనీలోంచో, వారగా తీసిఉన్న తలుపు సందులోంచో నేనున్నానో లేదో అని చూస్తూనే ఉంది. నేను ఆమెకోసం నిరీక్షిస్తున్నట్లుగా తదేకంగా వాళ్ల మేడవంకే చూస్తూ అలాగే నిలబడి ఉన్నాను. నేనారోజు మూడు గంటల్లో మూడు సిగరెట్టు పెట్లను తగలేస్తూ నిలబడ్డచోట్ల నిలబడ్డట్లే ఉన్నాను.

'ఏరా బ్రదర్, ఇక్కడ కాపు కాశావు ?' అన్నాడు మా పతి. నేను నవ్వి ఊరుకున్నాను.

నేను, ప్రతిరోజూ మామూలుగా ఆమెకు ఇంట్లో పనులన్నీ అయిపోయి తీరిగ్గా ఉండే సమయాలల్లో మా మేడమీద ఆమెకోసం నిలబడి, నట్లు నిలబడుతున్నాను. నేనామె కోసమే అక్కడ నిలబడుతున్నానని ఆమె ఖాయం చేసుకుంది. ఆమెలో క్రమక్రమంగా మార్పు వస్తుంది. ఇది

వరకులాగా ఉమ్మివేయటం, తలుపులు బాదటం మానివేసింది. మొగంలో చిట్లింపులు, చిర్రుబుర్రులు తగ్గిపోయాయి. కిటికీ దగ్గర ఏదో పుస్తకం చదువుతున్నట్లుగా కూర్చుంటుంది. నే నామెవంక చూడనప్పుడు నావంక చూస్తుంది. నేను చూడగానే తలకాయ ప్రక్కకి త్రిప్పుకుని పుస్తకం చదువుతున్నట్లు నటిస్తుంది. మనిషి కూడ ఉల్లాసంగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఇది వరకు ఎప్పుడూ చింపిరి జుట్టుతో ఉండేది ఇప్పుడు రోజూ రెండు పూటలా తల దువ్వుకుని జడ వేసుకుంటుంది. ఆమె జడ చాల పెద్దది. లూజుగా అల్లుకున్న జడను ముందేసుకున్నప్పుడు కుచ్చులాగా చెవుల ప్రక్కగా విప్పుకున్న జుట్టు ఎర్రటి ఆమె చెంపలను కప్పటం—అదొకమాదిరి అందంగా ఉన్నట్లు కనిపిస్తుంది. అప్పుడప్పుడు రెండు జడలు వేసి వాళ్ల దొడ్లో పూచిన గులాబీ పువ్వును పెట్టుకుంటుంది. పెద్ద బొట్టు పెట్టుతుంది. కళ్లకు కాటుక దిద్దుతుంది. మంచి మంచి బట్టలు కట్టుతుంది. ఆమె చక్కగా అలంకరించుకుని ఉన్న రోజున నేను వింతగా, కరువుగా చూస్తున్నట్లు నటిస్తున్నాను. అలా చూసినప్పు డామె సిగ్గుపడుతుంది. తలకాయ ఒక ప్రక్కకు వంచుకుని భుజాలవంక చూస్తుంది .... ఒకరోజు రేడియో పెట్టుకుని రేడియోలో వస్తున్న పాటతోపాటు తాను పాడుతూ నన్ను చూడగానే సిగ్గుపడి పారిపోయింది. ఆ మర్నాటి నుంచి ఆమె కనిపించగానే నేను డైరెక్టుగా నవ్వటం మొదలుపెట్టాను. నేను నవ్వుతున్నందుకు రెండు రోజులు కోపం వచ్చినట్లు నటించింది. కాని, తర్వాత తర్వాత ఆమె కూడ చిరునవ్వు నవ్వటం మొదలుపెట్టింది ....

.... ఆమెలో ఈ మార్పంతా రావటానికి ఒక నెల పట్టింది. దాదాపుగా ఆమెలో నేను ఆశించిన మార్పు వచ్చినట్లే. నా ప్రయోగం సత్ఫలితాలను ఇవ్వటం నాకెంతో ఆనందంగా, తృప్తిగా ఉంది. ఒకవిధంగా గర్వం కూడ కలిగింది. ఆమె ఊహల్లో, వూపిరిలో, కలల్లో నన్నే నిల్పుకుని ఉంటుందన్న జ్ఞానం నా మనస్సులో మెదిలినప్పుడు నేను ఎంతో ఎత్తు ఎదిగినట్లు ఫీలవుతున్నాను. కాని నే నామెను ప్రేమించకుండా ప్రేమిస్తున్నట్లు నటించడం ఆమెను మోసం చేయటమనే విషయం నాకు తట్టేదికాదు. ఈ విషయమంతా తెలిసిన పతి మాత్రం అప్పుడప్పుడు నన్నీ విషయంలో హెచ్చరిస్తూనే ఉన్నాడు. నీ స్వార్థంకోసం ఆమె జీవితంతో ఆటలు ఆడుకోవటం మహా పాపమూ, ద్రోహమూ అంటాడు. ఆమె ఎడల నీకు 'పిటీ' తప్ప ప్రేమ లేదనే విషయం ఆమె తెలుసుకున్ననాడు ఆమె ఏదో అఘాయిత్యం చేస్తుందని నన్ను భయపెడుతూ వచ్చాడు. పతి చెప్పే విషయాలన్నీ నిజమే అయినా ఎందుకనో వాట్ని గురించి ఆలోచించే వాణ్నికాదు. ఇలా ఆలోచించటం మొదలుపెడితే నా కాన్షెన్స్ వేసే ప్రశ్నలకు నావద్ద సమాధానాలు లేవని నాకు తెలుసు. అందుకనే ఆమెను గురించి ఆలోచించటం మానివేశాను. ఆమె నిస్సారంగా వూహించుకుంటున్న ఆమె జీవితంలో ఒక కోర్కెను కలిగించటమే నా ఉద్దేశం. అలా కలిగించానుకూడా. అంతే! అంతకుమించి మరేమీ లేదు.

ఇలా ఉండగా, ఈ మధ్య ఒక వారం రోజులుగా ఆమె కనిపించటమే లేదు. రోజూ నాకోసం ఎదురు చూస్తుండే ఆమె వారం రోజులుగా కనిపించక పోయేసరికీ నాకెలాగో అనిపించింది. రోజూ తప్పనిసరిగా జరిగే దినచర్యలోని ఒక అంశానికి విఘ్నం కలిగినప్పుడు కలిగే ఒక మాదిరి చికాకు, వెలితి కలిగింది. ఏదో మాటమీద మా పనిమనిషిని అడిగితే చెప్పింది. ఆమెకు జ్వరం వస్తుందట. అరే పాపం అనుకున్నాను.

రెండు రోజుల తర్వాత నేను ఆఫీసుకెళ్తుంటే వాళ్ల కిటికీ దగ్గర కూర్చుని ఉంది. జ్వరం వల్ల బాగా చిక్కిపోయింది. మరీ అందవికారంగా కనిపించింది. నావంక అతి దీనంగా చూచింది. ఆ చూపు నా గుండెల్లో జాలిని చిందింపజేసింది.

మరి రెండు రోజుల తర్వాత అనుకోని ఒక సంఘటన జరిగింది. అర్ధరాత్రప్పుడు ఎవరో మా రూం తలుపు తట్టుతుంటే నాకు మెలకువ వచ్చింది. విసుక్కుంటూ లేచి తలుపుతీసి చూద్దునుగదా ఆమె!

భార్య భర్తతో: "ఈ క్షణం మీరు లక్షాధికారిఅయితే ఏమి చేస్తారు?

భర్త: ఏం చేస్తానా! నిన్ను వదిలేస్తా. మీ నాన్న ఇచ్చిన 5 వేలు వడ్డీతోసహా తీర్చేస్తా, నా అక్కలను, చెల్లెళ్ళను పండుగలకు పిలుస్తా. మా అన్నయ్యా నేను కలిసిఉంటాము!...

ఎస్. ఎల్. నరసింహమూర్తి, (హైదరాబాదు)

నేను ఆశ్చర్యంలోంచి తేరుకునే లోపల, 'మీతో మాటాడాలి. నన్ను లోపలకు రమ్మంటారా! మీరు బయటకు వస్తారా?' అని ఆమె అడగటం, లోపలికే రమ్మన్నట్టుగా నేను ప్రక్కకు తప్పుకోవటం, ఆమె లోపలకు రావటం జరిగిపోయింది.

అదృష్టవశాత్తు పతి వూళ్ళో లేడు. రూంలో నేనొక్కడ్నే ఉన్నాను. లైటు వేయబోయాను. ఆమె వద్దని వారించింది. కుర్చీ చూపించి కూర్చో మన్నాను. కూర్చుంది. నేను నా మంచం మీద గోడకు జారిగిలబడి కూర్చున్నాను. కిటికీలోంచి చీకటి ఆకాశంలో వెలిగేవంటి నక్షత్రం, బాదంచెట్టు కొమ్మల వెనుకనుంచి వాళ్ళ డాబా, ఆమె మామూలుగా కూర్చునే కిటికీ కనిపించాయి. ఆ ఇంట్లో ఉండే ఆమె ఈ అర్ధరాత్రప్పుడు ఇలా రావటం, ఇప్పుడు గదిలో నా ఎదురుగాకూర్చుని, ఏదో మాటాడాలనటం— నాకు వింతగా, వినోదంగా వుంది. ఒకవైపు ఆమె ఇలా రావటం ఎవరయినా చూశారేమోననే భయం కూడా వుంది.

ఆమె వంకచూస్తూ, 'ఏదో మాటాడాలి అన్నారు' అని మెల్లగా అడిగాను. ఆమె కొద్ది క్షణాలు మౌనంగా ఉండి, మెల్లగా చెప్పటం మొదలుపెట్టింది. తనకి పదిరోజులు విపరీతంగా జ్వరమొచ్చి బాధపడుతుంటే ఆ ఇంట్లో వాళ్ళు ఎవరూ కల్పించుకోలేదట, డాక్టర్ను పిలిపించి చూపించకపోయినా ఏమందు బిళ్లో తెచ్చి పడేయలేదట, అసలు తనవంక చూచినవాళ్ళు కూడా లేదట, ఏదో పనిమీద వాళ్ల నాన్న హైద్రాబాద్ వెళ్లి ఇంకా రాలేదట. ఇంట్లో తండ్రిలేని అదనుచూచి ఆమె పెద్దన్న తనను సాధించటం మొదలుపెట్టాడట. ఈ రోజు ఉదయం తనేదో తిరిగి సమాధానం చెప్పేసరికి జుట్టు పట్టుకుని వీపుమీద గుద్దేడట. తన బ్రతుకా ఇంట్లో రానురాను దుర్భరమయిపోయిందని చెప్పి, చెప్పి ఈ పరిస్థితుల్లో నేనే తనకేమయినా మార్గం చూపించాలి అని అంది.

పై మాటలు చెప్పి ఆమె సన్నగా రోదించటం మొదలుపెట్టింది. నాకు ఏమనాలో, ఏంచేయాలో పాలుపోలేదు. దిండు క్రిందఉన్న సిగరెట్టు పెట్టె, అగ్గిపెట్టె తీసి సిగరెట్టు వెలిగించాను. తన దుఃఖ గాథను చెప్పుకుని ఏడుస్తున్న ఆమె, నేను సిగరెట్టు త్రాగటం చూచి, 'మీరెందుకు ఎప్పుడూ సిగరెట్టు త్రాగుతారు,' అని అడిగింది. ఆమె ప్రశ్నకు నాకు నవ్వు వచ్చింది. మొత్తానికి ఆడది అనిపించుకుంది అనుకున్నాను.

చీకట్లో మెల్లగా వంకీలు తిరుగుతున్న సిగరెట్టు పొగవంక చూస్తూ, 'నన్నేం సహాయం చేయమంటారు,' అని అడిగాను.

'ఏమన్నా చేయండి. నాకుమాత్రం ఈ యమచెరనుంచి విముక్తి కలిగించండి. నేనా నరకంలో ఒక్కక్షణంకూడ ఉండలేను' అంది.

'మరేం చేస్తారు!?'

'ఇక్కడే ఉంటాను—'

'ఇక్కడెలా ఉంటారు?'

'ఏం, మీరున్నారుగా? మీ దగ్గర ఉంటాను' అని సన్నగా నవ్వింది. చీకట్లో ఆమె నవ్వు మువ్వలాగా మ్రోగింది.

అంతలో ఏడుపు, అంతలో నవ్వు. ఆడవాళ్లంతా ఇంతే అనుకున్నాను.

ఆమె ప్రశ్నకేం సమాధానం చెప్పాలి. ఆమె దగ్గర్నుంచి ఇలాటి ప్రశ్న, ఇంత నేరుగా, ఇంత తొందరలో వస్తుందని నేనేనాడూ ఊహించలేదు. పతిగాడు అన్న విషమ పరిస్థితి రానే వచ్చింది. దాని భయమేమిటి? ఆమెను నేను 'పిటీ' చేస్తాగాని, ప్రేమించలేను. ఆ మాటే చెప్తాను. నాకు భవిష్యత్తుమీద, నా జీవిత భాగస్వామినిమీద ఎన్నో ఆశలు, మరింకెన్నో కలలు న్నాయి. వాటన్నింటినీ ఈ రోజు ఈమెకోసం త్యాగం చేయమన్నా, చేయలేను.

అలా అనటంలో ఆమె ఉద్దేశం నాకు పూర్తిగా అవగాహన అయినా, ఆమెచేత చెప్పించాలనిపించింది.

'నాదగ్గర ఎలా ఉంటారు?' అమాయకంగా అడిగినట్లు అడిగాను.

కొద్ది క్షణాలు నిశ్శబ్దం. వెంటనే సమాధానం చెప్పటానికి సిగ్గు అడ్డు వచ్చిందేమో! సిగ్గువల్ల గుండెల్లోంచి ఎగతన్నిన రక్తం మళ్లీ దిగజారేవరకు వూరుకుంది.

'మీ దాసిగా ఉంటాను— మీ పాదాలచెంత ఇంత చోటు ఇస్తే—'

46వ పేజీ చూడండి

జవహర్‌లాల్ నెహ్రూ: కొన్ని సంఘటనలు . .



★ శ్రీ క్వామె ఎన్‌క్రుమా భారతదేశానికి వచ్చినపుడు పంజాబ్‌లోని నంగాల్ కూడా చూడదలుచుకున్నారు. అక్కడ బాగా చలిగా ఉంటుందని ఒక ఓవర్‌కోట్ అప్పు పుచ్చుకున్నారు. స్టేషన్‌లో రైలు కదిలేముందు హఠాత్తుగా జవహర్‌లాల్ నెహ్రూ ఒక పెద్ద కోట్ వేసుకుని వచ్చారు. అంత పెద్ద కోట్ ఎందుకా అని ఎన్‌క్రుమా ఆశ్చర్యపోతూ ఉండగానే, జవహర్‌లాల్ నెహ్రూ ఆయన్ని హడావుడిగా రైలు పెట్టెలోకి తోస్తూ, కోటు ఎన్‌క్రుమా కోసమే తెచ్చినట్లు చెప్పారుట. తర్వాత ఎన్‌క్రుమా కోటు జేబులలో చెయ్యిపెట్టి చూస్తే ఒక స్కార్ఫ్, ఒకజత 'గ్లవ్స్' ఉన్నాయిట!

★ 1937 లో ఎన్నికలు జరుగుతున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ ప్రచారంలో మునిగిపోయి ఉన్నారు. ఒకరోజు మీర్జాపూర్‌లో సభ చేయవలసివచ్చింది. అలహాబాదులో బయలుదేరి సాయంత్రం 7 గంటలకి ఊరు చేరుకుని మీటింగ్ జరిగేచోటికి నేరుగా వెళ్ళిపోయారు. జనం ఒకటే గొడవచేస్తున్నారు. ఎవరు ఎంత చెప్పినా వినిపించుకోనటంలేదు. నెహ్రూకి చిరాకూ, కోపం వచ్చాయి! వేదికమీద నుంచి గుంపులోకి దూకి మనుష్యుల తలల మీదుగా నడిచి వెళ్ళిపోతూ, గోల తగ్గించమని అరిచారు! నిముషాలలో గుంపు నెమ్మదిపడిపోయింది.

జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసం ముగించేసరికి 8.30 అయింది, ఇక వెళ్ళవచ్చునా, అని సభ ఏర్పాటు చేసిన వారిని అడిగారు. అలాగే, అన్నారు వాళ్లు. దారిలో కారులో నెహ్రూ అన్నారు, మీర్జాపూర్ కాంగ్రెస్ 'వర్కర్'లకి అతిథులనెలా సత్కరించాలో తెలియదని; కనీసం 'టీ' అయినా పుచ్చుకోమని అడిగారా?

అప్పుడు జవహర్‌లాల్ నెహ్రూతో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కూడా వున్నారు. రైలు స్టేషన్‌కి వెడితే టీ దొరుకుతుందన్నారు, అలాగే నని, అక్కడికి దారితీశారు శ్రీ నెహ్రూ. కొంచెం రొట్టి, టీ తాగారు. బిల్లు వచ్చింది. కాని ఎవరిదగ్గరా కావలసినంత డబ్బులేదు! జవహర్‌లాల్ నెహ్రూ జేబులో సుమారు రూపాయి పావలా ఉంది; శ్రీ శాస్త్రి దగ్గర కొన్ని అణాలు, వారితోబాటు వచ్చిన శ్రీమతి పూర్ణిమా బెనర్జీ వద్ద ఒక రూపాయి ఉన్నాయి. వీటితో బిల్లు మొత్తం చెల్లించగలిగారు తరువాత భారతదేశపు ప్రధానమంత్రులు

కానున్న ఇద్దరూ! [మీర్జాపూర్‌లో వారికి టీ, ఫలహారాలు సిద్ధంగా ఉంచారుట. కాని విందుకి రమ్మని అడిగే ధైర్యం ఎవరికీ లేక పోయిందిట!]

★ జవహర్‌లాల్ నెహ్రూ లాయరుగా పనిచేసిన రోజులలో ఒక 'బ్రీఫ్' తయారు చేశారు. ఆ పని చాలా బాగా చేసినందుకు శ్రీ మోతీలాల్ నెహ్రూ రు. 2000 లు ఫీజుగా ఇప్పించారు!

★ ఒకసారి జవహర్‌లాల్ నెహ్రూ తండ్రితో తీవ్రంగా వాదించటంతో ఒక పెద్ద ఘర్షణ వచ్చింది. ఇంటిలోనుంచి బయటికి నడవమన్నారు శ్రీ మోతీలాల్ నెహ్రూ. ఆ సమయంలో శ్రీమతి కమలా నెహ్రూ వచ్చి భర్త చెయ్యిని నెమ్మదిగా పట్టుకుని ఆపకపోతే ఏమయ్యేదో!...

★ సయ్యద్ మహమ్మద్‌కి జవహర్‌లాల్ నెహ్రూ రు. 75 అప్పు ఇచ్చారు అహమ్మద్ నగర్‌లో ఇద్దరూ బందీలుగా ఉన్నప్పుడు. ఆ మొత్తం తిరిగి ఇవ్వలేదుట శ్రీ మహమ్మద్-కావాలనే!


★ జవహర్‌లాల్ నెహ్రూ జెయిలులో ఉన్నప్పుడు భోజనం ఇంటినుంచి వచ్చేదట! మొదటి రోజులలో "ఇది హోటలు కాదు, జెయిలు. ఇంత భోజనం బయటినించి రావటం బాగాలేదు," అని కోపగించుకునేవారు శ్రీ నెహ్రూ. (సయ్యద్ మహమ్మద్ చెప్పిన సంఘటన.)

★ ఒక సంవత్సరం లండన్‌లో కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి వెళ్లేముందు, ఢిల్లీలో ఒక కాందిశీకుల నివాసస్థానాన్ని చూడటానికి వెళ్లారు. అక్కడ నీటి సరఫరా వంటి సౌకర్యాలు కొన్ని సరిగ్గా ఉండకపోవటం గమనించిన ప్రధాన మంత్రి వెంటనే అవసరమయిన మార్పులు తీసుకురావాలన్నారు. అని, లండన్‌కి వెళ్లిపోయారు. ఢిల్లీకి తిరిగివచ్చిన రోజే నేరుగా ఆఫీసుకి వెళ్ళి తన కార్యదర్శిని కాందిశీకుల నివాసంలో తాము తీసుకురావాలన్న, అభివృద్ధి తీసుకువచ్చారా అని అడిగారట! (శ్రీ హెచ్. వి. అయ్యంగార్ చెప్పిన సంఘటన.)

★ 1919 లో శ్రీ నెహ్రూ అమృతసర్ నుంచి ఢిల్లీకి రైలులో వెడుతున్నారు. అదే పెట్టెలో డయర్ (జలియన్‌వాలాబాగ్ హత్యల కారకుడు) కూడా ప్రయాణం చేస్తున్నాడు. అతని ప్రసంగానికి చాలా బాధపడ్డ శ్రీ నెహ్రూ డయర్ ఢిల్లీ స్టేషన్‌లో ఎర్రచారలు కల పైజామాలతో దిగాడని వ్రాశారు 'స్వీయచరిత్ర'లో......

★ "మైసూరు, తిరువాంకూరులలో పౌరస్వాతంత్ర్యాలకు, రాజకీయాలకు అవకాశాలు ఉన్నట్లు తోస్తుంది; హైదరాబాదులో ఇదీ లేదు. నాకు అందరూ చాలా మర్యాద చూపించినా, ఎందుకో ఊపిరి తీయటానికి కూడా కష్టంగా ఉన్నట్లు అనిపించేది..." (స్వీయ చరిత్ర.)

★ బేరెలీ జెయిలులో ఉన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ ఒక తేలుని 'పెంచారు.' అంటే, దాని ఒకసీసాలో ఉంచి ఈగలు మొదలయిన పురుగులని ఆహారంగా వేసేవారు. ఒకరోజు ఒక దారంతో బయట కట్టేసి ఉంచితే తప్పించుకు పారిపోయిందిట! మళ్లీ కనిపించలేదు.




★ 15-1-1934 న అలహాబాదులో భూకంపం ఒకటి వచ్చింది. అప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ తమ ఇంటి వరండాలో నుంచుని ఉన్నారు. క్రింద పడిపోకుండా స్తంభాన్ని పట్టుకుని నుంచోవలసి వచ్చింది. ముజఫర్‌పూర్‌లో ఒక చిన్న అబ్బాయి-12 సం॥-పూడుకుపోయి ఉంటే బయటికి తీసినట్లు శ్రీ నెహ్రూ తన స్వీయచరిత్రలో వ్రాశారు. ఆ అబ్బాయి తను తప్ప ప్రపంచంలో అందరూ మరణించారనుకున్నాడుట......

★ వివాహం అయిన తర్వాత శ్రీ నెహ్రూ హిమాలయాలలో కొంత కాలం విహరించారు. ఒకసారి జోజిలా కనుమని దాటి పైకిఎక్కుతూ ఉండగా జవహర్‌లాల్ నెహ్రూ ఒక అగాధంలో పడిపోయారు. తాడు గట్టిగా కట్టి ఉండటంచేత ప్రాణాపాయం కొద్దిలో తప్పిపోయింది.

★ ఇంకొకసారి నార్వేలో (1910) జవహర్‌లాల్ నెహ్రూ ఒక కొండవాగులో కొట్టుకుపోయారు. ఆయనతో ఉన్న ఒక బ్రిటిష్ యువకుడు రక్షించకపోయినట్లయితే శ్రీ నెహ్రూ జలపాతంతోబాటు పడిపోయేవారు......

★ సుప్రసిద్ధ వ్యంగ్య చిత్రకారుడు శ్రీ శంకర్ ఏర్పరచిన విందుకి శ్రీమతి ఇందిరా గాంధీని పిలిచి శ్రీ నెహ్రూని పిలవలేదుట. అప్పుడు శ్రీ నెహ్రూయే వచ్చి, పిలవకపోయినా భోజనానికి కూర్చుంటున్నానని కూర్చున్నారుట! ★



ముప్పాళ రంగనాయకమ్మ

జరిగిన కథ

మధు, స్నేహితురాలు శారదకు తన బాల్య గాథను చెప్పగా, ఆమె దాన్నంతా నవలగా చిత్రిక రిస్తుంది ... చిన్ననాటనే తల్లిని కోల్పోయిన మధు, తండ్రికి కూడా దూరమవుతాడు. తాతగారింట్లోనే అన్నయ్య సూర్యం, చెల్లెలితోను వుంటూవుండగా, జమీందారుగారి ఇరువురు కూతుళ్ల స్నేహం లభిస్తుంది. తాతగారి మరణంతో మధు తాతగారి సొంత వూరు చేరాడు. అక్కడి పరిస్థితులు మధుకు బాధాకరంగా ఉంటాయి. జానకిభర్త మధును మాధిసందుకు అంతా సంతోషిస్తారు. మామయ్యకు ఇష్టంలేక పోయినా, మధు స్కూల్లో చేరతాడు. హెడ్ మాస్టరు మధు ప్రతిభను చూసి సంతోషిస్తాడు. విశ్వనాథం మధును సతాయించటాన్ని సుందరమ్మ గారు ప్రతిఘటిస్తుంది.

9

రోజురోజుకీ కన్నుల పండువుగా తయారవుతూన్న తోటను చూస్తుంటే మధు చిన్నారి హృదయం పరవశత్వంతో నిండిపోయింది. ప్రతి చెట్టూ మొక్కా పచ్చని ఆకులతో నవనవలాడుతున్నాయి. కనకాంబరాలు, చేమంతులూ బుట్టలకొద్దీ పూస్తున్నాయి. కూరగాయలకు కొదవేలేదు. పళ్లచెట్లు చాలావరకు పిందెలు వేశాయి.

తోటను చూస్తున్నకొద్దీ అంతులేని గర్వం కలగసాగింది మధుకి. ఈ తోట ఇంత మనోహరంగా తయారవటానికి తనూ, తన స్నేహితులూ కారణమౌతారు, గాని ఏ కిష్టిగాడూ, ఏ సత్తిగాడూ కాలేరు. నేల తవ్వి పాదుచేసి నీరుపోసి మొక్కల్ని కంటిపాపల్లా వేయికళ్ళుగా చేసుకుని ప్రతి రెమ్మనూ మాటలురాని పిల్లాయితో సమానంగా భావించి పెంచిన తృప్తి...గర్వం....చాలు—మధుకి.

తెల్ల గులాబీచెట్టు మొగ్గవేసింది. మధు ఆనందానికి అంతులేకుండా పోయింది. ఆ సంగతి స్నేహితులందరికీ చెప్పేశాడు. ఆ మొగ్గ చూడని వాళ్లందరికీ చూపించాడు.

"ఈ మొట్టమొదటి పువ్వు నేనే కోస్తాను." అన్నాడు దృఢంగా.

"శైతో!" అంది సుధ.

సరే! తనే కోస్తాడు. అది సరాసరి తీసుకెళ్ళి సుధకే ఇస్తాడు. అంతవరకూ నిజం.— తోటపని ప్రారంభించబోయే ముందు మధుకి వచ్చిన కల సుధకి తెల్ల గులాబీ ఇచ్చినట్టు— ఏనాటికీ మరువు రాదు. సుధ తెల్ల గులాబీ పెట్టుకుంటే చాలా అందంగా ఉంటుంది. తనతో బాగానే మాట్లాడుతోంది. పువ్వు ఇస్తే బట్టుకూడా ఉంటుంది. తర్వాత పువ్వు చెల్లికి ఇవ్వవచ్చు.

మర్నాటి గులాబీ మొగ్గ దాస్త పెద్దదైంది. తెల్ల గులాబీ మొగ్గను కిష్టిగాడుకూడా చూశాడు. మర్నాడు ఆతృత్తిగా విడవకుండానే కోసేనంటూ తయారయ్యాడు. వెర్రి కోపంతో మధు వాడి మీద కలియబడ్డాడు.— "ఒక్క రోజైనా తోట పని చేశావా? గులాబీ చెట్టుకు నీళ్ళు పోశావా? ఎరువు వేశావా? వీడ దులిపావా? ఏంచేశావని పువ్వు కోస్తావ్? దొంగ వెధవా! చెట్టు ముట్టుకో......"

"ఏం చేస్తావురా మహా? నా యిష్టం. మా తోట నేనే కోస్తాను."

వాళ్లిద్దరూ కొట్టుకుంటూంటే పార్వతి నోరు చేసుకొంది— "అయ్యో! అసలా మొగ్గ విడనేలేదు. మీరు తన్నుకోటం దేనికి? దాన్ని బాగా విచ్చాకో నివ్వండి అంతవరకూ మీరిద్దరూ కొయ్యొద్దు".

ఆ తీర్పు మధుకి నచ్చలేదు. కిష్టిగాడికీ నచ్చినట్టు లేదు— రాత్రి మధుకి నిద్రే రాలేదు.

తెల్లారి కిష్టిగాడు తోటలోకి పరిగెత్తేసరికి చెట్టున పువ్వులేదు. బావురుమని ఏడవాలనిపించింది వాడికి. వాళ్లమ్మ దగ్గరికెళ్లి అలాగే ఏడ్చేశాడు.— "పెద్దమ్మ ఎవర్నీ కొయ్యొద్దంది గదా? ఈనాడు మధుగాడు పువ్వు కోసేసుకున్నాడు." మళ్లా బావురుమన్నాడు. తన మాట మధు లెక్కచెయ్యలేదనుకొంటే పార్వతికి కోపం వచ్చేసింది. చొక్కా ఎత్తిపట్టుకుని భద్రంగా వస్తున్న మధుని చూస్తూ హూంకరించింది—

"పువ్వు కోసేశావు కదూ?"

"అవునత్తా! ఇదిగో!" సంతోషంగా పువ్వు తీసి మునివేళ్లతో పట్టుకుని చూపించాడు మధు గులాబీ పాలనురగలా తెల్లగా కాంతిగా మెరిసిపోతూ పద్మంలా రేకులు విచ్చి ఉంది.

పార్వతి కోపం రెట్టింపైంది. కటువుగా అం "నిన్న నేనేం చెప్పాను? నీకేం బుద్ధిలేదూ!

"ఏం? పువ్వు కోసుకుంటే తప్పా?"

సావిత్రి అందుకొంది— "తప్పో ఒప్పో చెప్పినట్లు వినకూడదూ? అంత కంగారేం? కృష్ణుడు ఊరుకోలేదూ?"

"మరి కృష్ణుడు లేస్తూనే చెట్టు దగ్గరికి ఎందుకు వెళ్లాడు? పువ్వు కోసుకోవాలని కాదా?"

"చాల్లే, తెలివితేటలు. పెద్దవాళ్లందర్నీ ధిక్కరించి మాట్లాడుతావ్—" సావిత్రి వెటకారంగా అంది.— "అసలు నీకు పువ్వెందుకు? ఆ మూగ పిల్ల కివ్వాలనేనా? చెల్లెలు అందరిలా ఉంటే మరీ మిడిసి పడే పోదువు."

మధు కళ్లెత్తి సావిత్రి మొహంలోకి చూశాడు.

"ఈ పువ్వు ఎందుకు కోశాను?" అనిపించింది ఒక్కక్షణం.

"ఈ పువ్వుకోసే అధికారం నాకే లేకపోతే ఇంకెవరికి ఉంది?" అనిపించింది మరో క్షణం. చివరికి నిర్భయంగా తెగించి అన్నాడు— "నేను ఆ గులాబీ చెట్టుకు ఎన్నో పనులు చేశాను. అందుకే పువ్వు నేను కోసుకున్నాను."

"బావుంది వరస. ఇంటి వాసాలు లెక్కపెట్టి ఇల్లు నాదే అనేలా ఉన్నావ్— ఏదీ? కోస్తే కోశావుకే, ఇలాతే! సుధ తలదువ్వి పెట్టుకొంటుంది."

ఆ పువ్వు ఇక సుధకి ఇవ్వాలనిపించలేదు. అడ్డంగా తల ఊపాడు మధు— "నేనసలు సుధ కోసమే తెచ్చాను. ఇప్పుడు మాత్రం ఇవ్వను. మా చెల్లి ఇందాకే తల దువ్వించుకొంది. అదే పెట్టుకొంటుంది."

"ఈ పిల్లకి గులాబీ పువ్వు ఒక్కటే తక్కువగాని ఇలా ఇచ్చి వెళ్లు" నిర్బంధంగా అంది పార్వతి.

"నేను ఇవ్వను."

పార్వతి లేచి వచ్చింది— "ఇవ్వవూ? నీ పెత్తనమేమిటి మాకు?" బలవంతంగా పువ్వు లాక్కోబోయింది. పట్టుకున్న మధు చెయ్యి వెనక్కి తీసుకున్నాడు.

గులాబీ విచ్చి పోయింది.

జల జలా రేకులన్నీ రాలి పడ్డాయి.

నేలంతా తెల్లని కాయితం ముక్కలు చింపి జిమ్మినట్టు.

"వెధవ పెంకితనం! ఏమౌతుంది మరి?" తిరిగి వెళ్లిపోయింది పార్వతి.

"లక్షణంగా ఇమ్మంటే ఇవ్వకూడదూ? ఎవరికీ కాకుండా నేలపాలు చేశాడు."— సావిత్రి.

మధూ కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి. మాట్లాడాలన్నా మాటలు పెగలలేదు. గులాబీ అంత సున్నితమైన మధు పసిహృదయం పూ రేకుల్లాగే ముక్కముక్కలైపోయింది. కన్నీళ్లు బుగ్గల మీదుగా కారిపోతూంటే ఒంగి గులాబీ రేకులన్నీ చొక్కాలోకి ఏరుకున్నాడు.

* * *

మధు డ్రాయింగు పుస్తకం అయిపోయింది. మేష్టారు మరొకటి కొనుక్కోమని చెప్పారు. మధు సుందరమ్మగార్ని పావలా అడిగాడు. ఎప్పటిలాగే పెద్ద మామయ్య నడగమంది. మామయ్య నడిగితే అత్త నడగమన్నాడు. పార్వతి నటగటానికి మన స్కరించకపోయినా అభిమానం చంపుకొని తప్పని సరిగా అడిగాడు.

"అత్తా! నాకు డ్రాయింగు పుస్తకానికి పావలా కావాలి. మామయ్య నిన్ను అడిగి తీసుకోమన్నాడు."

పార్వతి ఒక్కక్షణం మధుకేసి చూసి మొహం తిప్పేసుకుంది— "నాదగ్గి రెక్కడివి బాబూ డబ్బులు! నేనేం పోగుపోసుకు కూర్చున్నానా?" అంది.

మధు మళ్లా సుందరమ్మగారి దగ్గరికి వెళ్లాడు.

"నేనుమాత్ర ఏంచెయ్యను. నాదగ్గర ఉన్నాయి కాబట్టి ఇవ్వనా? అస్తమానూ ఎంతకని జగ డాలు వేసుకోను?"

"మరి నాకు డ్రాయింగు పుస్తకం ఎలాగ?"



"బళ్లో మేష్టర్నే అడుక్కో. అంతకన్నా గొప్ప బతుకులు కావులే మనవి."

మధూకి కోపం వచ్చింది—"అదేమిటి? మేష్టర్ని ఎలా అడగను?"

"అయితే వూరుకో. గతిలేని వాడివి.నీకా బొమ్మలూ బొరుసులూ ఎందుకు? కాస్త పాఠాలేవో నేర్చు కురా చాలు."

మధూకి ఉక్రోషం వచ్చేసింది. అందర్నీ ఏదో చేసెయ్యాలి— తను ఎవర్నీ ఏమీ చెయ్యలేడు. చావిట్లోకి పోయి ఏడుస్తూ కూర్చున్నాడు.

అప్పుడే వీధిలోంచి వస్తూన్న మదనగోపాలం అన్నయ్య పలకరించాడు — "ఎందుకోయ్ ఏడుస్తున్నావు?"— అతను వచ్చి రెండు రోజులైంది.

తన బాధ వినటానికో మానవుడు దొరికిందే చాలన్నట్టుగా మధు ఏడుస్తూనే చెప్పాడు— "చూడండీ! నా డ్రాయింగు పుస్తకం అయిపోయింది. మేష్టారు తొందరగా కొనుక్కోవాలని చెప్పారు. ఒక్క పావలా అడిగితే అందరూ లేదనేస్తున్నారు."

"ఓస్! అంతేనా? చిల్లర లేదు కాబోలు"

"కాదండీ! అసలు డబ్బులే లేవంటున్నారు."

"పోనీలే. నేనిస్తాను. ఇంత మాత్రానికే ఏడుస్తారా మొగవాళ్లు?"— గోపాలం అన్నయ్య పర్స్ లోంచి అర్థ రూపాయి తీసి యివ్వబోయాడు.

"నాకు పావలా చాలండీ!"

"ఫర్వాలేదు. తీసుకోవోయ్. గోపాలానికి నీకూ బాగా జట్టుటకదూ? నేను మీ అన్నయ్యనే అనుకో."

మధు సరిగ్గా వెనక్కి తిరిగి అర్ధరూపాయి తీసుకుని వెళ్తున్నాడు— నెమ్మదిగా పార్వతి వాకిట్లోకి ఎవ్వూ అంది.

"ఆ పిల్లాడికి నువ్వు డబ్బులిస్తూన్నట్లు ఉన్నావు. నిన్ను అడిగాడా అబ్బాయ్?"

"లేదు పిన్నీ. నేనే ఇచ్చాను."

"నన్ను అడిగితే చిల్లర లేదన్నాను. అంతే. ఏడుస్తూ కూర్చున్నాడు."

సుందరమ్మగారు కలగజేసుకుంటే జరగాల్సిన యుద్ధం ఆవిడ ముఖావంగా నిట్టూర్చటంతో తప్పిపోయింది.

డ్రాయింగు పుస్తకం కొనుక్కోగా మధుకి ఓ పావలా మిగిలింది.— పావలా! ఎన్ని కానులో! గోపాలం అన్నయ్య అచ్చంగా ఇచ్చేశాడు. ఇప్పుడు పావలా ఏంచేసుకోవాలి? దాచేసుకుంటే.....? వూహు పోనీ ఏదైనా కొనుక్కుంటే?...... ఏం కొనుక్కోవాలి? మిఠాయి— లడ్డు— బూందీ— వూహూ! పోనీ బిళ్ళలు— చాలా వస్తాయి కూడాను. వస్తాయి గానీ మెత్తబడిపోయి ఏం బావుంటాయి.? జీళ్ళు బాగానే ఉంటాయి. అయితేమాత్రం పావలావే? అమ్మో!

మధుకి అపురూపంగా దొరికింది పావలా.

దాన్ని అపురూపంగానే వినియోగించాలి.

తళుక్కున ఓ ఆలోచన మెరిసింది— భలే— గుర్తు వచ్చింది. రిబ్బన్లు!—చెల్లెలికి రిబ్బన్లు— సుధకి ఎన్నో రిబ్బన్లు ఉన్నాయి. పాపం సుశీలకి ఒక్కటీ మంచిది లేదు. దాని జడలుకెప్పుడూ ఏవేవో గుడ్డ ముక్కలు వేస్తుంది అమ్మమ్మ.

ఇంక ఆలోచన వద్దు.— "రిబ్బన్లే కొనేస్తాను." దృఢంగా నిశ్చయించుకుని బయల్దేరాడు మధు. ఎలాంటి రిబ్బను కొనాలో? తనకి ఒక్కడికీ ఏం తెలుస్తుంది.?— పోనీ గోపాలాన్ని జతతీసుకు వెళ్తే? అదే మంచిదనిపించింది. మధుకి— నాలు గడుగులు వేసినవాడు ఆగిపోయి వెనక్కి తిరిగాడు.

"ఒరేయ్ గోపాలం! మాట."

"ఏమిట్రా?"

"చెప్తానుగా? రా!"

గోపాలాన్ని వెంటబెట్టుకు నడుస్తూ అంతా చెప్పాడు మధు— "అందుకే నిన్ను పిల్చానురా! మా చెల్లికి చక్కటి రిబ్బన్లు కొందాం. నీకు బాగా తెలుస్తుంది కదూ?"

"ఆ నాకు తెలుసు. మా అక్కయ్యవాళ్ళు! వేసుకుంటూ ఉంటారుకదా?"

ఇద్దరూ దుకాణం దగ్గరికి వెళ్ళారు.

"రిబ్బన్లు కావాలి సాయిబుగారూ!". పెద్ద బేరమేదో మాట్లాడుతూన్నట్లు గర్వంగా అన్నాడు మధు.

"మంచి మంచి రిబ్బన్లు చూపించండి." వంత పాడాడు గోపాలం—వాణ్ణే పిలవటం వృధా కాదన్నట్టు.

సాయిబు వోసారి గడ్డం నిమురుకొని రిబ్బన్లు వేలాడదీసిన దండెం తెచ్చి ముందు నిలబెట్టాడు.

"ఏది కావాలో చూసుకోండి."

మధు కళ్లు చెదిరిపోయాయి — రంగుదంగుల రిబ్బన్లు గాలికి తోరణాల్లాగ ఎగిరి పడుతున్నాయి. ఎర్రవీ, పచ్చవీ, నల్లవీ, తెల్లవీ.

"ఈనీలం రిబ్బన్లు తీసుకుందాంరా !"

"ఉహూ ! అది నాకేం బాగాలేదు. ఈ పచ్చది అయితేనో !"

కూలిన గోడలు

"ఛ ! నా కస్సలు నచ్చలేదు."

ఎన్ని చూసినా యిద్దరి యిష్టాలూ సరిపడ లేదు.

"ఈ ఎరుపు రిబ్బన్లు తీసుకోండి బాబూ !" సాయిబే నిర్ణయించి చూపించాడు.

అదిగో గోపాలానికి నచ్చింది. మధుకి మరీ నచ్చింది — "బావుంది కదురా ?" అనుకున్నారు ఉమ్మడిగా—" ఇది ఎంత ఖరీదండీ ?" ఎంతైనా ఇవ్వగలం సుమా!— అన్నట్టు చూశారు.

"బేడ అవుతుంది బాబూ ! ఇంకా తక్కువైతే తొందరగా రంగులు పోతాయి."

"బేడ యిచ్చేద్దాంరా !" అన్నాడు మధు.

"నీకు తెలీదురా ! బేరం ఆడాలి. ఉండు." నెమ్మదిగా గుసగుసలాడి గట్టిగా అన్నాడు గోపాలం—

"ఒక్క కానీ అయినా తగ్గించరాండీ ?"

"లేదు బాబూ ! బేడ అవుతుంది."

"పోనీ యిచ్చేయ్‌రా !"

పావలా యిస్తే తిరిగి రెండణాలిచ్చి రిబ్బన్లు పొట్లంకట్టి యిచ్చాడు సాయిబు.

"మరి యిప్పుడేం చేద్దాం ?"

"ఓ అణా మా అన్నయ్యకి యిస్తాను. ఓ అణా

నర్సు : ఇట్లా గాయాలు ఎందుకు తగిలిచ్చుకున్నావ్ ?

రోగి : మీ రెక్కిన బస్సు ఎక్కబోయి కాలు జారి పడి పోయానండి.

వై. కామేశ్వరరావు (మల్కాజిగిరి)

పెట్టి మనం ఇద్దరం కొనుక్కుందాం."

నాదగ్గిరకూడా డబ్బులు ఉన్నాయిరా ! వేళ్ళే టప్పుడు మా అన్నయ్య ఇచ్చాడుగానీ? నువ్వే కొనుక్కో. సుశీలకూ సుధకీ తీసికెళ్దాం."

ఇద్దరూ చెరో కానీతో బఠాణీలు పోయించు కున్నారు. ఇంకో కానీ పెట్టి రెండేసి చిన్ని చిన్ని జీడిలు కొనుక్కున్నారు. మధుకి ఇంకా ఓ అర్దణా మిగిలింది. లాగూ జేబులో దాచుకున్నాడు.

"ఒరేయ్ గోపాలం ! నా రెండో లాగుకి జేబు లేదు. అర్దణా యిస్తే జేబు వేస్తా నన్నాడు మిషనువాడు. ఈ డబ్బులిచ్చి జేబు వేయించు కుంటానురా !"

"అవును. జేబు ఉంటే ఏది కొనుక్కున్నా దాచుకోవచ్చు."

ఇద్దరూ హుషారుగా ఇంటికి వెళ్ళేసరికి వాతా వరణం వేడివేడిగా ఉంది. విశ్వనాథం ఎందుకో అందరిమీదా అరుస్తున్నాడు. కృష్ణుడు బుద్ధి మంతుల్లా ఓ మూల నిలబడ్డాడు.

మధుని చూస్తూనే విశ్వనాథం అరిచాడు.

"నా చొక్కాలో డబ్బులు నువ్వే తీశావుకదూ? నిజం చెప్పు. లేకపోతే చీరేస్తాను నిన్ను."

అనుకోని ఈ పిడుగుపాటుకి మధూ గోపాలం బిత్తరపోయారు.—మధు భయంగా అన్నాడు.

"లేదు మా... మామయ్యా ! నేను .... తియ్య లేదు."

"దొంగ వెధవా ! చేసినవాడు చేసినట్టు ఒప్పు కుంటాడట్రా ? ఏదీ యిలారా ! జేబు చూపించు." విశ్వనాథం అధికారయుతంగా మధు మీద కలబడి జేబు తడిమాడు—బఠాణీలూ, జీడీ, ఒక అణా—అర్దణా—చిన్న కాయితం పొట్లాం— గబగబా విప్పిచూస్తే ఎర్ర రిబ్బన్లు—

విశ్వనాథం వెర్రి కోపంతో మధూ జుట్టు ఒంగదీసి వీపుమీద ఛెళ్ళు ఛెళ్ళున చరుపు వేశాడు.

"దొంగ వెధవా ! ఈపని కూడా నేర్చావ్ ? ఇక అనుమానమేమీ అక్కర్లేదు. బాగుపడిపోతావ్." మధు వీపుమీద చరుపులు తింటూనే అరిచాడు—

"నేనేం నీ డబ్బులు తియ్యలేదు. గోపాలం వాళ్ళన్నయ్య యిస్తే యివన్నీ కొనుక్కున్నాను. నన్ను వూరికే ...."

"నోరు ముయ్యనేంరా ? దొంగ వెధవ్వి అబద్ధా లాడకపోతే గతేమిటి ?" విశ్వనాథం మళ్ళా చెయ్యి ఎత్తబోయి సుందరమ్మగార్ని చూసి ఆగిపోయాడు.

"చూడు వీడేం చేశాడో ! నా జేబులో డబ్బులు కొట్టేశాడు." తన తప్పేమీ లేదన్నట్టు బుజా చేసుకున్నాడు నేలమీద పడేసిన డబ్బులవీ చూపిస్తూ.

"వాళ్లే ! నోరు మూసుకు వెళ్ళు. నీ చేతితో ఉన్నారని చావ బాదితే ఎంతకాలం సహిస్తా రను కున్నావు ? వాడికి గోపాలం అన్నయ్య డబ్బు లిచ్చిన సంగతి నీ పెళ్ళానికి తెలుసు. నంగనాచిలా కూర్చుని ఎవరిమీదికి గెంటుతుంది దొంగతనం ? వెళ్ళి అడుగు. అంతా బయట పడుతుంది." సుందరమ్మగారు కాళికాదేవిలా మండిపడింది.

పార్వతి విసురుగా వచ్చేసింది వాకిట్లోకి—

"నంగనాచిలా కూర్చోవటానికి నాకేం ఖర్మ ? నా పిల్లలు తీశారని భయపడి మీ మనవడి మీదికి గెంటానా ?—ఆ గోపాలం అన్నయ్య డబ్బులిచ్చిన మాట నిజమే కాబోలు. ఇచ్చానని నాతోనూ చెప్పాడు పావలా యిచ్చాడో—ఎంతిచ్చాడో నాకేం తెలుసు ?"

"పావలా కంటే ఎక్కువెందుకిస్తాడు ? వాడేం దానకర్ణుడా ?" విశ్వనాథం.

"పావలా యిమ్మని మాత్రం ఆ అబ్బాయి కేమైనా నిర్బంధం ఉందా ? ఏదిరా మధూ ? ఎంతిచ్చాడురా ?" సుందరమ్మగారు మనవడికేసి చూసింది.

మధు కళ్ళు ఒత్తుకొంటూ— "అర్ధ రూపాయి యిచ్చాడు. ఓ పావలా పెట్టి డ్రాయింగు పుస్తకం కొనుక్కున్నాను. ఓ బేడ పెట్టి చెల్లికి రిబ్బన్లు కొన్నాను. ఓ అణా ...."

"సిగ్గు లేకపోతే సరి. ఫకీరు వెధవా ! ఇంటికి ఎవడు వస్తే వాళ్ళ అడుక్కుంటావా ?"

"నేను అడగనే లేదు—ఆయనే యిచ్చాడు. పావలా చాలనే అన్నాను. అర్ధరూపాయి తీసేసుకో మన్నాడు."

"అంటే మాత్రం తీసేసుకుంటావా ? కూడూ గుడ్డా లేకుండా—కావలసిన వేమీ యివ్వ కుండా మిమ్మల్నిలా బాధపెడుతున్నట్టు నన్ను యాగీ చెయ్యటం కాదూ ?"

సుందరమ్మగారికి ఒళ్ళు దహించుకుపోయింది.

"అన్నం పెట్టా పెట్టదు, అడుక్కుతినా

విప్పదు అన్నట్టే ఉంది—చిన్ను అడుక్కుంటే పెళ్లాంమీద భరోసా పెట్టావు. ఆవిడగారి నడిగితే మొండి చెయ్యి చూపించింది. దేవుళ్లా వచ్చి ఆ అబ్బాయి ఓ అర్ధ రూపాయి డబ్బులిస్తే మధ్య నీకు చిన్నతనం వచ్చిందా ? ఎందుకు నాయనా నాకీ కడుపుకోత ? ఈ గోలంతా నీకు యిష్టం లేదు. పోనీ చూసినన్నాళ్లు చూశావు. ఇక తెగ తెంపులు చేసెయ్. వాళ్ల దారిన వాళ్లు పోతారు.''

''చాల్లే ! మాటకు ముందు ఇదొకటి మొదలెట్టావ్. ముష్టి నాలు గెకరాల సంపదలో పీకల దాకా మెక్కటానికీ. చదువు గొప్పలు వెలగబెట్టటానికీ అవుతుందనే కాబోలు నీ ఉదేశ్యం ?''

''కాకపోతే అప్పుడే నాలుగిళ్లు ముష్టెత్తుకుంటారు. ఇష్టముండన్న తల్లి ఎవరో వేస్తుంది. అంతేగాని ఈ ఆరళ్ల (బతు కెన్నాళ్ళు ?''

''నలుగుర్లో నవ్వులపాలైతే గాని ....''

''నవ్వని ! .... ఎవరో నవ్వుతారని ఈ ఏడుపెందుకు ?''

సుందరమ్మగారు సంసారం గుట్టుగా ఉండాలనీ—తల్లీ, బిడ్డలు ఘర్షణ పడకూడదనీ—పిచ్చిపిచ్చిగా ఆలోచించటం మానేసింది. పసివాళ్ళకీ అన్యాయం జరక్కుండా చూస్తే నేగాని తన పెద్దతనానికి అర్థంలేదని— భగవంతుడు కూడా మెచ్చడనీ నిశ్చయించుకొంది.

విశ్వనాథం కిక్కురుమనకుండా వెళ్లిపోయాడు. మధు బతాణీలు ఏరుకోబోతే పట్టుమని పదీ లేవు. అన్నీ సుధ ఏరుకు తినేసింది.

''అమ్మమ్మా ! ఇదిగోనే ! సుశీలకు రిబ్బన్ను తెచ్చాను'' మధు రిబ్బన్ను సుందరమ్మగారి కిచ్చాడు.

ఫెళఫెళార్భాటాలతో వాన కురిసి వెలిసినట్టే అయింది.

*   *   *

అరిటి పిలకలు పాతటానికి సీతాపతి చూపించిన చోట నేల తవ్వి మట్టిలోంచి రాళ్ళూ, పెంకులూ ఏరి పారేస్తున్నాడు మధు. గోపాలం కొబ్బరిచెట్ల మొదళ్లు తవ్వుతున్నాడు. సత్తిగాడూ, కిష్టిగాడూ కొమ్మలమీద తోకల్లేని కోతుల్లా పాకుతున్నారు.

ఉన్నట్టుండి మధు సంభ్రమంగా అరిచాడు. అంతా పరుగులెత్తుకువచ్చి వాడి చుట్టూ మూగారు. తవ్విన మట్టి కెలుకుతూంటే గొలుసులాంటి దేదో దొరికింది మధుకి. అది మట్టితో మూసుకుపోయి నల్లగా ఉంది.

''కడిగి చూద్దాంరా! బంగారమేమో !'' అన్నాడు అన్నాడు గోపాలం.

అందరూ నూతి దగ్గరకు పరిగెత్తారు. మట్టిపోయాక ఆ గొలుసు బంగారంలాగే మెరిసింది. దాన్ని తీసుకు సుందరమ్మగారి దగ్గరికి పరుగెత్తాడు మధు. వాడి వెనక మిగతావాళ్ళ— ఆ గొలుసు చూస్తూనే పోల్చేసింది సుందరమ్మగారు.—ఆవిడ మొహంలో కళ్లల్లో ఆశ్చర్యం. ఆనందం కొట్టవచ్చినట్టు కన్పించాయి—''ఇది బంగారం కాకపోవటం ఏమిటి ? దీన్ని చిన్నప్పుడు సీతాపతి మెడలో వేసేదాన్ని. ఓసారి వాళ్ళ నాన్నగారితో తోటలోకి వెళ్లి పారేసుకు వచ్చాడు. ఎంత వెదికించినా కన్పించింది కాదు. ఇప్పు డలా దొరకిందిరా ?'' ఆవిడ మెచ్చుకుంటూన్నట్టు మనవడి మొహంలోకి చూసింది.

మధు హుషారుగా—''అదే అమ్మమ్మా ! దక్షిణంవేపు మడిలో గున్నమామిడిచెట్లు లేవూ ? వాటి వెనక దూరంగా అరటి మొక్కలు నాటుదామన్నాడు మామయ్య—తవ్వుతున్నాను ....'' పూసగుచ్చినట్టే చెప్పుకొచ్చాడు.

''మంచిపని చేశావ్. ఏమిటోలే అని పారేశావు గాదు.'' అంది సుందరమ్మగారు.

''ఇది ఎన్ని రూపాయలు ఉంటుంది నాయనమ్మా ?'' అడిగాడు కృష్ణుడు.


''అప్పుడు తులంన్నర పెట్టి చేయించినట్టు జ్ఞాపకం. ఎంత అరిగిపోయినా తులం ఉంటుంది—వంద రూపాయల పైనే.''

''అమ్మో ! వంద రూపాయలే !''

మధు నీరుడిలా అందరికేసీ చూశాడు. అయినా

48 వ పేజీ చూడండి

చిన్నారి చిలిపి తునకలు



ఆఫీసులో అలసిపోయి ఇల్లు చేరిన గోపాల్‌కు తార ముఖం చూడగానే ఎక్కడలేని భయం పుట్టుకొచ్చింది.

"అలా ఉన్నావేం తారా ?" ఎంతో ఆందోళిత కంఠంతో ప్రశ్నించాడు. ఆమె నీరసంగా నవ్వింది. "తలనొప్పి—కొద్దిగ జ్వరం గూడ వచ్చినట్లుంది ?" తార మంచంమీద పడుకుంది.

గోపాల్ జ్వరం చూచాడు. నూరు డిగ్రీలు ఉంది. కాస్త భయపడ్డాడు. "ఏదైనా మందు ..."

ఆమె తల ఆడిస్తూ అంది; " సారిడాన్ వేసుకున్నాను."

"మలేరియా గాని కాదు గదా ?"

"ఏమో ?"

గోపాల్ ఆమె ప్రక్కలో కూచున్నాడు. ఎంతసేపైందో. తార కళ్ళు తెరిచి ప్రేమతో అంది; "మీ ధ్యాసే లేదు .... ఫ్లాస్కులో కాఫీ ఉన్నాయి... పిల్లలు రాలేదా ?"

"వాళ్ల స్కూల్లో డ్రామా వేస్తున్నారట. ఆరు గంటలయ్యాక దిగబెడ్తానని రిక్షావాడు చెప్పాడు. మరేం ఖంగారుపడ నవసరం లేదులే."

గోపాల్ గుడ్డలు మార్చుకుని ముఖం కడుక్కుని కాఫీ త్రాగి తిరిగి తార ప్రక్కన కూర్చున్నాడు. ఆమె నుదురు రాస్తుంటే ఆమె కెంతో హాయిగా ఉంది. ఇంతకన్నా తనకేం కావాలి ? ఆ చేతిలో ఏం మహత్మ్యం ఉందో గాని తన కెంతో తేలికగా ఉంది. మగతగా కళ్ళు మూసుకునే ఉంది.

"తారా ?" అని నెమ్మదిగా పిల్చాడు.

"వూ" అంది. కళ్లుతెరిచి భర్తవైపు చూచి, చిరునవ్వు నవ్వింది.

"నేను వెళ్ళేటప్పటికి నువ్వు బాగానే ఉన్నావుకదూ ?"

తారకు కోపం వచ్చింది. ఐతే ఇదంతా దొంగ వేషమనుకుంటున్నట్లున్నారని మనసులో బాధ పడింది. పైకి మాత్రం "ఊ"— అని అనగల్గింది.

"నాకేం తెలుసు నీకు ఇలా ఉంటుందని ? రేపు సాయంత్రం మా మేనేజర్‌ను భోజనానికి పిల్చాను తారా ?"

'అయ్యో .... మరెలా ? .... నాకు బాగయిపోతుందిలెండి" తార ముందు తన భర్తను గూర్చి చులకనగా తలంచినందుకు బాధపడింది.

"నీకు జ్వరం తగ్గినా చెయ్యలేవు సుమా? ఏం చేద్దాం ?" .... అతడు మాట్లాడుతున్నాడు. తారతో కాక తనతోనే మాట్లాడుకున్నట్లుంది. తార భర్త ముఖంలోకి జాలి మిళితమైన చూపులతో చూస్తూ "తగ్గకేం చేస్తుందిలెండి! రేపు సాయంత్రానికి కదా ? మీరు సెలవుపెట్టారంటే అంతా సవ్యంగా జరిగిపోతుంది. .... మీరంతగా విచారించవలసినపనే లేదు."

గోపాల్ తల అడ్డంగా ఆడించాడు అలా కాదని. తార ముఖం ఎంతో పీక్కుపోయి కళా విహీ

వంగా ఉంది. రొంపతో కంఠం మారిపోయింది. ఈ పరిస్థితుల్లో ఆమె అంత త్వరగా మామూలు మనిషి అవుతుందనుకోటం ఒట్టి భ్రమే అవుతుంది. ఎంతైనా కనీసం రెండు రోజుల వరకైనా ఆమెకు పూర్తి విశ్రాంతి అవుసరం. ఇవే ఆలోచనలతో ఆమెను చూస్తూ మారు మాట్లాడకుండా కూర్చున్నాడు.

పిల్లలొచ్చేసరికి ఆరున్నరైంది. వాళ్ళకి గుడ్డలు మార్చి ముఖాలు అవీ కడిగి పాలు కలిపి అందరికీ త్రాగనిచ్చాక డాక్టరుకోసం బయలుదేరాడు.

లేడీ డాక్టరు వచ్చి చూచింది. ఇంజక్షన్ ఇచ్చి మందులు, మాత్రలు ఇచ్చి బాగా విశ్రాంతి అవసరం అని చెప్పి వెళ్ళిపోయింది. తార శ్వాస క్రమబద్ధమైంది. నిద్రపోయిందనుకుని గోపాల్ హోటల్ నుంచి భోజనం తెచ్చి తాను, పిల్లలు తిని పడుకున్నారు.

గోపాల్‌కు ఎంతకూ నిద్ర పట్టింది కాదు. తను ఆ కంపెనీలో చిన్న ఉద్యోగంలో ఉన్నాడు. ఆఫీసరు వచ్చాడు. క్రొత్త బ్రాంచికి అసిస్టెంటు మేనేజరు కావాలి. తనబోటి వాళ్ళలో ఒకరిని ఎన్నుకునేందుకు వచ్చాడు. అతని ప్రోగ్రామ్ నిండుగా ఉంది. రేపు సాయంత్రం ఖాళీగా ఉన్నాడు. అందువల్ల భోజనానికి పిల్చాడు. అతడు పంజాబీ. తారకు పంజాబీ వంటలు తెలుసు. వారు కొన్నాళ్ళు హైదరాబాద్‌లో ఉన్నప్పుడు వాళ్ళ ప్రక్క ఇంట్లో పంజాబీ దంపతులుండేవారు. రెండు కుటుంబాలకు స్నేహం బాగా కుదిరింది. అప్పుడే నేర్చుకుంది తార. మామూలుగా రోజూ చూస్తుంటేనే వచ్చేశాయి గానీ ఒకప్పటికి అవి అవసరపడ్తాయని ఆమె అనుకోలేదు. తారకు నమ్మకంగా అన్న ధీమాతో ఆయనను ఆహ్వానించాడు. కానీ .... అంతా తారుమారయ్యేలా ఉంది .... తార ఇప్పుడే లేచి తిరగలేదు .... ఆ వంటలు చేయలేదు .... ఏం చెయ్యాలి ?

పిల్లలు ముగ్గురు మూడు సీమ టపాకాయ లనుకోవాలి. ఆరున్నర సంవత్సరాల అరవింద్ ఆటంబాంబులా హుషారుగా ఉంటాడు. అయిదు సంవత్సరాల శాంతి, మూడున్నర సంవత్సరాల అరుణ్ చిరిపితనపు తునకలు. వాళ్ళ ముగ్గురుని సర్ది బడికి పంపేసరికి ఇద్దరి తల ప్రాణాలు తోకకు వచ్చేవి. వాళ్ళు అలా రిక్షా ఎక్కి వెళ్ళిన పది నిముషాల వరకు తార, గోపాల్ ఏమీ చేయలేక విశ్రాంతిగా హాల్లో కుర్చీలలో నిశ్చింతగా కూచోటం పరిపాటి. గాలి వానానంతరం ప్రశాంతత ఉన్నట్లుండేది.

మరుసటిరోజు శనివారం. పిల్లలకు ఒక పూట మాత్రం బడి. గోపాల్ గుండెలు ఝల్లుమన్నాయి. అమ్మో — పిల్లలు — ఇంట్లో ఉంటే అయినట్లే. ఏంచెయ్యాలి? ఎవరింటికైనా పంపితే — ఎవరు మాత్రం భరించగలరు ? అరగంట — లేక గంట అయితే మొగమాటం కొద్దీ భరించి వాళ్ళను చూసుకోగలరు గాని, మూడు నాల్గు గంటలు సహించగలరా? చెప్పొద్దూ — తను తండ్రి కాబట్టి ఓర్చుకోగల్గుతున్నాడు. పరాయిపిల్లలయితే తను మాత్రం ఓర్చుకుంటాడా ?'' హద్దూ పద్దూ లేకుండా పెంచుతున్నారు— మరీ విపరీతం'' అని కూడా అనేసేవాడే.

ఆలోచించేకొలది—సాలెగూడులో చిక్కుకున్న ఈగలా సమస్య మరీ క్లిష్టమైపోతుంది.

ఇందులో ఇరుక్కున్నాడు. వెనుదిరిగిపోలేడు. ఎలాగైన, ఏదో వంట వండి ఆఫీసరును మర్యాద చేయాలి. తప్పదు. ఇదే మార్గం కనబడింది. పరిస్థితులకు తలొగ్గి సముదాయించుకుని పడుకునేసరికి అర్ధరాత్రి అయింది !

తెల్లవారి లేచి గబగబ అన్ని పనులు కానిచ్చాడు. తారకేమాత్రం సుళువుగా లేదు. ఇంకొంచెం ఎక్కువైనట్లుంది. నీళ్ళు కాచి ముఖం కడిగించి కాఫీ యిచ్చాడు. పనావిడతో గదంతా డెటాల్ వేసి కడిగించాడు. ఆమె గది బల్లమీద మందులు, ఫ్లాస్కు, థర్మామీటరు అన్నీ చక్కగా అమర్చాడు.

క్రిందా మీదా పడి ముగ్గుర్నీ తయారుచేసి బడికి పంపాడు. స్నానంచేసి వండిన అన్నంలో మజ్జిగ పోసుకుని గబగబ తినేసి ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

తార మగతగా మంచానికి అతుక్కుని పడుకుని ఉంది.

పన్నెండు గంటలకు ముందే గోపాల్ వచ్చేశాడు. ఆందోళితహృదయంతో తారను సమీపించాడు. జ్వర తీవ్రత తగ్గింది. 'హాయి' అనుకున్నాడు. పాలు కలిపి ఇచ్చేశాడు.

తలుపుమీద దబదబ బాదిన శబ్దం. పుత్ర పుత్రికా రత్నాల గోల అది. గోపాల్‌కు అసలు సమస్య ఎదురైంది. కోపం వచ్చింది. తలుపు తెరిచాడు. "నాన్నా .... నువ్వు ఆఫీసుకెళ్ళలేదా ?"

"మీకు సెలవా ?" "మమ్మల్ని సర్కస్‌కు తీసుకెళ్ళవా ?" జోళ్ళు విప్పుకుంటూ, పుస్తకాల సంచీలు భుజం దిగకముందే గోల ప్రారంభించారు.

మామూలు రోజుల్లో అయితే తగిన సమాధానాలు చెప్పేవాడు. కానీ ఈరోజు అంత ఓపిక లేదు. తీరా శ్రమపడి వాళ్ళ ఆఫీసరుకు మర్యాద చేసే సమయంలో ఈ అల్లరిమూక ఏం గొడవ చేసి తంటా తెస్తారో అని బెరుకుగానే ఉంది. అందుకని వాళ్ళమీద మరీ కసిగా ఉంది.

ముగ్గుర్నీ కుళాయి దగ్గరకు తీసుకెళ్ళాడు. ఏమీ మాట్లాడలేదు. వాళ్ళకు అంటిన దుమ్ము ఒదిలిపోయేలా కడిగి అన్నంపెట్టి ముగ్గుర్నీ తార దగ్గరకు తీసుకెళ్ళాడు. తార కొద్ది క్షణాలు వాళ్ళతో ముచ్చటించింది. గోపాల్ బయటికి వెళ్ళాడు. కొంత సేపటికి గోపాల్ గదిలోకి వస్తూ పెద్ద పేము బెత్తంతెచ్చి, సర్కస్‌లో ఆడించినట్లు "ఝ ఫ" మని శబ్దం చేశాడు.

పెద్దవాళ్ళిద్దరు హాస్త బెదిరారు. చిన్నవాడు మాత్రం "నాన్నా 'జంప్' మని మళ్ళా అనిపించు ...." అన్నాడు.

"ఆ. ఆ. అనిపిస్తాను. ఆగరా" అన్నాడు. నవ్వు వచ్చింది గాని ఎంతో ప్రయత్నం మీద నవ్వు ఆపుకోగల్గాడు.


"ఏయ్. వినండి. ఇవ్వాళ మనింటికి ఒక పెద్ద మనిషి వస్తారు ......"

"అంటే పెద్దగా ఉంటాడా నాన్నా" శాంతి కళ్ళు పెద్దవిచేసి ప్రశ్నించింది.

"లేదు .... అంటే ఒక మామయ్య వస్తారు."

"హో .... మనకు చాకలెట్లు అవీ తెస్తారు మామయ్య కదా ?"

అరుణ్ ముఖం అరవిందమైంది.



"ఈ మామయ్య తీసుకురారు."

"ఎందుకు మంచారు కారూ ?" అరవింద్ తేల్చాడు.

"అయ్యో—చాల మంచి మామయ్య. గెడ్డం ఉంటుంది. తలపాగా చుట్టుకుంటాడు. ఏమిటి—ఎందుకు అని అడక్కూడదు ?"

"ఎందుకని ?" రెండు కంఠాలు శృతి కలిపినై.

"ఆయనకు అలా అడిగితే కోపం వస్తుంది ?"

"కోపం వస్తే ఏం చేస్తారు ?"

"నన్ను పన్లోనుంచి తీసేస్తారు ?"

"అప్పుడు ?"

"మనకు తినటానికి ఏమీ ఉండదు. ఈ ఇల్లు ఉండదు. మీకు చాకలెట్లు, క్రొత్త గౌన్లు షర్టులు, లడ్డూలు, ఏవీ ఉండవు."

"అయ్యో" నిజంగానే—పిల్లల ముఖంలో దిగులు కానవచ్చింది.

"అందుకని, మీరు బుద్ధిమంతుల్లా ఉండాలి. మామయ్య రాగానే నమస్కారం చెయ్యాలి. చక్కగా కుర్చీలల్లో అల్లరి చేయకుండా కూచోవాలి. లేక పోతే అమ్మ గదిలో ఇక్కడే చాపమీద ఆడు కోవాలి."

"మీరేం చేస్తారు ?" శాంతి విసుగ్గా అడిగింది. గింది.

"మామయ్యగారు భోజనానికి వస్తారా. నేను వంట చెయ్యాలి. ఇప్పటినించి సాయంత్రం మామయ్యగారు వెళ్లేవరకు గోల చేశారో వీపులు బద్దలవుతాయి జాగ్రత్త—తెలిసిందా ?" కళ్లెర్ర జేసి ఉరిమిచూచి బెత్తాన్ని ఝళిపించాడు. పిల్లలు నిజంగానే భయపడి వెనక్కు తగ్గారు.

"తెలిసిందా ?" అని హుంకరించి గబుక్కున వెళ్లిపోయాడు. పిల్లలతో ఇదే మొదటిసారి ఇంత కఠినంగా ఉండటం. నాటకంలో తన పాత్రను ఒప్పగించినట్లు ఈ సమయంలో కఠినత్వాన్ని చవి చూపించాడు. అతడు స్వతః కోపదారి కాడు. అందు వల్ల మెత్తబడకముందే వాళ్లను ఒదిలి వెళ్లి పోయాడు.

పిల్లలు బిక్కుబిక్కుమంటూ కూచున్నారు. ఏదో విషమ పరిస్థితి వచ్చిందని గ్రహించారు. లేకపోతే నాన్నకు అంత కోపం లేదే ! తారకు నవ్వు వచ్చింది. గోడవైపు తిరిగి కళ్లు మూసు కుంది. కానీ పిల్లలంటే ఆమెకూ భయంగానే ఉంది.

గోపాల్ బజారునించి పండ్లు, ఐస్‌క్రీమ్, బాదంహల్వా తెచ్చాడు. ఇంట్లో అన్నం— సాం బారు— బంగాళాదుంప వేపుడు— అప్పడాలు, పెరుగు— చేసి పెట్టాలని అనుకున్నాడు.

ఇల్లంతా శుభ్రంగా సర్ది పిల్లలకు ఏవి గుడ్డలు వేయాలో తీసిపెట్టుకుని— తారకు కావలసినది అందించి— ఒక్కసారి పిల్లలకు భద్రం చెబుతూ హెచ్చరించి వంటింట్లోకి దూరాడు. బెత్తం అక్కడే ఎదురుగా ఉంచాడు.

వంటిల్లు కొద్ది దూరంలో ఉంది. ముందు నాలుగు గదులు. అవుట్ హవుస్‌లాగున వంటిల్లూ భోజనాల గదీ స్వంత ఇల్లు— ఏ కాలం నాటిదో— కానీ మరీ పాతగా లేదు. భోజనాల గదిలో పీటలు వేసి అన్నీ సర్ది పెట్టుకున్నాడు. వంట ప్రారంభించే సరికి ఆరు గంటలైంది. కుంపటి, స్టౌ పోటీ చేస్తున్నాయి. గోపాల్ పంచెపైకి గోచి భుజం మీద కండువాతో పాకశాల వ్యూహంలో నిమగ్నమై పోయాడు.

తన కార్యక్రమం ఇంతవరకు ఏ విధమైన లోపం లేకుండా భంగం కలక్కుండా సాగినందుకు తన్ను తానే ఒక్కసారిగాదు గదా వేయిసార్లు అభినందించుకున్నాడు.

పాపం పిల్లలు నిజంగానే హడలి పోయారు. గదిలో కూచుని ఆడుకుంటున్నారు కాబోలు ఏడు గంటలైంది. వాళ్ళ దుస్తులు మార్చాలి. ఎనిమిది గంటలకు రావలసినదిగా కోరినా ఆఫీసరు ముందు గానే రావచ్చు !

అంగణం దాటి వెనుకవైపు వరండా సమీపించాడు. కానీ పిల్లల సందడి లేదు. పాపం— కుక్కిన పేన్లలా ఉన్నారు— అనుకుని ఒక గది దాటాడు. ఇంకా శబ్దం లేదు. ప్రక్కగదిలో తార ఉంది. తారా— అని నెమ్మదిగా పిల్చాడు.

"ఊ. . . . వంట అయిపోయిందా ?" అంది నీరసంగా.

"అయిపోయినట్లే— పిల్లలేరీ ?" అన్నాడు.

"మీ ఫ్రెండ్ వచ్చాడు. పిల్లలు పార్కుకు వెళ్తామని తొందరచేశారు. . . . వాళ్ళకూ పొద్దు పోతుందని పంపాను" అంది.

"సరే—సరే..... అంతా నిశ్శబ్దంగా ఉంటే ఆశ్చర్యపోయాను. కాస్త పూరీలు వత్తాలి.... అంతే.. నీకు ఏమైనా.... ?"

"అహ—నాకిప్పుడే ఏమీ వద్దు. ఇంత శ్రమ పడుతున్నారా. హోటలు నించి తెచ్చిపెడితే...."

అతను అడ్డు తగిలాడు "ఏం మర్యాద చెప్పు ? ఏదైనా ఇంటి భోజనంతో సాటిరాదు.... గంగ గోవుపాలు.... లాగ.... ఏమంటావు ? నాకిప్పుడు ఒకే కోరిక.... నన్ను సెలెక్టు చేసుకోవటం అటుంచు.... మన మర్యాదలో లోటురాకండా.... కోపం తెచ్చుకోకపోతే పదివేలు.... సరే.... వస్తా.." అంటూ వెళ్ళిపోయాడు. భర్త శ్రమపడటం చూస్తూ నిస్సహాయంతో చూస్తూ కన్నీరు పెట్టుకుంది తార.

కొద్దిసేపటికి నిప్పులున్న గరిటెతో వచ్చాడు. తార కాళ్ళకవతలివైపున ఉంచి ఇంత సాంబ్రాణి పొగవేసి, కాసేపాగి కిటికీలన్నీ తెరచి వెళ్ళిపోయాడు. తార తృప్తిగా కళ్ళు మూసుకుంది "హే భగవాన్.... వారి శ్రమకు ఫలితం దక్కనివ్వు" అని మనసార వేడుకుంది.

తారకు ముందు గదిలోంచి మాటలు విన్పించాయి. తన గదికి ముందు డ్రాయింగ్ రూమ్‌కు తలుపే అడ్డం.

చిన్నారి చిలిపి తునకలు

జోతిష్యుడు : మీాకు ఈ సంవత్సరం పెళ్ళిగండం ఉంది.

యువకుడు : బాబోయ్ ! నాకేమిటి గతి ?

జో : వంటగది ...

కె. రంగారావ్ (కాకరపర్రు)

పిల్లల మాటలు స్పష్టంగా విన్పిస్తున్నాయి. ఇంకొకతని మాటలు విన్పించాయి. తార చెవులు రిక్కించి వింటుంది....

"మీ నాన్నగారేం చేస్తున్నారు ?" ఆ కంఠం క్రొత్తగా ఉంది.

"మీ నాన్న వంట చేస్తున్నారా"

అహ్హహ్హా—అని నవ్వు.... పిల్లలు గూడ నవ్వారు. ఎందుకో ! ఒకరు నవ్వితే అకారణంగానే నవ్వుతారు పిల్లలు.

ఆతని మాటలు కొత్తగా ఉన్నాయి. ఆమె కేదో స్ఫురించింది. గుండెలు ఝల్లుమన్నాయి. నెమ్మదిగా లేచి తలుపు కన్నంలోంచి చూచింది. ఆ చూచిందే తడవులేని శక్తి తెచ్చుకుని గుమ్మంలో కెళ్ళి నుంచుంది.... భర్తను పిలవాలని. నెమ్మదిగా పిల్చింది. వినబడితేగా ? గోపాల్ రాలేదు. ఆమె నుంచోలేక మంచం మీద పడుకుని వారి సంభాషణ వింటోంది.

తార చూచేసరికి ఒక గడ్డము తలపాగా గల వ్యక్తి ఒడిలో అరుణ్ కూచుని ఉన్నాడు. ప్రక్క కుర్చీలో పెద్దవాడు, ఆయన ప్రక్కలో శాంతి ఉన్నారు. తార గ్రహించింది అతను వాళ్ళ ఆఫీసరని.

కాసేపాగి మళ్ళీ భర్తకోసం వెళ్ళింది.... ఫలితం శూన్యం. పిల్లలను పిల్చింది మెల్లిగా.... వారసలీలోకంలో ఉంటేగా ? తారకాళ్ళు తడబడ్డాయి. విధిలేక వెళ్ళి కూచుంది.మంచం ఇంకాస్త తలుపుకు సమీపంగా జరిపింది.

".... అయితే మీరేనా మామయ్య ?" అరుణ్ ప్రశ్న.

"మాకు ఇంకో మామయ్య ఉన్నాడు. చాల మంచి మామయ్య" శాంతి అంటోంది.

"నేనూ మంచివాడినేగా ?"

"అవును మా నాన్న చెప్పాడు.... కానీ.... మీరు ఏమీ తేలేదుగా ? మా మామయ్య ఎన్నో మిఠాయిలు తెస్తాడు"

అరవింద్ ధీమాగా అంటుంటే తార కోపంతో ఒణికి పోయింది.

మళ్ళీ భర్తకోసం వెళ్లింది. స్నానాల గదిలో చప్పుడు. గడియారం ఏడూ పదిహేను అయినట్లు చూపుతోంది.

నీరసంతో మళ్ళీ వెళ్ళి కూచుంది ఒరగా.....

"మా మామయ్యకు గెడ్డం.... సేమ్యాలు.... ఉండవ్"

అరుణ్ మాటలకు పిల్లలతోపాటు ఆయన కూడ నవ్వేశాడు. తారకు చిరునవ్వురాక తప్పిందికాదు.

శాంతి అంది: "అహ .... అహ హ.... సేమ్యాలు కాదురా మీసాలు"

"నీ పేరేంటి ?" ఆయన అడిగాడు.

"నాపేరేమో అరవింద్— ఇదిగో శాంతి, ఇడుగో అరుణ్"

"నా పేరు అలున్‌కాంత్"

"వాడికి 'ర' పలకటం రాదులెండి. అరుణ్ కాంత్...." శాంతి స్పష్టీకరించింది.

"నీ పేరు ఏమిటి ?" శాంతి అడిగింది.

"వాట్ ఈజ్ యువర్ నేమ్ ?" అరవింద్ ప్రశ్న.

"నా పేరు అమర్‌సింగ్"

"సింగ్ అంటే" శాంతి ప్రశ్నవేసి ముఖంలోకి చూస్తోంది.

"తెలీదూ ఎస్. ఐ. ఎస్. జి. సింగ్ అంటే వాడు.... మా మదర్ చెప్పారు.... నీకు తెలీదులే.."

"ఓహో వాడు అనొచ్చన్నమాట. అమర్ వాడు.... బలేగా ఉంది పేరు...." కిలకిల నవ్వింది శాంతి.

అతను హాయిగా నవ్వాడు. "మరి మీ నాన్న గారి దగ్గర కెళి ...."

ఒక్కసారి గోలపెట్టారు.... అదీ చాలా నెమ్మదిగా "మా నాన్న తంతాడు.... ఏమన్నాడంటే.... ఒరేయ్ ఇప్పటి నుంచి సాయంత్రం దాక గోలచేస్తే వీపులు పగలగొడ్తాను అని. ఇప్పుడు వెళ్తే— అక్కడే ఉంది బెత్తం.... చావ బాదేస్తాడు. మేము వెళ్లము."

"మీ అమ్మగారితో చెప్పండి"

"మా అమ్మకేమో జ్వరం. పడుకుంది" శాంతి మామూలుగా అనేసింది.

తార మనస్సులోనే శాంతి రెండు చెవులు గిరగిర మెలిపెట్టేసింది.

గడియారం చూచింది. ఐదునిమిషాలన్నా దాటలేదు ! "మా నాన్న ఐస్‌క్రీమ్ తెచ్చాడు" అరుణ్ నోటినిండా పల్కాడు. "బాదం హల్వా కూడ" శాంతి కలిపింది.

"మీ కిష్టమేనా ?"

"ఓ! చాల ఇష్టం కానీ జబ్బు చేస్తుందని మాకు పెట్టరు.... వాళ్లిద్దరే తింటారు ? వాడూ.. మాకు జబ్బు చేస్తుందట. వాళ్లకు చెయ్యదు. ఎందుకు ?"

"మేమంతా పెద్దవాళ్లం. అందుకని" వాడు అన్నాడు.

"ఐస్‌క్రీమ్ మాకూ ఇష్టం. నువ్వు కూడా ఒక్కడివే తింటావా ?" గోముగా అడిగాడు అరుణ్.

"లేదులే మీకూ పెడ్తాము" అతను అన్నాడు.

"మా నాన్న తిడితేనో ?"

"నన్ను తిట్టరులే.... అసలు మిమ్మల్ని కొడతారా ఎప్పుడైనా"

"ఉహూ కోపం వస్తే పొడలకొడ్తారు గానీ కొట్టరు...." శాంతి అంది.... "అరవింద్‌ను కొడ్తారు."

"మరేమో వో సారేమో సిగరెట్ తాగాడు" శాంతి అంది.

"అహా—ఎట్లా ఉంటుందోనని ఆ సోఫాలో అలా పడుకుని కాల్చాను లెండి.... భారం వేసి దగ్గాను. అమ్మ చూచింది. అంతే.... నాన్న బెత్తంతో బాదాడు....."

"అసలు నీకు సిగరెట్ ఎక్కడిది ?"

"ఉన్— చాక్‌లెట్లు కొనుక్కోమని అమ్మ రెండు అణాలిస్తే అందులో ఒక సిగరెట్ కొన్నాను. ఇంకోటి నా జేబీలో ఉంది...."

"ఏదీ" ఆయన ఆత్రంతో అడిగారు.

అరవింద్ దూరంగా వెళ్లి జేబులోంచి ఒక సిగరెట్ తీసి నోట్లో పెట్టుకున్నాడు.

"ఆ.... ఆ..." అంటూ ఆయన ముందు కెళ్ళారు.

తార గబుక్కున లేచి కన్నంలోంచి చూసింది. కోపంతో కళ్ళు కెంపులయ్యాయి. అరవింద్ ఠీవిగా నోట్లో సిగరెట్ పెట్టుకుని వెనక్కి జరుగుతున్నాడు. ఆయన గబుక్కున రెక్క పుచ్చుకుని నోట్లో సిగరెట్ లాగాడు. సిగరెట్ చేతి కంటుటం అతను విరగబడి నవ్వటం.... తార కంతా అయోమయంగా ఉంది. శాంతి నవ్వు.... అరుణ్ నవ్వు....

"యూ— నాటీ" అంటూ ఆయన ఆ సిగరెట్ను నాల్గు ముక్కలు చేసి తలొకటి ఇచ్చి తనొకటి నోట్లో వేసుకుని నవ్వుతూ కూచున్నారు. తార ఆరాటం తగ్గింది... వేదన... వెంకిఘటం అనుకుంది.... ఇంకా ఏం చేస్తారోనని అతి ప్రయత్నంతో వంటింటి వైపు కెళ్ళింది. వంటిల్లు గొళ్ళెం పెట్టేఉంది! ఎక్కడికో వెళ్ళారనుకుంది. బాత్‌రూమ్ తెరచే ఉంది. తార భయం భయంగా వచ్చి కూచుంది.

"అరె.... మీకు నల్లకళ్ళద్దాలున్నాయే" అంటూ అరుణ్ కూలింగ్‌గ్లాసెస్ జేబులోంచి లాగాడు.

ఆయన వాటిని తీసి భద్రంగా బల్ల మీదుంచాడు. అరుణ్‌కు నచ్చలేదు "నాకు ఆ కళ్ళజోడంటే భలేగా ఇష్టం. మా నాన్నని పెట్టుకుంటాను" అని ఒళ్ళోంచి దిగి బల్ల మీదున్న గోపాల్ కళ్ళజోడు అందుకోబోయాడు— అంతే.... వెంటనే అరవింద్ గట్టిగా అన్నాడు.

"ఒరేయ్.... అవి నాన్నగారివి.... పెట్టుకున్నావంటే పాడైపోతాయి తెలుసా? ఇంద మామయ్యగారిది పెట్టుకో" అంటూ అరుణ్‌కు అందించాడు.

ఆయన హాయిగా నవ్వాడు. తారకూ నవ్వాగింది కాదు— మళ్ళీ భయం!

అరుణ్ పెట్టుకున్నాడు. పౌర్ణమి చంద్రబింబంలా ముఖం ఆనందంతో నిండిపోయింది.

మళ్ళీ ఆయన తొడమీద కూచునేందుకు వస్తూ అరవింద్ కాలు తగిలి బోర్లా పడ్డాడు. కళ్ళజోడు క్రింద పడింది.

"అయ్యో" అంటూ అరవింద్ వాటిని చేతిలోకి తీసుకుని పరీక్షగా చూడసాగాడు.

ఆయన ఆత్రతతో అడిగారు "పగిలాయా?"

"ఊహూ—" అని తల ఆడించాడు.

"పగిలినా పర్వాలేదు.... కదూ అరవింద్? మామయ్యా! మరి అరుణ్ ఒకసారి ఏం చేశాడో తెలుసా?.... ఒక కప్పు పగలగొట్టి, జిగురు, గోంద్ అంటే గమ్‌వేసి అతికించాడు. అలాగే పెట్టాడు. అమ్మ చూసి మా అందరితో నవ్వింది.... ఒకటేగా నవ్వేశాము... ఇహి ఇహి.... హీ...." ఆయన నవ్వారు. కానీ వెంటనే ఆగిపోయారు. అరుణ్ చిన్నముఖంతో పిల్లవంక చూస్తున్నాడు.

"నా...అరుణ్ కూచుండుగాని...మరేం భయం లేదులే"

అరుణ్ కూచున్నాడు. "మీరంత మాలామంచోళ్లు" అన్నాడు కుదురుగా సర్దుకుంటూ.

'మీరందరు కూడ మంచివాళ్లే...కదూ అరవింద్.'

"ఔను. మేమందరం మంచివాళ్లం...... కానీ ఎవరు అనరు......" అన్నాడు.

ఆయనకు నవ్వు తెరలుతెరలుగా వచ్చింది. తారకు మహాగిలదీశాడు. భళ కోపం కోసిక దొంగకుని మరొకమారు వెళ్ళిందిగాని గోపాల్ లేడు. ఎక్కడికి

చిన్నారి చిలిపి తునకలు

వెళ్లినట్లు? మళ్ళీ తన స్థానానికొచ్చి చేరగిల బడింది. గడియారం ఏడు ముప్పైఐదు చూపుతోంది.

"మామయ్యా....పొడూ....ఇక్కడికి సర్కస్ వచ్చింది....మరేట సైకిల్ త్రొక్కే అతనిమీద ఒక అబ్బాయి మెడమీద, మరిద్దరు చెరొక చేతి మీద కూచున్నారట. ఎవరూ ఏమీ పట్టుకోరు.... ఎలా చేస్తారో...కదూ?" అరవింద్ సర్కసు వచ్చి నప్పటినుంచి రోజుకో పందసార్లైనా వెళ్లాలని అనుకునేవాడు. ఆ ధ్యానలోనే అడిగాడు.

"ఏముంది? మామ మెడమీద మువ్వ కూచో.... ఆ చేతి మీద నేను, ఈ చేతిమీద నేను, ఈ చేతిమీద అరుణ్ ... ఊ ఎక్కు అరవింద్ అరుణ్ లేచినుంచో... మామయ్యా లేవరి...నడువు లే. సైకిల్ లేదుగాని...లే.....లే."

ఆయన ఎంత వారించినా వినటంలేదు. తార కన్నంలో చూడలేక వడుంవాల్చి ఐదు క్షణాలన్నా కాలేదు, పిల్లలు ఒకటే గోల చేస్తున్నారు.. ఇక లాభంలేదు. గబుక్కున లేచి— దుప్పటి నిండుగా కప్పుకుని గదిలోకొచ్చింది. ఆమె కళ్ళబడిన దృశ్యం

పెండ్లి చూపులకు వచ్చిన పెద్దమనిషి : మీ అమ్మాయికి పాటలు పాడటం వచ్చునా?

పిల్లతండ్రి : ఎందుకండీ! అమ్మాయితో పాటు ట్రాన్సిస్టర్ పంపుతాముగా!

ఎ. కృష్ణయ్య (తిరుపతి)

ఆమెను ఆవేశవంగా చేసింది. కొయ్యబారి అలా కళ్లప్పగించి చూస్తోంది.

పాపం ఆయన అతికష్టంతో లేచాడు. శాంతి, అరుణ్‌లు చేతులమీదెక్కటానికి గోల చేస్తున్నారు. అప్పుడే మెడలమీద స్వారీ చేస్తున్న అరవింద్ చేతులు పైకెత్తి గోలగోలగా అరుస్తున్నాడు.

"ఒరే...దిగండి" అంది తార కటువుగా.

తల్లిరాక గమనించకుండా. ఆమె స్వరం వినగానే అరవింద్ ఒక్క దూకున క్రిందపడ్డాడు. శాంతి అరుణ్‌లు వారి ప్రయత్నం విరమించుకున్నారు. ఆయన కాలరు సరిచేసుకుని అతి ప్రయత్నంతో చిరునవ్వు నవ్వారు.

పిల్లలు ముగ్గురు బొమ్మల కొట్టిన రాళ్లలా అతి అణుకువతో నుంచున్నారు.

తార వినయంగా నమస్కరించి అంది, "నాకు వంట్లో కులాసాగా లేదు. మీకు తగిన మర్యాద చేయలేక పోయాను...క్షమించండి. పిల్లలు వాళ్ల తుంటరి వాళ్ళు..... మీరన్యథా భావించకండి.... వారు లేరు. ఎక్కడికో వెళ్లారు....." హిందీలో మాట్లాడుతూంటే ... అంతలో నగర్చుకుంటూ గోపాల్ ముందు వాకిలిలోంచి లోపలికి వచ్చాడు.

ఆయనకు సవినయంతో నమస్కరించి "మీ దు

వచ్చి అరగంట దాటినట్లు ప్యూన్ చెప్పాడు. సార్కి లేట్ అయినందుకు క్షమించాలి. మీరు....?...మీకెంతో శ్రమ కల్గించాము....మా ప్రక్క ఇంట్లో వారబ్బాయికి ఫిట్స్ వచ్చాయి. ఆయన లేరు పాపం. వెనుక వైపు పిట్టగోడ దగ్గరకొచ్చి చెప్పింది. డాక్టరును తీసకొచ్చి అప్పగించి వచ్చాను. ఆలస్యమైంది...మీరు క్షమించాలి....." గోపాల్ ఇంగ్లీషులో అంటున్నారు.

"మామయ్యకు తెలుగు వచ్చు" అరవింద్ అన్నాడు.

"సార్...మీకు తెలుగు వచ్చునా?"

"అవును ఇరవై సంవత్సరాలుగా ఉంటే రాదూ? మరేం ఫరవాలేదు..పిల్లలతో బాగా ఎంజాయ్ చేశాను"

గోపాల్ గుండెలో ముల్లు గుచ్చుకుంది. చటుక్కున పిల్లల వైపు చూశాడు. ఏమీ ఎరగనట్లు వినయవిధేయతలతోనే సృష్టించినట్లు ఎంతో అమాయకంగా అగుపించారు. తారవైపు చూశాడు. తార పిల్లలవైపు చురచుర చూసి ఆయనను క్షమాపణ వేడి లోపలికెళ్ళింది.

ఆమెకు జర్వం తీవ్రరూపం దాల్చినట్లుంది.

శ్రమ అంతా వృధా అయింది. సెలెక్షన్ మాట దేవుడెరుగు...మట్టూ మర్యాద తెలిని, మూర్ఖులను కోరా? అవమానించాడు అనుకోరూ? ఎందుకిలాగా జరగాలి? పిల్లలను తను ముందే వెళ్ళి ఎందుకు లోపలికి తీసుకురాలేక పోయింది? క్రమ శిక్షణ— హద్దు పద్దు లేకుండా పిల్లల్ని పెంచుతున్నారనుకోరూ...తను వెంటనే ఏందుకు వెళ్ళలేక పోయింది.? పిల్లలైనా వచ్చి ఉంటే వాళ్లను ఆపేసేదే...కానీ...." ఎక్కడలేని నీరసం...ఎక్కడలేని కోపం ఆమె నావరించాయి.

వేగంగ శరీరాన్ని ముడుచుకుని పడుకుంది తార.

గోపాల్ ఆయనకు భోజనం వడ్డించి, పిల్లలకు కొంత దూరంలో ఆకులు వేసి వడ్డించి తనూ కూచున్నాడు. రెండోసారి బెత్తం చూపటంతో వాళ్ళు ఏమీ గొడవచేయకుండా భోంచేస్తున్నారు

గోపాల్ తన సతీమణి అస్వస్థత గూర్చి చెప్తుంటూ తాను శ్రీమతికంటే ఎక్కువ చేయలేక పోయినందుకు నొచ్చుకుంటే వేడాడు ఆయన "పరవాలేదు" అంటూ భోంచేశారు.

భోజనానంతరం ఇల్లంతా చూస్తూ "పెద్ద ఇల్లేనే" అన్నాడు.

"ఔను సార్...! ఆ వేపు గూడా స్థలం ఉండేది. కానీ మా అమ్మగారికి చాలా జబ్బు చేసింది కొన్నాళ్ళే వచ్చింది బొంబాయికి మూడుసార్లు వెళ్లాము. ఖర్చులకు కావలసివచ్చి అమ్మేశాము. ఈ ఇల్లు తాకట్టులో ఉంటే ఎలాగో విడిపించాము"

"మీ భార్య పనిచేస్తుందా?"

"లేదు సార్.....కానీ మిషన్ పని బాగా తెలుసు. పిల్లలకు గుడ్డలు—చివరకి నావి కూడా కుట్టుంది. సంగీతం వచ్చు ఇద్దరమ్మాయిలకు పీడేలు నేర్పుతుంది........"

"ఆ ముందు గది అద్దెకిస్తేనా మీకు ఈ ఇల్లు సరిపోతుంది కదా?" ఆయన చుట్టూ కలయ చూశారు.

"ఔనండి...ఇచ్చాము. పదిహేను రూపాయలు.... కానీ మా పిల్లల అల్లరి భరించలేక ఖాళీ చేశారు.."

"ఏ మయ్యా ఆయనకు బల్లులంటే భయం.

ప్లాస్టిక్ బల్లిని తెచ్చి గోడ కంటిస్తే భయపడి వెళ్ళాడు........'' అరవింద్ చెబుతూంటే....శాంతి అడ్డొచ్చి "ఒకటికాదు...మూడు...బొమ్మలే...అన్నా వివకుండా వెళ్ళిపోయాడు.'' విరగబడినవ్వుతూ అంది.

గోపాల్ ఎంతో ప్రయత్నంతో కోపాన్ని దిగ మింగి పైకి నవ్వుతూ ఎలాగో పిల్లల్ని వేరుచేసి ఉరిమిచూచి ఆయనతో ముందుగదిలో కూచు న్నాడు.

ఓ అర గంటకు కావొచ్చింది. అందరి దగ్గర సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు. పిల్లలతో మరి మాట్లాడలేదు. తారకెంతో ఆశ్చర్యం వేసింది. మాక్కైనా అనలేదు.....పలుకరించలేదు. ఔను వీళ్ళు చేసిన గొడవకు కోపం రాకుండా ఉంటుందా?

అటు ఆయన కదిలీ కదలక ముందే తార పిల్లల్ని దగ్గరకు రమ్మని చెవులు నులిమింది. ముందు గడియ వేసి తార గదిలోకొచ్చాడు గోపాల్.

నేరస్థుల్ని చాపమీద కూచోబెట్టి వాళ్ళు చేసిన ఆగడమంతా తార ఒక్క పొల్లు పోకుండా ఏకరువు పెట్టింది.....

"అసలు మీకెలా కలిశారాయన?" హుంక రించాడు గోపాల్.

"పార్క్‌లో వ్యాన్‌తో తిరుగుతూంటే మాట్లా డించారు. మేము ఇంటికొస్తుంటే మాతోపాటు వస్తానని మమ్మల్నిగూడా కారులో ఎక్కించుకుని వచ్చారు''. అరవింద్ చిన్నగా మాట్లాడుతున్నాడు.

"రాగానే వచ్చి చెప్పలేదేం?" కళ్ళెర్రజేసేసరికి పిల్లలు అదిరిపడ్డారు.

"లోపలికెళ్తే నువ్వు లేవు. అమ్మ నిద్రపోతుంది. ఫరవాలేదు మనం కూచుందాం ..... అంటే కూచున్నాం...........''

"మామయ్యగారని చెప్పావు నాన్నా'' అందుకని శాంతి మాటలు నాన్చింది.

"ఐతే నేను చెప్పినలా కుదురుగా ఎందుకు కూచో లేదు? మీ గొడవంతా ఏమిటి?.......''

పిల్లలకేం అర్థం కాలేదు. గొడవేముంది ? ఎంచక్కా మాట్లాడుకున్నారు. నవ్వుకున్నారు... తండ్రి ముఖంలోకి దైన్యంతో చూస్తున్నారు. భయంగా ఉంది వాళ్ళకి— తంతాడని.......

గోపాల్ హృదయం జాలితో ద్రవించింది. తార ప్రక్కలో కూచుని ఒంటిమీద చెయ్యివేశాడు. తార శరీరం కాలిపోతోంది.

"తారా......అనవసరంగా శ్రమపడ్డావు...ఉద్రేక పడ్డావు. అందుకే జ్వరమొచ్చింది..... పోనీ...మన ప్రయత్నం మన చేశాం.....జయాపజయాలు స్వశ క్త్యాలు కావు. మన తప్పులేదు. కావలసిన విధంగా మర్యాద జేశాము. ఇక ఆయన దయ..... పిల్లలకేం తెలుసు...అనవసరంగా క్షోభపడక.....'' గోపాల్ పాలు త్రాగనిచ్చి తార నిద్రపోయేవరకు దగ్గర కూర్చున్నాడు. పిల్లల్ని పడుకోబెట్టి తను ప్రక్క జేరేసరికి పదకొండు గంటలైంది.

ఆ రోజు జరిగినదంతా సింహావలోకనం చేస్తు న్నాడు.

ఎంతో శ్రమపడ్డాడు......ఆఫీసరు మాటలను బట్టి చూస్తే చాలా సంతోషించినట్టుగానీ .... అసంతృప్తిపడినట్లుగానీ లేదు. పైగా...."నువ్వు బాగా ఉన్నవాడివి... ఇల్లుంది..... రెండువందల యాభై జీతం......కష్టంలేకుండా దినాలు వెళ్ళ బుచ్చగలిగే స్థోమత ఉందిగా... ఇక నీకెందుకు పై ఉద్యోగం ?'' అని ధ్వనించేలా మాట్లాడాడు...

నీ ఉద్యోగానికి నీ తాహతుకు ఇంత ఇల్లు అనవసరం. ఓ భాగం ఇల్లు అద్దెకిమ్మని సలహా.... ఎప్పటిదో ఫర్నిచర్ వెండిసామాను అంతా చూచినాకేం తక్కువ లేదనుకుని ఉండవచ్చు.... ఏమో ఆతని హృదయాలోచనలు గ్రహింప లేదు. ఆశ మాత్రం పూర్తిగ వదలుకోలేదు.

ప్రతి రోజు ఈ నూతన ఉద్యోగం సంగతి ఏమైన తెలుస్తుందేమోనని ఆశతో ఎదురు చూచేవాడు.

నెలరోజులయ్యాక కబురు తెలిసింది. ఏమ ర్జెన్సీ వల్ల క్రొత్త బ్రాంచి స్థాపనకు ప్రభుత్వం అంగీకరించలేదని.

తీరిపోయింది. ఇంతటితో ఆ ఆశ గూడ వద లింది. ఇల్లు చేరగనే తారతో చెప్పాడు. ఆమె విని పూరుకుంది. పోనీ ఆయనకు కోపం లేకుండా ఉంటే చాలు. ఈ పనిలోనే నిశ్చింతగా ఉండొచ్చు.

వారం రోజులకు గోపాల్‌కో ఉత్తరం వచ్చింది. కవరు తెరచి ఉత్తరం చదివి పట్టరాని సంతో షంతో ఇల్లు చేరాడు. ఆ రోజు శనివారం. పిల్లలు ముగ్గురు ఆవేళకి ఇంట్లోనే ఉన్నారు.

ముగ్గుర్నీ కౌగలించుకుని ముద్దులు పెట్టు న్నాడు. అరవింద్ కాస్త సిగ్గుపడ్డాడు. తార

క్లాసులో టీచరు: (పిల్లలతో) శీతాకాలములో రోజు తక్కువ గాను, వేసవిలో ఎక్కువగాను ఎందుకు వుంటుంది ?

విద్యార్థి : సార్ ! చలికాలం చల్లగానుండి, సంకోచము పొందుటవలన, వేసవిలో వేడి మూలమున వ్యాకోచము పొందుటవలనను.

బి. రాంమోహన్ (భాగల్‌కోట)

ఈ దృశ్యాన్ని వింతగా చూస్తోంది. గుమ్మం అవతల నుంచుని గమనిస్తోంది.

తారా.... అంటూ అమాంతంగా చేతుల్లోకి తీసుకుని చెవిలో ఏదో గొణిగాడు. తార కళ్ళు తారక లైనై. భర్త బాహు బంధం నుంచి తప్పుకుని ఉత్తరం అందుకుని చదవసాగింది.

"...... బ్రాంచి స్థాపన ఇప్పటిలో రూపొం దదు. కానీ విన్ను గూర్చి నా మిత్రుడికి చెప్పాను. ఇంకా రెండు నెలలో వారి బ్రాంచి మేనేజరు రిటైర్ అవుతారు. ఆ ఖాళీలో విన్ను వేసుకుంటాడు. విజయవాడకు వెళ్ళవలసి వస్తుంది.

ఈ సందర్భంలో మీ కుటుంబాన్ని గూర్చి కొంత మెచ్చుకోక తప్పదు.

అస్వస్థతగా ఉన్న భార్యతో, ముగ్గురు అల్లరి పిల్లలతో ఇంటిని, ఇల్లాలిని, పిల్లలను ఎంతో నేర్పుతో చూచుకున్నావు. హోటల్ భోజనం గాక నీ స్వహస్తాలతో వండిన భోజనం పెట్టావు. ఇల్లంతా శుభ్రంగా, ఎంతో అమరికగా పెట్టావు. నీ ఆఫీసరును — నీ ఆతిధ్యం కోసం వేచి ఉన్నా

నని విరిగి ఆందోళన పడుతున్నా— పరోపకార చింతతో మీ పొరుగు వారికి సహాయ పడ్డావు.

ముఖ్యవిషయం— పిల్లలను మంచి క్రమ శిక్ష ణలో పెంచుతున్నావు. ఇలా రాస్తున్నానని ఆశ్చర్యం కలుగవచ్చు. బాల్య చాపల్యంతో పిల్లలు అల్లరి పనులు చేస్తారు. చిలిపితనానికి, వారుచేసే గొడవకు కొంత హద్దు ఉంది. ఈ హద్దు మితిమీరి ప్రవర్తించినప్పుడు తప్పక శిక్షించాలి. పిల్లలు ముగ్గురు బుద్ధిమంతులు— వారిలో క్రూర, దుష్ట గుణాలు లేవు. అమాయక, లేత, పవిత్ర హృదయా లవి.... !

నిజం చెప్పాలి. పిల్లలు ముగ్గురు నా హృద యాన్ని ఆక్రమించుకున్నారు. వారితో గడిపిన ఆ కొద్ది మధుర గడియలు, నా మనోఫలకంపై చెరుగని ముద్రలు వేశాయి. అంతరంలో బహుశః వారిపై అంకురించిన మమత కారణంగా విన్ను ఇష్టపడి, నీపై సదభిప్రాయం కల్గించుకున్నా నంటే ఆశ్చర్యం కాదు. ఈ అంతర్గత భావానికో రూపు గల్పించి, పిల్లల భవిష్యత్తును తేజో మయం చేయాలన్న సంకల్పంతో ఈ చిన్న సహాయం చేయగల్గాను.

నీ వ్యక్తిత్వం, అతి స్వల్ప విషయాలలో కూడ అగుపర్చిన జాగరూకత, శ్రద్ధ—సహనం, ప్రజ్ఞ, స్థిర నిశ్చయత సన్నాకర్షించాయి. భావి ఔన్నత్యానికి ఇవేసోపానాలు. ఇటువంటి వాడే మాకు కావలసినది.

అన్నింటికంటే ముఖ్యం— డబ్బు విలువ మీకు తెలుసు. గర్వం— అహంభావం, లేకుండా సంసారాన్ని దిద్దుకురావటంలో మీ నేర్పు నన్నెంతో సంతృప్తి పర్చింది. చేతనైనంతగా శ్రీమతి తార నీకు చేదో డుగా నుండటం శ్లాఘనీయం.

నీకు ఆఫీసరును 'గానీ, పిల్లలకు నేను "పొడు మామయ్య''ను. వచ్చేవారం పిల్లలకు కొన్ని వస్తువులు పంపుతున్నాను.

నాకు సంతానం లేదు. అందుకనే నేమో. పసి హృదయాల్లోని ప్రేమ, సౌకుమార్యాలను గ్రహించి వారి సాన్నిధ్యంలో ఆనందంగా నిశ్చింతగా గడపి వారి ప్రేమను పొందాలని తాపత్రయ పడ్డాను.

మీ కుటుంబాన్ని గూర్చి క్షుణ్ణంగా తెలుసు కుని సంతృప్తి చెందాను.


మీకు ఆశీస్సులు.
ఇట్లు
అమర్‌సింగ్''

తార అప్రయత్నంగా చెక్కిళ్ళపై కారుతున్న కన్నీటిని తుడుచుకుంటూ గాద్గదికంతో అంది " ఎంతటి ఉన్నత హృదయం వారిది?.... '' అంత కన్నా ఎక్కువ మాట్లాడలేకపోయింది.

బిక్క ముఖంతో చూస్తున్న పిల్లల నొక్కొక్క రినీ మార్చి మార్చి హృదయానికి హత్తుకుంటూ ముద్దులు పెడ్తోంది.

ఇదే అదను— సమయం మించిన లాభం లేదను కుని అరవింద్ అన్నాడు: "మరి నాన్నా—అమ్మా... సాయంత్రం సర్కస్‌కు తీసుకెళ్ళరూ?''

భార్యా భర్తలు మధుర మందహాస వదను లైనారు. "అల్లాగే... వెడదాము. మీ పొడు మామయ్య యేమిటో పంపుతారట.'' తార అంటూనే, మధ్యలో అరుణను ముద్దులతో ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ★



కుందేలు యుక్తి

ఒకరోజు కుందేలు కొండవతల తమ్ముడింటికి బయలుదేరింది. దారిలో ఒక పెద్దరాయి ఉంది. దాన్నే అక్కడి ఇండియన్లు (ఎర్ర ఇండియన్లు భారతీయులు కారు.) 'లినెం పెక్' అని పిలుస్తారు. విచిత్రమేమిటంటే అది ఎప్పుడు కిందికి దొర్లిపోతుందా అన్నట్లు కొండ చరియమీద నుంచుని ఉంటుంది: అయితే దొర్లిపోకుండా, ఇంకా, అలాగే వుందనుకోండి. ఎండగా ఉందికదా అని కుందేలు దాని నీడన విశ్రాంతి తీసుకుంది. వెంట తెచ్చుకున్న ఫలహారం తిని ఇలా కన్ను మూసిందో లేదో నిద్ర వచ్చేసింది:

మాంచి నిద్దర్లో ఉండగా పులి గర్జన విని నేలుకుంది. ఇంకేముంది, దగ్గర్లోనే నుంచునుంది ఒక జాగువార్ పులి! తప్పించుకోనటానికయినా వీల్లేదు ఎలా ?

వెంటనే లేచి రాయికి భుజం ఆన్చి, తోసి పట్టుకున్నట్లు నుంచుని, "అయ్యో అయ్యో!" అని వాపోయింది. "ఇలా ఎంతసేపు ఈ రాయిని పట్టుకునుంచోను? ఎంత అలిసిపోయా ?"

పులి ఆగిపోయింది. "ఏమిటి నీగోల!?" అనడిగింది అనుమానంగా.

"ఘోరం, అతిఘోరం!" అంది కుందేలు కష్టంగా. "నాలో ఓపిక పోతోంది! నా భార్య పిల్లల గతేం కాను ?"

పులి కేసంతా తమాషా అనిపించింది. సంగతేమిటో అర్థమయ్యేట్లు చెప్పమంది.

"అయ్యా పులిగారూ," అని సమాధానం చెప్పింది కుందేలు "ఈ రాయి వదిలేశానంటే దొర్లిపోయి నన్నూ, కిందున్న నా కుటుంబాన్ని నాశనం చేసేస్తుందండీ! నాకా ఒకటే దాహంగా ఉంది. ఇంక నా వని ఆకదు!"

పులికి జాలివేసింది. ఆలోచించి చూసింది. "అయితే నేనీరాయి పడిపోకుండా పట్టుకుంటాను. నువ్వెళ్లి నీళ్లు తాగిరా!" అంది.

"పులిగారూ మీరు చాలా మంచివారు. కాని అంతపని మీ కివ్వటం నాకిష్టం లేదు! ఒక వేళ రాయి వదిలేశారంటే..." కుందేలు గొంతుక వణికింది.

"పర్వాలేదులే వెళ్లిరా— రాయి పడకుండా పట్టుకుంటాగా" అని బలవంతం చేసింది పులి.

"మీరంతగా చెపుతూ ఉంటే సరేగాని, వచ్చి ఇలా మీ బుజాన్ని రాతికి ఆన్చి పట్టండి, తర్వాత నేను వదుల్తాను."

కుందేలు అలసటతో కుంగిపోయినట్లు నడిచి వెళ్ళిపోతూ పులిని మరోసారి హెచ్చరించింది.

" జాగ్రత్తండోయ్! ఇప్పుడే వచ్చేస్తా! అంతదాకా వదిలిపెట్టకండేం......"

"సర్లే, వెళ్లిరా!" అంది పులి.


కుందేలు నేరుగా తన తమ్ముడింటికి పరిగెత్తుకుపోయింది.

ఎంతసేపటికీ తిరిగి రాకపోయేసరికి పులికి అనుమానం కలిగింది, కుందేలు నీళ్లు తాగబోయి అలసట మైకంలో వాగులోపడి మునిగిపోలేదుకదా, అని. కానయితే తను రాయి వదిలి పోవటానికి వీల్లేదు. అదిపడిపోతే ఎలా? ఇలా ఆలోచిస్తూనే నిద్రపోయింది. కన్ను తెరిచేసరికి తను అనుకోకపోయినా కూలి పోని రాయిని చూసి సంతోషించింది. ఎంతోసేపు ఆలోచించి చూసింది.

"పోన్లే, ఇన్నిరోజులూ కుందేలు వెర్రిదనుకున్నాను. నీటిలోపడి చచ్చిపోయిందనుకో— దాని దురదృష్టం, కాని మనందరికీ అదృష్టమే!" ★

రామచరిత మానస్

తులసీదాసు



తెలుగు: ముంగర శంకరరాజు

38

చ్యతురాస్యుని సందేశము

ఒక దినము బ్రహ్మదేవుడు నారదుని యమ లోకమునకు పంపెను. సురముని శమనుని యొద్దకు పోయి— "ధర్మరాజా! శ్రీపతి భూలోకమునకు పోయి బహు కాలమయ్యెను. వారు తిరిగి వైకుంఠము చేరుకొనుటకు సమయ మాసన్నమాయెను. నీవు స్వయముగా వెళ్లి శ్రీరామునికీ సంగతి తెలియజేసి రావలసినదిగా నలువ నీతో చెప్పుమని నన్ను పంపెను." అని చెప్పెను.

యముడు బ్రహ్మ సందేశమును తీసుకుని తక్షణమే అయోధ్యకు (ముని వేషముతో) పయనమయ్యెను లక్ష్మణుడు ఆ మునీశ్వరుని ఆదరముతో ఆహ్వానించి అవధేశుని యొద్దకు తీసుకుని పోయెను. దశరథనందనుడు తాపసుని తగురీతి సమాదరించి, "మునీశ్వరా! తమ రాకకు కారణమేమ"ని ప్రశ్నించెను. ఆ ముని వేషధారందుకు "రామచంద్రా! నేను మీతో ఏకాంతమున మాట్లాడదలచి వచ్చితిని. మన సంభాషణ మూడవ వాని చెవిన పడకూడదు. అట్లు వినినవాడు బ్రహ్మ మహేశుడైనను నేను వానిని మరణించినట్లు శపింతును. అని వాక్రుచ్చెను. అందుపైన రఘూద్వహుడు సోదరుని పిలచి "— లక్ష్మణా! నీవే స్వయముగా ద్వారము వద్ద నిలబడి, నాదర్శనార్థమై ఎవరినీ లోనికి రానీయకుము. నాయనుమతి లేక వచ్చిన ఎడల నేనే నిన్ను సంహరించవలసి వచ్చును." అని ఆదేశించి పంపెను.

లక్ష్మణుడు నిష్క్రమించగనే కపటముని కాకుత్స్థునితో "—ఓసర్వజ్ఞా! నేను పరమేష్ఠి పంపగా ప్రచ్ఛన్న రూపుతో వచ్చిన కాలుడను. స్వామీ! మీరు భూలోకమునకు వేంచేసిన కార్యము ముగిసెను. ఇక అవతారము చాలించి శీఘ్రమే స్వధామము చేరుకొనవలెనని పద్మజుడు మీకు నివేదించమని కోరగా వచ్చితిని." అని వచించెను. పిమ్మట వారేదో సంభాషించుచుండిరి.

విధి వైపరీత్యము! ఇంతలో దుర్వాస మహర్షి రామ దర్శనార్థమై ద్వారము కడకు వచ్చెను. సౌమిత్రి నతశిరస్కుడై— పరమాదర భావముతో మునిని ముహూర్త కాలము ఆగవలసినదని అర్థించెను. దుర్వాసుడు అవరోధమును సహించ నేరక "లక్ష్మణా! నీవు నన్నెరగవా! నేనీ క్షణమందే లోనికి పోయి రాముని చూడవలయును. నన్ను అడ్డుపెట్టినయెడల నిన్ను— నీ వంశమును, నీ రాజ్యమును, నీ నగరమును నిముసములో భస్మమగునట్లు శపింతును" అని క్రుద్ధుడై పలికెను.

లక్ష్మణుడా మాటలకు భయ వ్యాకులుడై— అయ్యో, వంశ క్షయముకంటే నేనొక్కడే నశించుట మేలుగదా! యని భావించి— సాహసించి, లోనికి దూరెను. పిమ్మట అతడు దుర్వాసుని ఆగమన వార్త అన్నకు తెలియజేసి, అతని అనుమతిపై మునిని లోనికి గొని వచ్చెను.

లక్ష్మణుడు వైకుంఠము చేరుకొనుట

అయోధ్యా ధీశుడు అత్యాదరముతో దుర్వాసుని ఆహ్వానించి—"ఋషిసత్తమా! నేను చేయదగు సేవ ఏదియో సెలవీయ వేడుచుంటిని—" అని నమ్రుడై [illegible] నుండీ అన్నపానములు లేవు. నేటితో నా ఉపవాస వ్రతము ముగియనున్నది. నిన్ను దర్శించి ఆహారము స్వీకరించుటకై వచ్చితిని. నాకు భోజనము పెట్టించుము." అని దుర్వాసుడు సమాధానమిచ్చెను. ప్రభువు పంచభక్ష్య పరమాన్నాదులతో యతీశ్వరుని క్షుద్బాధ తొలగింపజేసి, సాదరముగ వీడ్కొలిపెను.

దుర్వాసుడట్లు నిష్క్రమించగనే— రఘుకులమణి రామచంద్రుడు ఇతఃపూర్వము తాను చేసిన శపథము, సౌమిత్రి వలన జరిగిన పొరబాటు మనసుకు తెచ్చుకుని, చింతాకులితుడై దుఃఖించసాగెను. దుఃఖమెట్టిదో యెట్టిదో ఎరుగని దాశరథి దుఃఖించుచున్నాడని తెలిసి భరత శత్రుఘ్నులు భయాతురులై పరుగెత్తుకుని వచ్చిరి. రాముడు విషణ్ణ వదనముతో భరతుని చూచి "సోదరా, సత్వరమే గురువుని తోడ్కొని రమ్ము—" అని పలికి నిట్టూర్చెను.

భరతుడు హుటాహుటి గురు గ్రామమునకు పోయి వసిష్ఠుని రథముపై తీసుకుని రాఘవుని చెంతకు వచ్చెను. కౌసల్యా నందనుడంత కుల గురువుకు జరిగిన విషయము— పరేత నాథుని ఆగమనము—తన ప్రతిన—లక్ష్మణుని ప్రవర్తన—సంగతంతయూ సాకల్యముగా వివరించి, విచారమగ్నుడై వ్యథచెందెను.

వసిష్ఠుడు సూక్ష్మజ్ఞుడు. కార్య కారణములు చక్కగ తెలిసిన కాలజ్ఞుడు. కాబట్టి— ఇక సౌమిత్రి అవతారము చాలించుట తథ్యమని— భావించెను. పిమ్మటతడు రామునితో "రామా! విసర్జించుట వధించుటతో సమానమని పెద్దలు చెప్పుదురు. కనుక నీవిప్పుడు లక్ష్మణుని త్యజించిన యెడల నీ శపథము నెరవేరినట్లగును. మరొక మార్గము లేదు" అని తన సమ్మతి తెలియజేసెను.

రామ భరతాదులు శోకోద్విగ్న మానసులైరి. సౌమిత్రి కన్నులు చెమ్మగిల్లెను. 'స్వామి సంపర్కము వదలుకొని సుఖించడమా! అగ్రజుని వీడిన పిమ్మట అసువులు వదలుటే శ్రేయస్కరము.' అని లక్ష్మణుడు నిశ్చయించుకొనెను. పిమ్మట సౌమిత్రి అంజలిఘటించి ప్రదక్షిణా పూర్వకముగా ప్రభువునకు ప్రణమిల్లి గురు భరత శత్రుఘ్నులకు నతశిరస్కుడై నమస్కరించి, అచ్చోటు వీడి సూటిగా సరయూ నది వైపు వెళ్లెను.

"కటి ప్రమాణ జలమధ్య కీనోధ్యాన అఖండ,
యోగయత్న కరి రామకహి పోద్యోనిజ బ్రహ్మండ"

సౌమిత్రి సరయూనదిలో నడుము లోతు నీటిలో నిలబడి, ఆచమించి, అఖండ ధ్యానముతో యోగ స్థితిని పొంది,— రామ— యని ఉచ్చరించి, కపాలమును భేదించుకుని, వైకుంఠ గమనము చేసెను. స్వామికి చతుర్థాంశమైన ఆ శేషుడు లక్ష్మణావతారము చాలించి వైకుంఠము చేరుకొనెను.

రామాదుల వైకుంఠగమనము

సహ జన్ముడు, సహచరుడు, సత్పురుషుడు అగు సౌమిత్రి నిర్గమనముతో సోదరులు శోక సంతప్తులైరి. రాముడు దుస్సహ దుఃఖ పీడితుడై నిట్టూర్చి "భరతా! సౌమిత్రి నన్ను వదలెను. నిర్దయుడై నన్ను

రచయిత కృతజ్ఞత

మానస్' ధారావాహికంగా పత్రికలో ప్రారంభించిన దాదిగా—ఆంధ్రదేశం నలుమూలల నుండీ నన్ను అభినందిస్తూ— ప్రశంసిస్తూ— ప్రశ్నిస్తూ నాకు వ్యక్తిగతంగా అప్పుడప్పుడూ పత్రికా ముఖంగా అనేకులు ఉత్తరములు వ్రాసిరి. అందరికీ సమాధానములు వ్రాయజాలక పోయినందుకు చింతిస్తున్నాను. ఈ విధంగా రామ చరితమానస్ పట్ల తమ ఆదరభావాన్ని వ్యక్తం చేసిన సహృదయులైన పాఠకులకు కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నాను.

ముంగర శంకరరాజు (చిత్తూరు)

వదల దప నగను. ఆ ప్రియ బాంధవుని బాసి నేను ఒక క్షణముండజాలను. నేను నా సౌమిత్రిని చూడ బోవుచున్నాను. సోదరా! ఇక ఈ రాజ్యము భారము నీపై వదలుచుంటిని" అని విలపించెను.

భరతుడా మాటకు శోకాహతుడై మూర్ఛిల్లి తెప్పరిల్లుకుని పైకి లేచి, కేలుమోడ్చి, కంపిత కంఠముతో —"అన్నయ్యా! నిన్ను విడిచి మేము మాత్రము జీవించగలమా? మీ మార్గమే మాకు శరణ్యము." అని కన్నుల నీరు బెట్టుకొనెను. శత్రుఘ్నుడు అప్పటికి దేహమే మరచి నోట మాట రాని స్థితిలోనుండెను. దాశరథి తమ్ముల దీన స్థితి గమనించి—'సోదరా! అట్లయిన కుమార్లను శీఘ్రమే పిలువనంపుము." అని నిశ్వాసించెను.

తదుపరి శ్రీరాముడు భరతుని పుత్రులగు నైనాముని (తక్షుడు) తక్షశిలకు, పుష్కలుని పుష్కర నగరమునకు అధిపతులనుగా జేసెను. లక్ష్మణుని కుమారులగు చిత్రకేతు చిత్రాంగదులను దక్షిణ రాజ్యమునకు పట్టము గట్టెను. దక్షిణ కోసల(అయోధ్య)కు కుశుని, ఉత్తర కోసల(లవ పురము)కు లవుని రాజుగా నియమించెను. శత్రుఘ్న తనయులగు సుబాహునికి మధుర పురిని, యూప కేతునికి విదిశా(విశ్వపురి)ను సమర్పించెను.

ఇట్లు కోసల రాజ్యమును, కోశమును, చతురంగ బలమును పుత్రులకు సమానముగా విభజించి యిచ్చి నీతి వంతులై ధర్మమార్గము దప్పక ప్రేమతో ప్రజాపాలన చేయుచుండుడని వారికి బోధించి దీవించెను. ఆపైన రామప్రభువు బ్రాహ్మణ సమాజమును, యాచక బృందమును రప్పించి వారికి గో—భూ—మణి—రత్న— సువర్ణ—వస్త్రాదు లిచ్చి తుదిసారిగా సత్కరించెను. అంతట వారు అంజలి ఘటించి — "ఓ అవధేశ్వరా! అజన్మాంతము మాకు మీ సేవాభాగ్యము ప్రసాదించితిరి. ఈ దినము మమ్ము అనాథలను చేసి వదలిపెట్టుట ధర్మమా? ప్రభూ మాకీ భోగ ద్రవ్యములతో నిమిత్తమేమి? మేముకూడ మిమ్మనుసరించి వచ్చుటకు అనుమతించవలసినది" అని వేడుకొనిరి. స్వామి వారి అభీష్టమునకు సమ్మతించెను.

రామ భూపాలుడు మహాప్రస్థానము చేయుచున్నాడని తెలిసి, విభీషణ సుగ్రీవాది కపులు, రాక్షసులు దర్శనార్థమై స్వామి చెంతకు వచ్చిరి. సాకేతనాథుడు హితులను యథోచితరీతి సత్కరించి,— విభీషణుని కల్పాంతమువరకు రాజ్యముచేసి అనంతరము తన సన్నిధానము చేరుకొనుమని— ఆశీర్వదించెను. 'జాంబవంతా! ద్వాపరయుగము వరకు నీవు సుఖించుము. అప్పుడు వచ్చి నేను పునః నిన్ను కలసికొందును' అని దీవించెను. సుగ్రీవుడు అంగదునికి రాజ్యమిచ్చి, తాను స్వామిని అనుగమించుటకు అనుజ్ఞాతుడయ్యెను. జానకీవల్లభుడు హనుమానుని చేరదీసి, గాఢాలింగనము చేసుకుని, "హనుమా! ఆచంద్రతారార్కము నీవు చిరంజీవివై వర్ధిల్లుము. నన్ను భజించు భక్తుల బాధలు నివారించుచుండుము. నేను సర్వదా నీ హృదయమందే వసించుచుందును." అని పలికి తన అభయ హస్తము అతని మస్తకముపై నుంచి ఆశీర్వదించెను.

ఇవ్విధముగా సకల జనులనుండి సెలవు తీసుకుని సోదర సచివ సామంత సేవక సాకేతజన పరివృతుడై, నిర్బాంధవముగా స్వామి సరయూ తీరము వైపుగా నడచెను.

కుడివైపున భరతుడు, ఎడమ భాగమున శత్రుఘ్నుడు, పరిజన పురజన బంధువర్గము వెనుక వైపు స్వామిని అనుసరించి నడచిరి. దిక్పతులు, దేవతలు, వేదములు, ఛందస్సులు, మంత్రములు తమతమ స్వస్వరూపములతో స్వామివెంట నడచెను. తాపసులు శ్రీవారికి ముందు నడచిరి.

ఆ సమయమున యముడు బ్రహ్మయొద్దకు వచ్చి సాకేతనాథుడు మహాప్రస్థానమునకై సరయూ తీరమునకు వచ్చెనని చెప్పెను. అంతట బ్రహ్మ, మహేశుడు, ఇంద్రుడు నారద సనకాది మునీంద్రులు మున్నగు స్వర్లోకవాసులు విమానారూఢులై ఆకాశమున నిలబడిరి. పుష్పవర్షము కురిసెను. వేదమంత్రములు పఠింపబడెను. ప్రథమమున సాకేతవాసులు సరయూ జలము స్పృశించి, విష్ణుసారూప్యముతో విమానములధిష్ఠించి వైకుంఠమునకు పోయిరి. పిమ్మట గుణ భరతుడగు భరతుడు వేదమంత్రోచ్చారణ చేయుచూ స్వామిలో లీనమయ్యెను. శత్రుఘ్నుడు సరయూలో దిగి పద్మ రూపముతో భాసించి ప్రభువును చేరుకొనెను. సుగ్రీవుడు సూర్యునిలో లీనమాయెను. వానరులు తమతమ దేవాంశములతో దివికేగిరి.

అంతట జగత్స్వామి శ్రీరామచంద్రమూర్తి సత్యలోక భూలోక వాసులు చూచుచుండ సరయూ జలములో ప్రవేశించి, చేయెత్తి పైకి చూచి, "ఓ బ్రహ్మాది స్వర్లోకవాసులారా! నేటినుండి ఒక మానసమువరకు ఈ నదీతీరమున నివసించి, ఈ సరయూలో స్నానము చేసినవారిని, ఈ పుణ్యభూమిలో నివసించినవారిని ఇక్కడ ప్రాణములను వదలిపెట్టినవారినీ విమానములో నా లోకమునకు పంపుచుండుడు—" అని ప్రవచించెను. ప్రభువు మేఘములోని మెరుపువలె రెప్పపాటులో అంతర్ధానమయ్యెను. రామా! జయరామా! జయజగదీశా! అను జయధ్వానములు భూమ్యాకాశములు ప్రతిధ్వనించెను.

ఇవ్విధముగా కాకభుశుండి గరుత్మంతునికి చెప్పిన రామచరిత్ర, పరమశివుడు పార్వతికి ప్రవచించినట్లు, యాజ్ఞవల్క్య మహర్షి భరద్వాజునికి వినిపించెను.

సకల మంగళదాయక
రఘునాయక గుణగాన
సాదర సునహి తే తరహి
భవసింధువినా జలయాన.

శ్రీ గోసాయి తులసీ దాసకృత రామచరిత మానస్ సంపూర్ణము.

మనసున మల్లెలు

19 వ పేజీ తరువాయి

ముక్కలు ఎత్తకుండానే చెప్దా మనుకున్నాను. కాని ఎందుకైనా మంచిదని ఎత్తాను. బ్రహ్మాండంగా కలిసింది. మరి అడగక్కరలేదు. డబ్బులిచ్చెయ్యండి'' అని ముక్కలు చూబించాడు. తురుపులో అన్ని పెద్ద ముక్కలూ అతని దగ్గరే ఉన్నాయి.

ఆట కొంతసేపు జరిగేసరికి గిరిబాబు ఎక్కువగా కుదేళ్ళు పెట్టొండడం, ప్రసాద్ బాగా గెలుస్తూండడం జరిగింది. ఇంక ఆ రోజు ఎంత సేపు ఆడినా తను గెలవలేనని, గిరిబాబు ఆటవద్ద నుంచి లేచిపోయాడు. తక్కిన వాళ్ళు ఆడుకో సాగారు.

గిరిబాబు మెల్లిగా గది బయటకు వచ్చాడు. బయట చీకటిగా ఉంది. స్టేషను ప్లాటుఫారంపై ఇటూ అటూ పచారు చెయ్యడం మొదలెట్టాడు. అతనికి ఎంతసేపూ ప్రసాద్ యొక్క అదృష్టమే బాధించ సాగింది. ఎవరో వూరూ పేరూ లేని యువకుడు సుబ్బయ్యగారి అమ్మాయి ప్రేమను పొందడం ఆయన ఎంత మాత్రం హర్షించలేదు. పైగా ప్రసాద్ మాటలు వింటూంటే, ఆమె ప్రసాద్ కోసం ఎంత సాహసమైనా చేసేటట్లు కన్పించ సాగింది. ఇంక ఆ శ్రద్ధ చేస్తే వ్యవహారం ముదిరి పోతుంది. తగిన చర్య వెంటనే తీసుకోవాలని నిశ్చయించాడు. మెల్లిగా దుర్గయ్య హోటలు వద్దకు వెళ్ళాడు.

హోటలులో సర్వరులిద్దరూ అప్పుడే పడుకో బోతున్నారు. గిరిబాబు, రామాన్ని "చూడు రామం. నీ దగ్గర కార్డుగాని, కవరుగాని వుందా ?" అని అడిగాడు. రామం, దుర్గయ్య గారి టేబిలులోనుండి ఒక కవరు తీసిచ్చాడు. గిరిబాబు అక్కడే బల్లమీద మీద కూర్చుని, ఒక తెల్ల కాగితం మీద పెన్సిలుతో గబగబా ఏదో వ్రాసి, కవరులో ఆ కాగితాన్ని పెట్టి, కవరు అంటించేసి కవరుపై అడ్రసు వ్రాశాడు. స్టేషనులోనే వున్న పోస్టుబాక్సులో పడేసి, మళ్ళీ దుర్గయ్యగారి గదిలోకి వెళ్ళి, ఒకమూల చాప పరుచుకొని పడుకున్నాడు. పేకాట, భళ్ళున తెల్లవారేదాకా, ఫెళ్ళుమని సాగిపోయింది. తరువాత అందరితోపాటు గిరిబాబు లేచాడు.

8

ప్రొద్దున్నే లేచిన విమల, స్నానం చేసి పూజ చేసుకొని, కాఫీ తయారు చేసే ప్రయత్నంలో వున్నప్పుడు రాత్రి కమల తనతో చెప్పిన మాటలు జ్ఞాపకమొచ్చి నవ్వుకుంది. కమల, తను ప్రసాద్‌ని ప్రేమించాననీ, అతనిని తప్ప ఇంకెవరినీ వివాహం చేసుకోననీ, నాన్నగారితో ఎలాగైనా చెప్పి ఒప్పించమనీ తనను కోరింది. మరొకప్పుడైతే, కమల దేనిని ప్రేమ అంటుందో అది వట్టి ఆవేశం తప్ప మరేమి కాదని తను తేలికగా కొట్టి పారేసి వుండేది గాని, ఇప్పుడు విమలలోనే చాలా మార్పు వచ్చింది. రామారావు సాన్నిధ్యంతో రోజూ గడుపుతూన్న కాలం, విమల మనసునూ, హృదయాన్ని క్రొత్త అనుభవాలకు లోనయ్యేట్టు చేసింది. అతను తనకు బోధిస్తున్నప్పుడు తనవైపు చూసే చూపులు ఆమె మనసునెంతో కలవర పెట్టు న్నాయి. అతను గాని మధ్యలో ఏదో పని వుండి, ఇవ్వాళ ట్యూషన్‌కు రాలేనని కబురు పెట్టే, అవాళంతా ఆమెకు పిచ్చెక్కి నట్టుండేది. అతనిని చూసి, అతనితో మాట్లాడేదాకా రోజంతా ఎలాగో గడుస్తుంది, కాని అతను వచ్చాకే మనసుకు హాయిగా వుంటుంది.

తన అవస్థే ఇలా వున్నప్పుడు, కమల అలా అనడంలో తప్పేముంది ? అయితే కమల బొత్తిగా చిన్నపిల్ల. ప్రసాద్ ఎవరో, అతనిది ఏ గ్రామో, తల్లిదండ్రులెవరో కనుక్కోకుండా, అతన్ని వివాహ మాడుతా నంటోంది. తను ఆ వివరాలన్నీ అడిగేసరికి తెల్లమొహం వేసి, 'ఏమో. నాకా విషయాలేవీ ఆయన చెప్పలేదు.' అంది. అవేవి తెలియకుండా నాన్నగారితో ఏమని చెప్పడం ? తనలా అంటే ఈ ఒక్కరోజూ వోపిక పడితే, తను అన్ని విషయాలూ కనుక్కుంటాననీ, మర్నాడు నాన్నగారి నడగమనీ చెప్పింది. ప్రసాద్ సంపన్న కుటుంబంలోని వాడైతే తప్ప, నాన్నగార్ని ఒప్పించడం కష్టం. ఈ విషయంలో తమ్ముడి సలహా కూడా తీసుకోవాలనుకుంది.

నాన్నగారూ, రవికుమార్, హాల్లో కూచుని మాట్లాడు తున్నారని నౌకరు చెప్పాడు, వాళ్ళిద్దరికీ కాఫీ టిఫిన్ తీసుకుని హాల్లోకి వచ్చింది. సుబ్బయ్యగారు కొడుకుతో, "నిన్న సాయంకాలమే ఎక్స్‌ప్రెస్ డెలివరీలో వుత్తరం వచ్చింది." అంటున్నారు. విమల బల్లమీద అన్నీ సర్ది, "ఏం వుత్తరం నాన్నగారూ ?" అని అడిగింది.

"రామయ్య గారు రాశారమ్మా. మన 'చిన్ని' ఫోటో వాళ్ళకు వచ్చిందిట. వాళ్ళ అబ్బాయికి కూడా నచ్చిందట. అతనిప్పుడు దక్షిణాదిని, ఏదో గ్రామంలో వ్యాపారంలో శిక్షణ పొందుతున్నాడట. నెలరోజులలో మద్రాసు వస్తాడట. అప్పుడు రామయ్య గారూ, ఆయన భార్యా, వాళ్ళబ్బాయీ ముగ్గురూ కలిసి మనింటికి వచ్చి పిల్లని చూసి, ఏకంగా తాంబూలాలు పుచ్చేసుకుంటారట. వివాహం కూడా త్వరలోనే చెయ్యాల్సి వుంటుందని రాశారు."

"అయితే వాళ్ళబ్బాయి ఎక్కడ వున్నట్లు ?"

"ఎక్కడ వున్నా ఆయన వ్యాపారంలోనే తర్ఫీదు పొందుతున్నాడన్నమాట. క్రిందటేడు నేను మద్రాసు వెళ్ళినప్పుడు చెప్పారు. కొడుకు, గుమాస్తా పని దగ్గర్నుంచి మేనేజరు పనివరకూ, అన్ని పనులలోనూ కొన్నాళ్ళు తర్ఫీదు పొందుతున్నాడనీ, బాగా అనుభవం గడించాక అతనికి వ్యాపారం అప్ప జెప్పుతాననీ చెప్పారు. అదే మంచి పద్ధతని నేనూ అన్నాను."

విమలకి ఈ వార్త చాలా అశాంతి కలుగ జేసింది. సరిగ్గా ఈ సమయంలో రామయ్యగారి దగ్గర్నుంచి వుత్తరం రావడం, పరిస్థితిని చాలా క్లిష్ట తరం గావించింది. చిన్నకు ఇష్టంలేని వివాహం చెయ్యడం సుబ్బయ్యగారి అభిమతం కాకపోయినా, చిన్నకు ఇంకా తనకు తగిన వరుణ్ణి ఎంచుకునే వయస్సు రాలేదని ఆయన విశ్వాసం. ఏది ఏమైనా ప్రసాద్ గురించి పూర్తి వివరాలు తెలుసు కొననిదే తండ్రి దగ్గర అతన్ని గురించి కదిపి లాభం లేదు.

టిఫిన్ తీసుకొని, కాఫీ త్రాగడం ముగించి తండ్రీ కొడుకు లిద్దరూ వ్యాపారం గురించి కొద్ది సేపు మాట్లాడుకున్నారు. రామయ్యగారి కొడుకు లాగే తన కొడుకు కూడా వ్యాపారంలో శ్రద్ధ వహించాలని ఆయన కోరిక. కాని రవికుమార్‌కి వ్యాపారాలంటే తలనొప్పి. అతనికి డబ్బు కావలసి వచ్చినప్పుడు మాత్రం తండ్రి యెడల అమిత శ్రద్ధా భక్తులు ప్రకటిస్తూ, వ్యాపారం విషయాలలో తనూ కలుగ జేసుకుంటున్నట్టు ప్రవర్తి

స్తాడు రెండు మూడు రోజులు. ఇప్పుడు కూడా రవికుమార్‌కి డబ్బు చాలా అవసరంగా ఉంది. అందుకని తండ్రి దగ్గర కూచొని అత్యంత ఆసక్తితో ఆయన మాటలు వింటున్నాడు.

నౌకరు వచ్చి ఆ రోజు టపా తీసుకువచ్చి బల్లమీద పెట్టాడు. సుబ్బయ్యగారి దృష్టి, పైన తన పేరుతో ఉన్న కవరు మీద పడింది. కొడుకుకి వ్యాపారంలోని సాధక బాధకాలు చెప్తూ, ఆయన ఆ కవరు తీసి, చించి లోపలి కాగితం తీసారు. ఆయన దృష్టి కాగితం మీద పడటంతోనే, ఆయన మొహంలో ఆశ్చర్యం రవికుమార్ గమనించాడు. ఆ కాగితం చదువుతున్న కొద్దీ ఆయన కళ్ళు ఎరుపెక్కసాగాయి. మొహం చాలా గంభీరంగా మారసాగింది. ఉత్తరంలోని విషయాలు సామాన్యమైనవి కావనీ, అవి అంత మంచి విషయాలు కావనీ రవికుమార్‌కి, తండ్రి ముఖకవళికల్ని బట్టి తోచసాగింది.

"నీకీ విషయాలు తెలుసునా ?" అని సుబ్బయ్యగారు, రవికుమార్ వైపు కోపంగా చూస్తూ అడిగారు. ఆయన ఏ విషయం గురించి అడుగుతున్నారో తెలియక, రవికుమార్, "ఏ విషయాలు ?" అని అమాయకంగా అడిగాడు.

"ఎవడో ప్రసాద్‌ట! వూరూ పేరూ లేని శొంఠి వెధవట ! దొంగట, దగుల్బాజీట ! మన కమల వెనకాల నెల రోజుల్నుంచీ తిరుగుతున్నాడట !" అన్నారు పళ్ళు పటపట కొరుకుతూ. రవికుమార్ తెల్లబోయాడు. మనసులో ప్రసాద్‌ను చూసిన జ్ఞాపకం ఉన్నా, తండ్రితో ఇప్పుడా విషయం చెప్పడం అంత మంచిది కాదని, "నాకేమీ తెలియదే." అన్నాడు.


"ఇదిగో ఎవరో మన కళ్ళు తెరిపించటానికి ఈ ఉత్తరం రాశారు. ఈ ప్రసాద్ మాయలో పడి, చిన్న, అతన్ని రోజూ కలుసుకుంటోందిట. నేను అందుకే దాన్ని పై చదువుకు పంపించనిది. అంతా వట్టి దుర్మార్గులుంటారు. వాళ్ళ మాటలకు ఈ అమాయకపు పిల్లలు లొంగి పోతారు." అన్నారు సుబ్బయ్యగారు మండి పడిపోతూ.

"వాడి సంగతేదో ఇప్పుడే తేల్చేస్తాను నాన్నగారూ" అన్నాడు రవికుమార్ ఉద్రేకంతో లేస్తూ. అతని యువక రక్తం పొంగింది. తన చెల్లెల్ని మోసం చేసి ఆడించాలంటే వాడి కెన్ని గుండెలుండాలి ?

"నేనూ వాడి వ్యవహారమేదో కనుక్కుంటాను. కాని ఈ ఉత్తరంలో, చిన్న, అతని వలలో చిక్కుకుందని వ్రాశాడే. దాని అర్థమేమిటి ? అని. చిన్నను పిలూ !" అని సుబ్బయ్యగారు చెప్పగానే రవికుమార్ చిన్ననూ, విమలనూ పిల్చాడు. తండ్రికి తన ప్రేమ వ్యవహార మంతా తెలిసి పోయిందని తెలిసి, ఆయన కోపంతో అడుగుతూంటే, ఆ ఉత్తరంలోని సంగతులన్నీ నిజమేననీ, తను ప్రసాద్‌ను ప్రేమించాననీ అతనిని వివాహం చేసుకుంటాననీ చెప్పింది. సుబ్బయ్యగారు కూతుర్ని కోపంతో గట్టిగా కేకలేశారు. ప్రసాద్‌ని వివాహం చేసుకోడానికి వీల్లేదన్నారు. కమల ఎవర్ని వివాహమాడాలో నిర్ణయించవలసింది తనుగాని, ఆమె కాదన్నారు. కమల ఏడ్చింది. విమల ఆమెను తీసుకుని గదిలోకి వెళ్ళిపోయింది. రవికుమార్ బట్టలేసుకుని బయల్దేర బోయాడు.

"ఆ ప్రసాద్‌గాడిని నాలుగు తన్నేసి మరీ వస్తాను నాన్నగారూ" అన్నాడు రవికుమార్. సుబ్బయ్యగారు ఆలోచిస్తూ "నువ్వు కాస్సేపు ఇక్కడ కూర్చో, నీతో మాట్లాడాలి" అన్నారు.

వ్యాపారస్థుడవడం వల్ల మనిషికి కలిగే అనేక లాభాలలో, మనస్సుని అదుపులో ఉంచుకొని భవిష్యత్తు గురించి ఆలోచించ గల శక్తి ఒకటి చాలా ముఖ్యమైనది. తరచూ లాభనష్టాల్ని రెండిటినీ చవిచూస్తూంటారు కాబట్టి వ్యాపారంలో నష్టం వచ్చినప్పుడు, వెంటనే క్రుంగిపోరు. అసలు ఆ మాట కొస్తే, నష్టం వచ్చినప్పుడే వారి బుర్ర మరి కొంత శక్తితో పని చేస్తుంది. సుబ్బయ్యగారికి జీవితంలోనూ, వ్యాపారంలోనూ చాలా అనుభవం ఉంది. అందువల్ల, కమల విషయంలో తను అనుకోని పరిణామం ఎదురైనప్పటికీ, వెంటనే దానిని అణిచివేసి, తగిన జాగ్రత్తతో భవిష్యత్తును నడిపించాలనుకున్నారు. మొట్ట మొదట ఆ ఉత్తరం చదువుతూంటే అది వట్టి తప్పుల తడకై ఉంటుందనుకొన్నారు. కాని కమల మాటలు విన్నాక అందులో ప్రతి అక్షరం నిజం అని తెలిసింది. ఒక దొంగ, దుర్మార్గుడు, మోసగాడు అయిన యువకుడి వలలో అనుకోకుండా చిన్న చిక్కుకుంది. ఇప్పుడు వాడిని సాధించడం ముఖ్యమా ? చిన్నను మంచి మార్గంలో పెట్టడం ముఖ్యమా ? అందులోనూ తీవితలో పెద్ద సంబంధం కుదిరి సిద్ధంగా ఉన్న సమయంలో ఇలాటి సంఘటన, పరిస్థితుల్ని మరింత క్లిష్టం చేస్తుంది. అసలు కమలను ఒంటరిగా బయటికి కదల నివ్వటంలో తను చాలా పొరపాటు చేశాననుకున్నారు. ఆమె బయటికి వచ్చేది రోజుకు ఒక్కసారే. ఆ సమయంలోనే ఆమెకూ ప్రసాద్‌కూ కలుసుకునే అవకాశం ఏర్పడుతోంది. కాబట్టి ఆమె వెనుక ఎవరో ఒకరు ఉండడం అవసరం. అసలు ఆమెను పూర్తిగా బయటికి కదలకుండా బంధిద్దామని కూడా ఆయనకు తోచింది. కాని, వెంటనే తను అటువంటి కఠిన చర్యను తీసుకుంటే, పసితనం కొద్దీ కమల ఏ అఘాయిత్యానికైనా తెగించవచ్చు. అందువల్ల కొద్ది రోజులు మామూలుగా సాగనిచ్చి, తరువాత క్రమంగా ఇంట్లో అందరూ ఆమెకు బోధ పరచి ఆమె మనసు మారేట్లు చెయ్యొచ్చు. తన మనసులోని భావాలన్నీ కొడుకుకు బోధపర్చి, కొద్ది రోజుల వరకూ రవికుమార్ చెల్లెల్ని కనిపెట్టే ఉండాలనీ, ఆమె బయటకు వెళ్తున్నప్పుడు, ఆమెతో కూడా వెళ్ళి వస్తూండాలనీ, ఆమెకు ప్రసాద్ ఉత్తరాలు అందజెయ్యకుండా చూస్తూ ఉండాలనీ హెచ్చరించారు. (సశేషం)



పెద్ద సినిమా డైలాగ్! నాకు కోపం వచ్చింది!

ఎబ్బ ఎంత ఆశ? వూరికే తనవంక చూచి నవ్వినంత మాత్రాన పాదాలచెంత 'ఇంతచోటు' ఇస్తాను అని ఎలా అనుకుంది. ఆడది అర్థించినంత మాత్రాన ఆ 'ఇంత చోటును' దానం చేసేటంత త్యాగబుద్ధి కాని, ఆ బలహీనతగాని నాకులేదు. నేనామెను ప్రేమించటంలేదు. నేను ప్రేమించేవారికి 'ఇంత ఏం కర్మ, నన్ను నేను అర్పించుకుంటాను. ఆమె అంటే నాకు జాలీ, సానుభూతీ ఉన్నాయి. మరం తకుమించి మరేమీ లేదు. ఈ మాటలనే ఎంతో మృధువుగా, ఆమె అర్థంచేసుకునే విధంగా చెప్పాను.

నేనేదో అబద్ధం చెప్పుతున్నట్లు, వినకూడని మాటను వింటున్నట్లుగా ఆమె నావంక చూచింది. ఆ చీకట్లో అలా చూచినట్లు అనిపించింది. ఆమెకిది పెద్ద షాక్! కాదనను. నేనుమాత్రం ఏంచేయను?

'నా మీద మీకు జాలీ, సానుభూతి తప్ప మరేమీ లేదా?' ఆమె కంఠంలో వణుకు స్పష్టంగా వినిపిస్తోంది.

నేను సమాధానం ఇచ్చాను.

'మరి నావంక రోజూ ఎందుకు చూస్తున్నారు? ఎందుకు నవ్వుతున్నారు?'

'జాలీ— సానుభూతీ—' ఆ రెండు మాటలను అన్నిసార్లు అనుకోవటం అనటం నాకే ఎబ్బె ట్టుగా ఉన్నాయి.

'జాలీ, సానుభూతి! మా పనిమనిషికి, క్రింది వాటా పిన్నిగారికికూడ నేనంటే జాలి ఉంది. ఎవరి జాలి నాకేం కరగపెట్టలేదు. మీరూ ఆ జాలే చూప టానికి ఇన్నిలా మభ్యపెట్టారా? నాలో ఇన్ని ఆశలు కల్పించారా?' ఆమె కంఠంలో చిరాకు, బిగపట్టుకున్న ఏడ్పు ధ్వనించాయి.

"మీరు అనవసరంగా ఉద్రేకపడకండి. సావ ధానంగా నేను చెప్పేది అర్థంచేసుకోడానికి ప్రయత్నిం చండి—'

"మీరు చెప్పేది జాలీ - సానుభూతీ - అంతేగా?"

నేనేమీ మాట్లాడలేదు.

'ఈ మాటలు వినటానికి నేను సమయానా ఇలా రానవసరంలేదు, మీ మాటలు సావధానంగా విన వల్సిన అవసరమూలేదు -' అంటూ ఆమె విసురుగా లేచి నిలబడింది.

గుమ్మం దాటుతూ, 'ఒక్కమాట! ఇంకెప్పుడూ ఇతర్ల జీవితాలతో ఆటలు ఆడటానికి ప్రయ త్నించకండి—' అని విసురుగా మెట్లు దిగి ఆ చీకట్లో కలసిపోయింది.

ఆ మర్నాడు ఆశ్చర్యకరమైన సంఘటన జరిగింది. ఆమె ఇంట్లో కనిపించటం లేదట. నలుగురూ నాల్గు రకాలుగా చెప్పుకున్నారు. — ఎవరితోనో లేచిపోయిందని, కాలవలో దూకి ఆత్మ హత్య చేసుకుందని, వాళ్లన్నయ్య ఇంట్లోంచి తరిమే శాడని, ఎవరో మూడవ పెండ్లి ముసలాడికిచ్చి గప్‌చిప్‌గా పెండ్లిచేసి పంపించారని. వూరి కెళ్లిన పిలి తిరిగివచ్చాడు. జరిగిన సంగతంతా చెప్పాను. అంతా విని, నన్ను దుయ్యబట్టటం మొదలు పెట్టాడు. ఆమె ఏ ఆత్మహత్య చేసుకుని ఉండి వుంటే ఆ పాపమంతా నీదే అన్నాడు. ఏదో పెద్ద పోటు రాయుడిలాగా ఆమె జీవితమంతా ప్రయోగం చేస్తావని, ఆమెలో లేని ఆశలు కల్పించి, నమ్మించి, మోసంచేసి ఆమెను నీ పొట్టన పెట్టుకున్నావు.

అందరి వెనుక

27వ పేజీ తరువాయి

అన్నాడు. నీవు అనవసరంగా జోక్యం కలిగించుకో కుండా ఉన్నట్లయిదే తన చీకటి బ్రతుకేదో తానే బ్రతికేది. వాళ్లనాన్నే ఏ సంబంధమో చూచి పెండ్లి చేసేవాడు— అని ఎన్నెన్ని మాటలో అన్నాడు. వాడన్న మాటలన్నింటికీ నా సమాధానం, చిరునవ్వు మాత్రమే.

నాల్గు సంవత్సరాలు గడిచాయి. ఈ నాలుగు సంవత్సరాలల్లో ఎన్నో సంఘటనలు జరిగాయి. నేను పనిచేస్తున్న కంపెనీ దివాళా తీసింది. నా ఉద్యో గం వూడింది. ఎన్నో చిన్న చిన్న ఉద్యోగాలు చేసి ఆఖరికి ఈ ఉద్యోగాన్ని సంపాదించాను. ఈ సంవత్స రమే పెండ్లికూడా చేసుకున్నాను. విజయ నాకన్ని విధాల తగినభార్య. నాక్కాబోయేభార్య ఎంత అందంగా ఉండాలని కలలు కన్నానో, అంతకు రెట్టింపు అంద గలది నా భార్య. పైగా బి.ఏ. దాకా చదువుకున్నది. నాకర్థమయింది. నన్నర్థం చేసుకుంది. నాకింకేమి కావాలి?

నాకీ అడవి ప్రాంతాలల్లోకి బదిలీ అయింది. అందమైన ప్రకృతి, ప్రశాంతమైన వాతావరణం ఒక చక్కటి ఇల్లు అద్దెకు తీసికున్నాను. ఈ వూరూ,

రాముడు : కుక్కకి ఉన్న విశ్వాసం కూడా నీకు లేదు. మా కుక్కకి నేనంటే ఎంత అభిమానమో చూడు...

గోపీ : ఔను. వాటికి జాతి అభిమానం జాస్తి...

కె. రంగారావ్ (కాకరపర్రు)

ఈ ప్రాంతాలూ, అక్కడి ఋల్లు, విజయకెంతో నచ్చినాయి ..... అప్పుడే ఒకనెల గడచిపోయింది ఈవూరుకు వచ్చి. మాసాంతం లెక్కలను మా హెడ్ ఆఫీసులో అప్పగించటానికి పట్నం వెళ్లాను. ఈ నాల్గు రోజులు ఒక్కదాన్నే ఎలా గడపాలని బిక్క మొహంవేసిన విజయకు ధైర్యంచెప్పి వీలయినంత తొందరలో వస్తాను అని బయలుదేరాను.

ఆఫీసులో పనులు మూడు రోజుల్లోనే పూర్తి చేసుకుని విజయకు చీరె, పూలు కొనుక్కుని ఈవూరికి బయలుదేరాను. వూర్లోకి వచ్చేసరికి సాయంత్రం నాల్గు గంటలయింది. రైలు దిగి దిగటంతోనే ఇంటికి బయలుదేరాను. ఇంటికి వచ్చేసరికి తాళం వేసి ఉంది. ఈ క్రొత్త వూళ్లో విజయ ఎక్కడికి వెళ్లినట్టు? షికారుకెళ్లిందా? ఒక్కర్తే వెళ్లదే అనుకుంటూ ఇంటిముందు పచార్లు చేస్తున్నాను.

నన్ను చూచి ఎదురింటి ముసలాయన నాదగ్గ కొచ్చి తాళంచేయి ఇచ్చాడు.

'తాళంచేయి మీకిచ్చిందా ? ఎక్కడికెళ్లింది?' తాళంచేయి అందుకుంటూ అడిగాను.

'మీరాసంచి ఇంట్లో పెట్టిరాండి చెప్పుతాను.' అన్నాడు.

నాకేమీ అర్థం కాలేదు. ఎక్కడికెళ్లింది అంటె సంచి పెట్టిరాండి చెప్పుతాను అంటాడేమిటి? కాస్త విసుగ్గా ఆయన వంక చూశాను. పాపం ఆయన నా ఉద్దేశం గ్రహించినట్లున్నారు. క్రిందకు చూస్తూ మెల్లగా అన్నాడు: 'అమ్మాయి ఆసు పత్రిలో ఉంది. సంచి పెట్టి రాండి. ఇద్దరం కలసి వెళ్లుదాం—'

విజయ ఆసుపత్రిలో ఉండటమేమిటి? అంతా అయోమయంగా ఉంది. లోపల సంచి పడేసి, తాళం వేసి వచ్చాను.

దారిలో మెల్లగా ఆయన చెప్పారు. నిన్న ఉద యం విజయ వంట చేస్తూ వళ్లు కాల్చుకుందట. ఇరుగుపొరుగు వాళ్లంతా వచ్చి ఆమెను ఆసుపత్రిలో జేర్పించారట. ఈ మాట వినేసరికి నాకు ప్రపంచ మంతా చీకటి అయిపోయింది. నడక ఆగి పోయింది. తల తిరిగినట్లయింది. ఆయన నా భుజంమీద చేయి వేసి 'కంగారు పడకు బాబు, అమ్మాయికి ప్రాణా పాయం ఏమీ లేదు. ఇప్పుడు బాగానే ఉంది—' అని గారడించాడు.

ఎలాగో ఆయన వెంట నడిచి ఆసుపత్రికి చేరు చేరుకున్నాను. విజయ ఉన్న గదిలోకి నన్ను తీసి కెళ్లారు. విజయ మంచం ప్రక్క కుర్చీలో కూర్చుని ఎవరో ఒకామె బత్తాయి తొనలు వలిచి పెడుతుంది. నన్ను చూచి ఆమె లేచి నిలబడింది. నేను మంచం దగ్గరికెళ్లాను. మెడవరకు తెల్లటి దుప్పటి కప్పబడి ఉన్నది విజయ. విజయ మొగం చూశాను. నా విజయేనా? ఎవర్నో చూపించి నా విజయ అంటు న్నారా? నా విజయ ఇంత వికృతంగా ఉంటుందా? మొగమంతా నల్లగా మాడిపోయి.... విజయ, అవును విజయే!

'విజయా!' అంటూ మంచం ప్రక్కన కుప్పకూలి పోయాను. నా వెంట వచ్చిన ముసలాయన నన్ను పట్టుకున్నాడు. ఏవేవో ధైర్య వచనాలు పలుకుతు న్నారు. విజయ దిండులో తల దూర్చుకుని వెక్కి వెక్కి ఏడుస్తుంది.

'ఇలాటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలి బాబు!.... జోగారావు గారి భార్య ఆ శ్రీదేవిగారే అమ్మాయిని ఆదుకుని అప్పటికప్పుడు ఆసుపత్రిలో జేరిపించారు. నిన్నా, ఇవ్వాళ్లంతా ఆమెగారే విజయ దగ్గర ఉన్నారు—' అని ఆ ముసలాయన, నేను లోపలికొచ్చేముందు విజయ మంచం దగ్గర కూర్చుని ఉన్నామెను చూపించి అన్నారు.

అప్పుడు ఆమె వంక చూశాను. ఈమె.... ఈమెను చూచిన గుర్తు.... అవును, 'ఆమే' విజయ వాడలో, నారూం ఎదురుగా ఉన్న ఆమె. ఆ రాత్రి నాచేత నిర్దాక్షిణ్యంగాఅవమానింపబడినామె! అందరూ చచ్చిపోయింది, ఎవరితోనో లేచి పోయింది అని అనుకున్నామె!

అబ్బ ఎంతగా మారిపోయింది? బక్కగా, నక్కగా ఉండే ఆమె, ఇప్పుడెంత గుండ్రంగా, బొద్దుగా తయారైంది! ఆనాటి దీనత్వం ఎక్కడికిపోయింది? ఆనాడు లేని ఈ శోభ ఆమెకెక్కడ్నుంచి వచ్చింది? పలచటి నుదురు మీద గుండ్రంగా పెట్టుకున్న కుంకుమ జ్యోతిలాగా, వెలుగుతుంది. కండ్లల్లోని వెలు గులు బుగ్గల మీదుగా జారుతున్నాయి. పలచటి పమిట వెనుక మంగళ సూత్రాలు తళతళ మెరుస్తు న్నాయి.... ఆమె కూడ నన్ను గుర్తు పట్టినట్లుంది.

నేనామె వంక తదేకంగా చూడటం చూచి తల వంచు కుంది.

నా చూపులు ఆమె మీదనుంచి విజయ మీదకు మళ్లాయి.

వెయ్యి మంది ఆడవాళ్లల్లో వెతికినా కనిపించని గొప్ప అందం నా చేతుల్లో ఉంది, నావడిలో ఉంది, నా గుండెల మీద ఉంది, నా అందాల భార్యలో ఉంది— అని ఎన్నో రాత్రుళ్లు, ఎన్నో మార్లు నాలో నేను అనుకుని మురిసి పోయిన విజయ అందం ఇప్పుడు నాముందు మాడి మసి బొగ్గులాగా తయారయి ఉంది. అందం మీద ఎన్నో భ్రమలు పెట్టుకుని, అందమైన భార్యను పొందగలిగాను కదా అని నాలో కరుడు కట్టిన గర్వం పలచబడి నీళ్లు కారుతుంది.

పయిగా పుండు మీద కారం చల్లినట్లు, ఇకనాకు అందవిహీన అని నాచే తృణీకరింపబడిన శ్రీదేవి, ఆ నాడు నేను జాలిపడి సానుభూతిని కనబరచిన శ్రీదేవి ఇప్పుడు నా ఎదుట నేనూహింపని అందంతో ప్రమాదవశాత్తు కురూపిగా మారిన నా భార్యకుప చర్యలు చేస్తూ, నా వంక జాలిగా చూడటం, తన సానుభూతిని ప్రదర్శించటం—ఇంతకంటే అవమానం మరేముంటుంది? మరి ఇంకో క్షణం కూడా అక్కడ నిలబడలేక పోయాను. బయటికి వచ్చేశాను.

*　　*　　*

ఇంటికి వచ్చి పడుకున్నాను. విజయ నా భార్య అని తెలుసుకున్నాక, శ్రీదేవి మరిక విజయను చూడకుండా, ఇప్పుడు చేస్తోన్న ఈ సహాయం మాని వేస్తే బాగుండుననిపించింది. ఆమె కోపగించుకోవాలి. కనీసం దీనికితోడు నాకింకా ఏదయినా ఆపత్తును తెచ్చిపెట్టాలి. ఆమె సహాయ సానుభూతులను నేను స్వీకరించ లేను....

కాని, నాకా రాత్రి శ్రీదేవి ఇంటివద్దనుండి భోజనం వచ్చింది.

మర్నాటి ఉదయం శ్రీదేవి భర్త జోగారావు నన్ను పరామర్శించడానికి వచ్చాడు. శ్రీదేవిలోని ఇప్పటి హుందా, ఠీవి ఇతని సహచర్యం వల్ల వచ్చినాయేమోననిపించింది. ఇతణ్ణి చూచిన తర్వాత శ్రీదేవి నాకంటే అందగాణ్నే భర్తగా పొందింది. జోగారావు నిర్మలంగా నవ్వుతాడు. ఎదుటవారికి విసుగు కలిగించకుండా ఎంత సేపయినా ఉత్సాహంగా మాటాడే నేర్పు జోగారావులో ఉంది. అతను ఇక్కడ కలప వ్యాపారం చేస్తున్నాడంట. అడవిలో చెట్లు కొట్టించి కలపను బస్తీకి పంపుతున్నాడట. ఈ వ్యాపారం మంచి లాభసాటిగా ఉందట. రెండు లక్షలదాకా సంపాదించాడట— "ఈ వ్యాపారం మీద విసుగు పుట్టుతుంది మాష్టారు! నేనూ శ్రీదేవి మా ఇద్దరికి ఈ రెండు లక్షలు చాలవు. ఏమిటో ఈ అడవి, చెట్లు కలప వ్యాపారం— 'నాన్‌సెన్స్' పట్నానికి పోయి జల్సాగా ఉందాం అంటే శ్రీదేవి ఒప్పుకోదు. ఆమెకు ఈ కొండల మధ్యన ఉన్న ఈ ఊరెంతగానో నచ్చింది..."

ఇలా చెప్పుకుంటూ పోతున్నాడు అందగాడూ రెండు లక్షలకు ఆసామీ అయిన ఇతణ్ణి పొందిన శ్రీదేవి అదృష్టవంతురాలనిపించింది.

అరగంట గడచిన తర్వాత, 'వస్తాను మాష్టారు' అనిలేచి నిలబడి, మళ్లీ ఏదో గుర్తుకు వచ్చిన వాడిలాగా పోజు పెట్టి, మళ్లీ కుర్చీలో కూర్చున్నాడు.

'ఐయాం వెరి సారీ సార్! అసలు నన్ను శ్రీదేవి పంపింది ఒకందుకు. నేను వచ్చి అసలు విషయం వదిలేసి ఏవేవో చెత్త మాటాడాను. అసలు శ్రీదేవి నన్నెందుకు పంపిందంటే వన్ మినిట్, అని జేబులోంచి సిగరెట్టు కేస్ తీసి సిగరెట్టు వెలిగించి మళ్లీ మొదలు పెట్టాడు.

'నేనేదయినా సీరియస్ విషయాన్ని గురించి మాటాడాలి అంటే సిగరెట్టు తాగుతూ కాని మాటాడలేను! అలాట విషయాలు మాటాడేప్పుడు సిగరెట్టు త్రాగటానికి మాత్రం పర్మిషన్ ఇచ్చింది శ్రీదేవి. అసలు విషయంలోకి వద్దాం—' అని విజయ గుడ్డలకు నిప్పంటుకోవటం, పనిపిల్ల కేకలు వేస్తూ రోడ్డుమీదకు రావటం, అప్పుడే అటువయినాగా షికారు వెళ్లుతున్న తనూ, శ్రీదేవి విషయం తెలుసు

కుని లోపలికి రావటం, విజయని ఆసుపత్రిలో జేరిపించటం ఇవన్నీ చెప్పాడు.

'భగవంతుడంటే నాకందుకే కోపమండి! తను సృష్టించిన అందాన్ని చూచి, తానే కళ్లల్లో నిప్పులు పోసుకుంటాడేం? ఛా—ఛా— ఏవిటోండి! దేముణ్ని గురించి ఏమన్నా అంటే శ్రీదేవి ఒప్పుకోదు—మీకు తగిలిన ఈ షాక్ చాల గట్టిదే! ఇలాటి విషయాల్లోనే ధైర్యంగా ఉండాలి—' అని, కాలుతున్న సిగరెట్టు వంక నిశ్చలంగా చూస్తూ మళ్లీ ఇలా అన్నాడు:

'అందం అనేది ఉంది చూశారు. చాలా అశాశ్వతమైనదండీ. ఇప్పుడు ఉంటుంది, మరో క్షణంలో సర్వనాశనం అవుతుంది. అందుకనే నేను అందానికి చాల తక్కువ విలువను ఇస్తాను. మనిషికి కావల్సింది పయి అందం కాదు హృదయం లోపలి అందం కావాలి. నేను బాహ్య సౌందర్యానికంటే ఆత్మ సౌందర్యానికే ఎక్కువ విలువను ఇస్తాను. అందుకే నాల్గు సంవత్సరాల క్రితం విజయవాడ రైల్వే స్టేషన్లో కనిపించిన శ్రీదేవి ఈనాడు నాకు భార్య కాగలిగింది... ఈ విషయంలో నేను మీకెంతో రుణపడి ఉన్నాను రాత్రి శ్రీదేవి అన్నీ చెప్పిందిలెండి. అసలామెలో ఇంత మార్పును తీసికొచ్చింది మీరేనట్లుగా, గుడి— చీకట్లో ఉన్న మాణిక్యాన్ని బయటికి లాగారు. ఈరోజు శ్రీదేవి మాణిక్యంలాగా మెరుస్తూ నా జీవితాన్నంతా మెరిపిస్తుంది. నిజంగా శ్రీదేవి అన్నట్లు మీరామె మీద ఆ ప్రయోగం చేసి ఉండకపోయినట్లయితే ఆమె ఆ చీకట్లోనే మ్రగ్గి పోయేది!'

జోగారావును సాగనంపటానికి గేటుదాకా వెళ్లాను. అప్పుడతను అన్నాడు. 'నేను చెప్పేది ఒక్కటే మాష్టారు. ఈ నాడు విజయగారు ప్రమాదవశాత్తు అందవిహీన అయినప్పటికీ ఆమెలో మీ స్థానం చెరగలేదు. ఇంకా బలపడిఉంటుంది. అవునా? దట్సాల్! ఒక స్త్రీ ఆమె గొప్ప అందకత్తె కానీయండి— అనాకారే కానియ్యండి? ఆమె మిమ్మల్ని అతి నిర్మలంగా, గాఢంగా లోతుగా ప్రేమిస్తుందన్న భావం మీకెంత తృప్తిని కలిగిస్తోందో ఆలోచించండి. చాలండి, ఆ తృప్తి మీకు చాలు—ఎన్ని అపజయాలనైనా ఎదుర్కోవచ్చు....'

నాకూ అంతే అనిపించింది. విజయ నన్ను గాఢంగా ప్రేమిస్తుంది. ఆమె హృదయం చేసే ప్రతి స్పందనలోనూ నా ప్రేమే! ఆమె ప్రతి జీవనాడి కణంలోనూ నేనే పారుతున్నాను—— చాలు. నాకింకేమీ అక్కర్లేదు. అశాశ్వతమైన అందంకంటే శాశ్వతమైన నిర్మల ప్రేమకే విలువ ఎక్కువ.

అది నాకు దక్కింది. అదృష్టవంతుణ్ని! నా గుండెల మీదనుండి పెద్ద బరువు దింపినట్లయింది. ఆ రోజు తేలికపడ్డ హృదయంతో ఆసుపత్రికెళ్లి పళ్ళు ఇచ్చి, విజయను చూచి వచ్చాను. ఆ రాత్రి కూడా శ్రీదేవి ఇంటి దగ్గర్నుంచి కారియర్ వచ్చింది. తృప్తిగా భోంచేశా. వక్కపొడి కోసం అలమర తలుపు తీశా. వక్కపొడి డబ్బా మామూలుగా ఉండే స్థానంలో లేదు. వక్కపొడి డబ్బాకోసం వెతుకుతుంటే గంధపు చెక్క పెట్టెలో ఒక ఉత్తరం కనిపించింది. విజయకు తన స్నేహితురాలు రాసిన ఉత్తరం. చదవకూడదనుకుంటూనే చదివాను.

'నాల్గు రోజుల క్రితం సాగర్ కాశ్మీర్నుండి వచ్చాడు. అతడికి నీ పెళ్లి సంగతి తెలిసింది. అతణ్ని ప్రేమించినట్లు నటించి మోసం చేశావని ఇంకా ఎన్నెన్నో అన్నాడు. అతడికి నీవు రాసిన ఉత్తరాలన్నీ నా ముందే తగులపెట్టి వెళ్లిపోయాడు. ఆ రాత్రి అతడు విషం త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు....'

అర్థమయింది! ప్రమాదవశాత్తు విజయకు వళ్ళు కాలలేదన్నమాట! ఆత్మహత్య విఫలమయిందన్నమాట !

..... జోగారావు అన్న ఆ 'తృప్తి' కూడా నాకు మిగలలేదు. అందుకు కూడ నేను నోచుకోలేదు. ★

కూలిన గోడలు

33 వ పేజీ తరువాయి

వాడికా గర్వం చాలలేదు. తన భావం వీళ్ల కందరికీ అర్థమైందో లేదో !—"భలే ! భలే ! నాకు బంగారం గొలుసు దొరికిందోయ్ ! బంగారం గొలుసు ! వంద రూపాయల గొలుసు." అంటూ గంతులేశాడు.

"గంతులకేం గాని వెళ్లి ఆపనేదో చెయ్యండి మామయ్య కేకలేస్తాడు" సుందరమ్మగారు మనవణ్ణి మందలించింది.

కృష్ణుడు మాత్రం మళ్ళా తోటలోకి వెళ్లకుండా వాళమ్మ దగ్గరికి వెళి పోయాడు.

మధూ వాళ్ళు ఇంటికి వచ్చాక సావిత్రి మధుని పిల్చి అడిగింది. "నీ కేదో గొలుసు దొరికిందటగా ?"

'నిజమే చిన్నత్తా ! తోటలో దొరికింది. వంద రూపాయలు ఉంటుందట. మా అమ్మమ్మ చెప్పింది." గర్వంగా సంతోషంగా అన్నాడు మధు.

"ఆ గొలుసు మా నాన్నదే అని నాయనమ్మ చెప్పలా ? మా కిచ్చెయ్." ఊపిరి బిగబట్టుకుని అనేశాడు కృష్ణుడు. మధు తెల్లబోయాడు మొదట—"అయితే నాకు దొరికిందిగా ? వీ నాన్న పారేసుకున్నాడు. నేనేం మీ నాన్నదగ్గర తీసుకున్నానా ?" విసురుగా అన్నాడు.

సావిత్రి కాస్త బతిమలాడుతున్నట్టు అంది. "ఎవరి వస్తువన్నా పోతుందే అనుకో. దొరికినప్పుడు వాళ్ల కిచ్చెయ్యొద్దూ ?—కంసాలికి కబురు పంపించాను. వస్తూనే ఉంటాడు—చిన్నదాని చేతులకు ఒత్తులు చేయించాలి. అది తెచ్చి యిచ్చెయ్."

మధుకి మతి పోయింది.

"అదేమిటి అలా చూస్తావ్ ? నీకు దొరికిన గొలుసు సుధా వాళ్ల నాన్నగారిదేగా ?, మాది మాకు ఇవ్వటానికేం ?"

మధు తేరుకున్నాడు. ఖచ్చితంగా అన్నాడు—

"ఆ గొలుసు మా అమ్మమ్మదే ! మామయ్య మెడలో వేసిందే గాని మామయ్యదేం కాదు."

"ఇది మరీ బాగుంది."

"కాకపోతే కృష్ణుడి వేలికి ఉన్న ఉంగరం వాడిదేనేమిటి ? వాడు దాన్నేం చేసినా నువ్వు పూరుకుంటా వేమిటి ?"

"నీ స్లీడరు కబుర్లకేం గాని ముందు అది తెచ్చి యివ్వు."

"నేను యివ్వను. ఆ ఒత్తులేవో మా సుశీలే చేయించుకుంటుంది."

"పెద్దవాళ్ళ ఒత్తులు చేయించుకోరుగా ?" కృష్ణుడికి ఉపాయం దొరికిపోయింది.

"కాకపోతే సుధ చెవులకి ఉన్న జూకాలాంటివి చేయించుకొంటుంది."

సావిత్రి కోపంగా చూసింది—"అంతేనా ? మీ పెద్ద మామయ్యకు చెప్పమంటావా ?"

"ఆ. చెప్పుకో. గొలుసు దొరికింది నాకా ? నీకా ?"

"అనవసరంగా దెబ్బలు తినకు." ఓ ధాన్సు చూద్దామనుకొంది సావిత్రి.

"నాకేం భయంలేదు ...."

అంతలో ఆ గొలుసు రెక్కలు కట్టుకువచ్చి సావిత్రి ఒళ్లో పడింది. సుందరమ్మగారు కోపంగా గొలుసు కోడలి మీదికి విసిరేసింది.

"అమ్మమ్మా !" శక్తి ఉన్నంతవరకూ అరిచాడు.

"చాలుగాని నోరు మూసుకు బడికి వెళ్ళు."

"నా గొలుసు ఎందుకు ఇచ్చేశావ్ ?"

"ఈ గొలుసే మనల్ని ఉద్ధరిస్తుందా ? అయిన ఆస్తిపాస్తులన్నీ నాశనమై పోతే ...."

"సుశీలకేమన్నా చేయించుకోవా ? రాధకి చేయిస్తున్నారుగా ?" మధు కళ్లల్లో నీళు తిరిగి నంత పనైంది.

"నువ్వు పెరిగి పెద్దవాడివై కష్టపడి సంపాదించి చేయిద్దు గానిలే. ఎందుకొచ్చిన గొడవ ? మన రాత బాగాలేదు. కాస్త తగ్గి ఉండటం నేర్చుకో."

మధు ఛీత్కరించుకున్నాడు. వాడికి మితి మీరిన కోపం వచ్చేసింది—"ఛీ! నువ్వు ఎప్పుడూ యింతే ! నీ కేమీ తెలీదు. అస్తమానూ నన్నే తిడతావు. నిన్న నాకు ఒక్క పావలా అడిగితే ఎవ్వరూ ఇవ్వలేదు. నాకు దొరికిన గొలుసు మాత్రం అడగ్గానే యిచ్చేశావు." నిస్సహాయంగా ఏడుస్తూ కేకలేస్తూ వెళ్లిపోయాడు. సావిత్రి మారు మాట్లాడకుండా గదిలోకి వెళ్లి తలుపులు వేసుకుంది.

ఆ సాయంత్రం .... సన్నజాజి అంటుకి బోటు పెట్టటానికి గడ ముక్కలు నరుకుతోంటే మధు వేలు తెగింది. బొటబొటా నెత్తురుబొట్లు దారి పొడుగునా కార్చుకొంటూ సుందరమ్మగారి దగ్గరికి వచ్చాడు. ఆవిడ నెత్తి నోరూ బాదుకుని మనవడి వేలికి తడిగుడ్డ చుట్టబెట్టింది. ఇంట్లో మరెవరూ మధు వేలు తెగిన సంగతి విననుకూడా వినలేదు. కట్టు కట్టుకు తిరుగుతూన్న మధుని రెండోనాడు సీతాపతే అడిగాడు—"ఏమైందిరా? కట్టు కట్టావ్ ?"

మధు జవాబు యివ్వకముందే విశ్వనాథం అన్నాడు—"వాడు కుదురుగా ఉంటేగా ? ఏమైనా అవుతుంది."

మళ్లీ పలకరించని సీతాపతికి మధు ఏమీ చెప్పలేదు. (సశేషం)

ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి!

క్లియరెన్సు అమ్మకం



ఆకర్షణీయమైన రంగులలో మిక్కిలి అందమైన నవీన డిజైనులలో చేనేత చీరలు. ఒక్కొక్కటి ధర రు. 7/50. 2 చీరలు రు. 14. 3 చీరలు రు. 20. సిల్కురకం ఒక చీర రు. 11. 2 చీరలు రు. 21. 3 చీరలు రు. 30. స్పెషల్ రకం చీరలు 1కి రు. 15. 2 చీరలు రు. 28/-. 3 చీరలు రు. 39/-. అన్నిటికీపోస్టేజి ప్యాకింగు ఉచితం. 2 చీరలు కొనువారికి ఒక జత ఇయర్ టాప్స్, 3 చీరలు కొనువారికి ఒక బస్సు, ఒక జత ఇయర్‌టాప్స్, ఉచితముగా పంపబడును. కొద్ది స్టాకుగలదు. మీ ఆర్డరును వెంటనే పంపండి. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

THE ROYAL STORES (APM2)
Post Box No. 1774. Delhi 6.

తెలుగు సినిమా

తెలుగు సినిమారంగంలోని ప్రముఖతారలు, దర్శకులు, నిర్మాతల జీవిత చరిత్రలను అనేక ఫోటోలతోను వారి అడ్రసులతోను పొందుపరచబడిన పుస్తకం.

విఖ్యాత రచయిత శ్రీ నాగేటి రచించిన యీ 160 పేజీల పుస్తకం వెల రూ 2/-లు పోస్టేజి 75 N.P. వి. పి. పి. పద్ధతి లేదు. M.O. ద్వారా పైకాన్ని పంపండి.

తిరువెంకట ప్రచురణ,
టి. నగర్, మద్రాసు-17.

ఆనందం కావాలా?

అద్భుత హాస్యకథలు: బ్రహ్మాండంగా నవ్వించే కొన్నివందల చిన్నకథలున్నగొప్పపుస్తకం వెల రూ 3-50
చేతిపనులు: పరిమళాలు, విలాసవస్తువులు వివిధ మందులు, ఎన్నోరకాలు, సులభంగా చేసే మార్గాలు రూ 3-50
జీవిత రహస్యాలు: మీ దాంపత్యసుఖ జీవితానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ 3-50
అమ్మక రహస్యాలు: వ్యాపారంద్వారా మంచి లాభాలతో ధనసంపాదనకు అనేక కొత్తదారులు రూ 6-00
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే మీకు కావలిసినవి వి.పి పోష్టులో పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి.

మనిషి - మిథ్య


(అదివిష్ణు)
(ఆంధ్రసచిత్ర వారపత్రిక నవలా పోటీలో ప్రథమబహుమతి పొందిన నవల)
వెల రు. 5/- రిజిస్టరుపోస్టులో రు. 6/-

రామాయణి

(శ్రీ జయశంకర ప్రసాద్ మహాకావ్యానికి శ్రీ కొల్లి రమణారావు పద్యానువాదం)
వెల రు. 5/- రిజిస్టరుపోస్టులో రు. 6/-
ఒకేసారి పై రెండుపుస్తకాలకు ఆర్డరిస్తే పోస్టు ఖర్చులు ఉచితం.
(అడ్వాన్సులేనిదే వి. పి. లేదు)

ప్రకాశకులు:
ప్రేమ్‌చంద్ పబ్లికేషన్సు,
వెలగలేటివారి వీధి - విజయవాడ-1.

తలనొప్పినుంచి రూఢియైన నివారణ, పొందండి



అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అచ్చంగా వైద్యుని ఔషధ యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

- అనాసిన్‌లో, శీఘ్రంగా నొప్పిని పోగొట్టే అధిక నొప్పినివారక ఔషధం గలదు.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే నాడీ వ్యాకారకమైన నరముల బిగువును వదలించును.
- అనాసిన్, జ్వరమును తగ్గించును.
- అనాసిన్, తరుచుగా నొప్పిని, జ్వరమును, అనుసరించే నీరసమును తొలగించును.

Registered User: GEOFFREY MANNERS & CO. LTD.

8 బిళ్ళలు 18 న.పై. మాత్రమే

అనాసిన్

చాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల పనిచేయును

మద్రాసులో ఎడ్వర్టయిజింగ్ సెమినార్



మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఉపన్యాసం ఇస్తున్న దృశ్యం.

జూన్ 13, 14వ తేదీలలో మద్రాసు అడ్వర్టయిజింగ్ క్లబ్ వారు ప్రకటన (ఎడ్వర్టయిజింగ్)కి సంబంధించిన సమావేశం (సెమినార్) ఒకటి జరిపారు. ఆధునిక ప్రపంచంలో ప్రకటనకి గల ప్రాముఖ్యతని ప్రచారం చేసేందుకుగాను ఏర్పరచిన ఈ సభ రెండురోజులు విజయవంతంగా జరిగింది.

పారిశ్రామిక, వాణిజ్యసంస్థ లెన్నో ఇందులో పాల్గొన్నాయి.

బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాల నుంచి వచ్చిన నిపుణులు ఎందరో ప్రసంగాలు చేశారు.

మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ కూడా ఉపన్యాసాలలో పాల్గొన్నారు.

దాసప్రకాష్ హోటల్‌లో ఏర్పరచిన ఈ సమావేశంలో 186 మంది సభ్యులు, 11 మంది ముఖ్య ఉపన్యాసకులు, పలుగురు 'మాడరేటర్'లు పాల్గొన్నారు. రోజుకి రెండు 'సెషన్' ల చొప్పున రెండు రోజులలో నాలుగు సెషన్‌లు జరిగాయి.

సెమినార్ ప్రారంభం

శనివారం ఉదయం 10-15 కి సమావేశం (సెమినార్) ప్రారంభ మయింది. మద్రాసు అడ్వర్టయిజింగ్ క్లబ్ అధ్యక్షుడయిన శ్రీ ఎస్. రాధాకృష్ణ (ఆంధ్రసచిత్ర వారపత్రిక) ప్రారంభోపన్యాసంలో 'ప్రకటన-సమావేశం' ఏ విధంగా ఏర్పరచిందీ వివరించిన తర్వాత తక్కిన కార్యక్రమాలు యథాక్రమంగా జరిగాయి.

మొదటి సెషన్‌లో 'స్థూలంగా ప్రకటన యొక్క సమీక్ష' అనే వస్తువుమీద కలకత్తా 'స్టేట్స్‌మన్' పత్రిక సహాయ సంపాదకుడు శ్రీ శ్రీ దిలీప్ ముఖర్జీ భారతదేశపు ఆర్థికాభివృద్ధిని పరిశీలిస్తూ ప్రకటన అభివృద్ధి పన్నుల పెంపు ధాటికి ఆగగలదా అన్న ప్రశ్నని వివరించారు.

శ్రీ ముఖర్జీ తర్వాత 'హినార్ ప్రయివేట్ లిమిటెడ్' కి చెందిన శ్రీ పి. జి. రామచంద్రన్ వాణిజ్యానికి సంబంధించిన వివరాలు ఇంకా ఎక్కువ లభిస్తేగాని ప్రకటన అభివృద్ధి కావటానికి అవకాశం లేదన్నారు. ఈ విషయమై పరిశోధన అవసరం అన్నారు.

శ్రీ ఎం. కె. రాజా (ఇండియా ఫిస్టన్‌ప్ సంస్థ డైరెక్టర్) ఉపన్యాసకులని పరిచయం చెయ్యటమే కాక తర్వాత జరిగిన చర్చమీద 'అధ్యక్షత' వహించి 'మాడరేటర్' గా పనిచేశారు.

సభ్యులలో నుంచి వి. కె. నరసింహన్, అశోక్ చటర్జీ (మెటల్‌బాక్స్ కంపెనీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు), ఎన్. అభిరామన్ (క్రాంప్టన్ ఎంజినీరింగ్ కంపెనీ ఆఫీసరు), వి. రామచంద్రన్ (టి. వి. ఎస్. సంస్థలో ఆఫీసరు) వేదిక నెక్కి ఉపన్యాసకుల ప్రసంగాలకు సమాధానాలు ఇచ్చారు.

మధ్యాహ్నం భోజనానికి దాసప్రకాష్‌లోనే 'కల్కి' పత్రిక అతిథు లయ్యారు అందరూ.

మధ్యాహ్నం సెషన్‌కి మాడరేటర్‌గా 'ఇండియన్ ఓవర్‌సీస్ బాంక్' ఎడిషనల్ జనరల్ మానేజర్, శ్రీ జి. లక్ష్మీనారాయణన్ పనిచేశారు.

ఎడ్వర్టయిజింగ్ ఏజన్సీ (ప్రకటనా సంస్థ) ల పాత్రని గురించి 'ఉల్కా ఎడ్వర్టయిజింగ్' కంపెనీ అధిపతి శ్రీ బి. బాల్‌ముంద్‌కర్ మాట్లాడారు. ప్రకటనమీద మొత్తం భారతదేశంమీద జరిగే ఖర్చుతో తక్కువగా ఉందని, ఈ వృత్తిలో ఎక్కువ తర్ఫీదు అవకాశాలు ఏర్పరచాలనీ శ్రీ ముంద్‌కర్ అన్నారు. విశ్వవిద్యాలయాలలో 'ప్రకటన' విద్యావస్తువుగా నేర్పాలని కూడా అన్నారు. తర్వాతి ఉపన్యాసకుడు డాక్టర్ కృష్ణమోహన్ (హిందుస్థాన్ లివర్ కంపెనీ మార్కెటింగ్ మానేజర్) దేశంలో ప్రకటన తగినంత విస్తృతంగా జరగటం లేదని వాదించారు. విదేశీ పద్ధతులని గుడ్డిగా అనుసరించరా దన్నారు.

ఎఫిషియంట్ పబ్లిసిటీ భాగస్వామి శ్రీ ఎస్. రామచంద్రన్ మాట్లాడుతూ 'ఏజన్సీల' కర్తవ్యాలని వివరించారు. వారి తర్వాత జి. వెంకటాచారి, ఎస్. ఆర్. అయ్యర్ (బెన్సన్‌స్), ఎస్. ఎల్. రామస్వామి కూడా ప్రసంగించారు.

శ్రీ ఆర్. వెంకట్రామన్ ప్రసంగం

మధ్యాహ్నం నాలుగు ముప్పావుకి పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ సమావేశానికి వచ్చారు. అధ్యక్షుడు ఎస్. రాధాకృష్ణ వారికి స్వాగతం ఇచ్చిన తర్వాత శ్రీ వెంకట్రామన్ భారతదేశం స్థూలంగా స్వీకరించిన పోటీ పద్ధతిమీద నడిచే ఆర్థిక పరిస్థితులలో ప్రకటన ముఖ్యమయిన పాత్ర వహించవలసింది అన్నారు. ఈ విధంగానే తెలియని వారికి ఆర్థికాభివృద్ధికి తోడ్పడే అలవాట్లు చెయ్యవచ్చునన్నారు. ప్రకటనలు ఒక దవుడాబాదు విక్రయ పద్ధతి, అనటానికి వీలులేదన్నారు మంత్రి వెంకట్రామన్ భారతదేశంలో వార్తా పత్రికలు ముఖ్యమయిన "ప్రకటన సాధనం" అని కూడా అన్నారు.

అడ్వర్టయిజింగ్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. ఆర్. అరుణాచలం మంత్రిగారికి అభినందనలు తెలిపారు దీనితో ఆనాటి సమావేశం ముగిసింది.

ఆంధ్రపత్రిక విందు

శనివారం రాత్రి కనెమరా హోటల్‌లో సమావేశంలో పాల్గొన్నవా రందరికీ 'ఆంధ్రపత్రిక' విందు ఏర్పరచింది. ఈ విందుకి ఉపన్యాసకులే కాక పుర ప్రముఖులు కొందరు కూడా హాజరయ్యారు. శ్రీయుతులు పి. బ్రహ్మయ్య కె. ఎం. మామన్ మాపిళ్ళ (మద్రాసు రబ్బర్ ఫ్యాక్టరీ మానేజింగ్ డైరెక్టర్), న్యాయపతి రామారావు, ఆర్. కె. టాగెట్ (బ్రిటిష్ ఇన్‌ఫర్‌మేషన్ సర్వీసెస్), కిట్ షెంకో (రష్యా సమాచార శాఖ అధికారి), డి. రామకృష్ణ, టి.ఎస్.ఆర్. కృష్ణలు (అమెరికా సమాచార శాఖ), ఎం.ఎం. మీనన్ (హిందూస్థాన్ లీవర్ కంపెనీ మద్రాసు మానేజర్), కపిల కాశీపతి (రీజనల్ సెన్సార్ ఆఫీసర్), సుర్జిత్‌సింగ్ (కేంద్ర ప్రభుత్వం పత్రికా సమాచారశాఖ మద్రాసు అధికారి), ఎస్. డి. అయ్యర్ (గ్రామఫోన్ కంపెనీ మద్రాసు మానేజర్) విందుకి వచ్చారు.

వీరు కాక వచ్చిన సమావేశం సభ్యులలో ప్రముఖులు కొందరు : శ్రీయుతులు డి. విల్‌ట్‌సన్ (బెన్సన్స్ కంపెనీ మద్రాసు మానేజరు), దేవరాజన్ (ఎల్. ఎ. స్ట్రానాక్ కంపెనీ మానేజర్), వి. ఆర్. శ్రీనివాసన్ (హిందూ పత్రిక ఎడ్వర్టయిజ్‌మెంట్ మానేజర్), ఎస్. ఎస్. మూర్తి, పి. రామస్వామి, టి. కె. నాగలింగం, ఎస్. రామస్వామి (బాంక్ ఆవ్ బరోడా).

విందు ముగిసిన తర్వాత శ్రీ ఎస్. ఎస్. రామస్వామి సమావేశం తరఫున ఆంధ్రపత్రికని అభినందించారు.

రెండవ రోజు

ఆదివారం సమావేశం తిరిగి 10 గంటలకి మొదలయింది. మొదటి సెషన్‌కి మాడరేటర్ అయిన హిందూ డిప్యూటీ ఎడిటర్ శ్రీ వి. కె. నరసింహన్ ఉపన్యాసకులని పరిచయం చేశారు. 'ప్రకటనలో సృష్టి' గురించి లింటాస్ సంస్థకి చెందిన జర్సన్ డా కున్హా మాట్లాడారు. కేవలం ఇంగ్లీషు లోనే ఆలోచించి భారతీయ భాషల లోకి తర్జుమా చేసేబదులు ఆ భాషల లోనే ఆలోచించాలన్నారు. డాకున్హా.

ఆ తర్వాత వాల్టర్ థాంప్సన్ సంస్థ ఆర్ట్ డైరెక్టర్ శ్రీ ఉమేష్‌రావు (ఎయిర్ ఇండియా 'మహారాజా' సృష్టికర్త !) ప్రకటనలోని భావాలు భారతీయ సంస్కృతికి సంబంధించి ఉండాలనే వాదాన్ని విపులీకరించి చెప్పారు.

శేషశాయి సంస్థ ప్రకటన అధికారి శ్రీ ఆర్.

తర్వాత పేజీ చూడండి



పై నుంచి క్రిందికి: (మొదటిచిత్రం): మాట్లాడుతున్నవారు శ్రీ దిలీప్‌ముఖర్జీ, కూర్చున్నవారు శ్రీయుతులు ఎం. కె. రాజా, పి. జి. రామచంద్రన్‌లు. (రెండవచిత్రం): ఎడంనుంచి కుడివైపుకి— డాక్టర్ కృష్ణమోహన్, శ్రీయుతులు బి. బి. ముందకుర్, జి. లక్ష్మీనారాయణన్‌లు. (మూడవ చిత్రం): శ్రీ ఉమేష్‌రావు మాట్లాడుతున్నారు. వేదికమీద తక్కినవారు శ్రీయుతులు వి. కె. నరసింహన్, ఆర్. పార్థసారథి, జర్సన్ డాకున్హాలు. (నాల్గవచిత్రం): శ్రీ రమేష్‌ఖన్నా ఉపన్యాసం చేస్తున్నారు. శ్రీయుతులు ఎస్. ఎస్. రామస్వామి, సి. టి. కె. రెడ్డిగార్లనికూడా వేదికమీద చూడవచ్చు.

సరాగమాల — వి.ఎ.కె. రంగారావు

ఈ మధ్యన సరాగమాల పాఠకులు కొందరు చిత్రమైన ఉత్తరాలు వ్రాస్తున్నారు. అందులో రెండు :

బరంపురం నుంచి శైలజాపాండే : 'ఎవరి భావము లలితము, ఎవరి కవనము సుమకోమలాక్షర సంకలితము, ఎవరి గీతము భక్తి శృంగార రసమిళితము, ఎవరి పలుకులు రాగ సంచలితము?' ఈ ప్రశ్న చాలా కఠినమైనదని సంతోషించు చున్నారు కాబోలు మీరు ! చాల సులభము. నాటి వారిలో పై ప్రశంసకు తగ్గవాడు కందుకూరి జనార్దన కవి. నేటి వారిలో పై మాటలు నిజము అవును ఒకరియందే : మల్లాది రామకృష్ణ కవి. మొదటి జవాబు యేమోకాని రెండవది మీరెదురు చూచినదే యని నా మనసు చెప్పక చెప్పుచున్నది. అవునా ?

విజయనగరం నుంచి కుమారశ్రీ : వ్యాకరణ దోషాలున్న సినిమా పాటలను మీరనవసరంగా ఆకాశాని కెత్తివేస్తున్నారు ? కారణం ! అవి పిసి కవితా మహాలైన సముద్రాల వారు వ్రాసినందుకా ?

ఏ మాత్రం కాదు. మీరన్నట్లు "గురుదీవెన" దుష్టసమాసమే. "మధురమైన గురుదీవెనా, మరపురాని ప్రియభావనా" బదులు "మధురమైన ప్రియభావనా, మరపురాని గురుకామనా" అని మీరన్నట్లు మార్పు కూడా చేయవచ్చును. కాని ఆ సంగతి నిర్మాత— దర్శకులు అనుకోవాలి గాని మనం అనుకొని యేమిటి లాభం ! మీరుదహరించిన రెండవపాట "ఎవరికోసం ఈ మందహాసం, ఒక పరి వివరించవే చెలిమి కోసం చెలి మందహాసం..." కూడా కొంత మార్పు చేస్తే చక్కబడుతుంది. "ఎవరికోసం" అని ఉన్నప్పుడు 'చెలునికోసం' అని ఉండాలి. ఇక 'చెలిమి కోసం' అనే జవాబు ఉండాలనుకుంటే మొదటి పంక్తి "ఎందుకోసం ఈ మందహాసం" అని ఉండవచ్చు. ప్రాసయతి కూడ కలుస్తుంది.

నేను పాటలను పరిచయం చేసినప్పుడు ఈ విధమైన సాహిత్య విమర్శన చేయక పోవటానికి కారణమంటూ లేదు : ఒకవేళ అవి వ్రాసిన వారికి అవి తప్పులని తెలియవు అనుకుంటే తెలియ చెప్పేవాడినేమో. కాని ఇంత స్వల్పమైన విషయాలు సముద్రాల అంతటి వారికి తెలియదనుకోవటం మూర్ఖత్వం. ఏదో పని తొందరలో వ్రాసి ఉంటారు. నిర్మాత— దర్శకులు అడ్డు చెప్పి ఉండరు. రికార్డు చేసేసి ఉంటారు.

కవులు వ్రాసిన దానిలో దోష మెంచగల శక్తిగల నిర్మాతలూ, దర్శకులూ చాలకొద్దిమంది మాత్రమే ఉన్నారు. వారు ఇటువంటివి పట్టించుకొనరు. వారు చేసేదంతా కవి భావం మరీ ఆకాశాన ఉండక ప్రజకు కాస్త అందుబాటులో ఉండేటట్లు. ఒకోసారి ఆ మాత్రం దోషాలు ఉంటేనేం ఇన్నివేల మంది విని పట్టించుకోనప్పుడు అనిపిస్తుంది. ఏమంటారు ? మనిద్దరికీ ఈ చర్చ రాక మునుపు ఈ దోషాలు యెందరికి చర్చనీయాంశాలుగా తోచిన వంటారు ? ఆంధ్ర దేశమంతా లెక్క వేస్తే ఆరుగురు ఉంటారో లేరో ఈ నాడు ప్రజలకు కావలసినది నోటికి 'తారంగం'లా సులభంగా అలవడే వరస.

*　　*　　*

మరొక చిన్న ఉత్తరం. దొప్పలపూడి సాంబశివరావు, తెనాలి: తెనాలి గురించి వ్రాసినది చదివాను. మొన్నటి మాటల్లో వాడినవి వహో ధీరుడూ, రసిక శిఖామణీ యెవరో తెలుసుకోవాలని కుతూహలం కలిగింది అయినా యేదో బస్స్టాండుల దగ్గర అమ్మాయి— అబ్బాయి కలయికలు, తొలిప్రేమలు గురించి చదువుతున్న వారికి మీరంత అన్యాపదేశంగా వ్రాస్తే యెలా తెలుస్తుంది ?

ఇది, అంటే ఆ వ్యక్తి పేరు గోప్యంగా ఉంచటానికి ఒకే ఒక కారణం పోటీకి తలపడింది బహిరంగ సమావేశంలోనైనా నాచే ఓటమిని అంగీకరింపజేసినది యేకాంతంలో, యేకాంతులూ లేని ఏకాంతంలోనే. ఈ పరిస్థితుల్లో ఆ పేరు బయట పెట్టడంలో నాకు పరువు కనిపించలేదు. కాని మీరు ? !

*　　*　　*

పద్మనాభం యేవాడో పడిన "రాధిక"లో కృష్ణుడు వేయటం, "రాధికా, ప్రాణాధికా" కృష్ణ రాధికా అని పాడటం గురించి ఇంతకు ముందే వ్రాసి పెట్టున్నాను. మొన్న రఘురాం కిరిణ్ ఆఫీసులో తారసపడి తను 'పాట' వ్రాసి మరికొన్ని విశేషాలు తెలిపారు. పిల పాడిన ఒక్కువ పాటల్లోని



'అగ్గిపిడుగు'లో రాజశ్రీ.



శ్రీ చక్రపాణి



శ్రీ జాషువా
ఇప్పుడు శాసనపరిషత్తుకు నామినేటు చేయబడినారు.


శాంతకుమారితో పాడించమని. సినిమాలో ఆమె పాటకు స్థానం లేకపోతే టైటిల్స్ చూపించే సమయంలోనైనా ఒక ప్రార్థన గీతం ఆమెచే వినిపించమని. వారి అడ్రసు పద్మశ్రీ పిక్చర్స్, రత్నా చెట్టీ స్ట్రీట్, మద్రాసు—14. నే నొక్కడినే వ్రాస్తే అవుతుందా అని సందేహించకండి. ఆమె అభిమానులంతా వ్రాస్తే ఒక పాటకేముప్పింది. ఆమెనే కథానాయికగా చేసి తెలుగులో మరో "భక్త జనా" నే తీయించగల సామర్థ్యం ఉంటుంది. తథాస్తు.

*   *   *

వి వా హా లు

సినిమా వార్తల ద్వారా పాఠకులకు పరిచయమయిన శ్రీ పి. ధర్మారావుకు, విజయవాడ వాస్తవ్యులు శ్రీ జి. బి. పాతుర్దుగారి కుమార్తె చి.సౌ. శ్యామలకు విశాఖపట్టణంలో మేనెల 28 వ తేదీన వివాహం జరిగింది. పలువురు సినిమా పెద్దలు, ఇతర మిత్రులు శుభాకాంక్షలు పంపారు, వధూవరులను ఆశీర్వదించారు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకు ఫోటోల ద్వారా పరిచితులయిన శ్రీ పి. ప్రభాకర్‌కూ, కేరళ రాష్ట్ర 'పరాలి' వాస్తవ్యురాలు చి.సౌ.సావిత్రికీ మేనెల 24 వ తేదీన కేరళలో పలువురు సినిమా పెద్దలు, ప్రముఖుల ఆశీర్వాదాలతో వివాహం జరిగింది. ★



పార్థసారధి పరిశ్రమ ప్రకటనలకి సంబంధించిన విషయాలని చర్చించారు. దానికి అలవరచుకోవలసిన దోరణి గురించి చెప్పారు.

సభ్యులలోనుంచి శ్రీయుతులు ఎస్. గణపతి (ఎఫిషెంటు పబ్లిసిటీ) ఆర్. కృష్ణస్వామి (గ్లాక్సో లాబరెటరీస్), గోపులు (ఎఫిషెంట్ పబ్లిసిటీ) వచ్చి చర్చలో పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం దసప్రకాష్‌లోనే జరిగింది. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఆతిధ్యం యిచ్చింది.

చివరి సెషన్‌లో ఒక తాతా సంస్థ అయిన 'కమర్షల్ ప్రింటింగ్ ప్రెస్' మానేజర్ రాము, లింటాస్‌లో అధికారి శ్రీ ఆర్. సి. ఖన్నా, బ్లేజ్ ఫిలింస్ భాగస్వామి శ్రీ బిజలానీ, హిందూ పత్రికా సంస్థలో అధికారి శ్రీ సి. జి. కె. రెడ్డి ఉపన్యసించారు.

ఎడ్వర్టయిజింగ్ సెమినార్

51 వ పేజీ తరువాయి

మాడరేటర్ ఎస్. ఎస్. రామస్వామి (టి. వి. ఎస్. సంస్థ ప్రకటన అధికారి) ఉపన్యాసకులని పరిచయం చేశారు.

శ్రీ ఖన్నా వివిధ ప్రకటనా సాధనాలని పరిశీలించి ఏవిధంగా వాడాలో చెప్పారు. గ్రామాలలోని ప్రజలని 'అందుకోవటం' ముఖ్యం అన్నారు.

శ్రీ రెడ్డి వార్తాపత్రికలు ఎదుర్కొనే సమస్య లని వివరించారు.

శ్రీరాము ముద్రణలో వచ్చే అభివృద్ధిని, తర్ఫీదుకి కావలసిన అవకాశాలని వివరించి వర్ణించారు.

శ్రీ బిజలానీ ప్రకటనా సాధనంగా చలన చిత్రాల వాడుకని, అందులోని కష్టసుఖాలని వివరించారు.

చర్చలో శ్రీయుతులు కె. పట్టాభిరామన్, ఆర్. నరసింహన్ (నవమణి పత్రిక), కె. ఆర్. సుబ్రహ్మణ్యం (కెన్సన్స్) కూడా పాల్గొన్నారు.


మాడరేటర్ శ్రీ రామస్వామి సమగ్రమయిన సమీక్ష చేశారు.

సమావేశం ముగిసె ముందు శ్రీ ఆర్. కె. స్వామి (వాల్టర్ థాంప్సన్ సంస్థలో డైరెక్టర్) రెండు రోజుల కార్యక్రమాన్ని సమీక్షించారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్. రాధాకృష్ణ ఉపన్యాసకులకి 'బహుమతులు' పంచిపెట్టారు.

రాత్రి విందు కాస్మోపాలిటన్ క్లబ్‌లో 'హిందూ' పత్రిక ఏర్పరచింది. విందుకి హాజరయిన వారిలో ఐ. సి. ఎస్. అధిపతి శ్రీ హైదరీ ఒకరు. శ్రీ ఆర్. కె. స్వామి అభినందనలు తెలిపారు. ★

Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 Thambuchetty Stree
Madras-1. Phone: 22244 & 23713. Chief Editor S. Sambhu Prasad.



అమరాపురం మసీదు (ఫోటో: యం. గురురాజ)



శీలా